


ఒకటో తేదీన సీఎం ట్రాన్సిట్ హాల్టు



గోపాలపట్నం, అక్టోబరు 29: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వచ్చే నెల ఒకటో తేదీ శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పర్యటనకు రానున్నారు. ఈ క్రమంలో కొద్దిసేపు విశాఖ విమానాశ్రయంలో ఆగనున్నారు. శుక్రవారం సీఎం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖపట్నం చేరుకుంటారు. ఇక్కడ నుంచి హెలికాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లాకు వెళతారు. అక్కడ కార్యక్రమాలు ముగించుకుని తిరిగి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, విజయవాడ వెళతారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

వైసీపీ ప్రభుత్వంలో వేధింపులు, బెదిరింపులు

- అందుకే క్వారీలు మూసుకోవాల్సి వచ్చింది
- గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎదుట క్వారీ యజమానుల ఆవేదన
- భయపడొద్దు.. అండగా ఉంటామని అమాత్యుని భరోసా
- సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ
- పర్యావరణ అనుమతులు మంజూరుకు కమిటీ ఏర్పాటుచేస్తాం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర. చిత్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నారు.

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

గత ప్రభుత్వంలో పాలకులు, వారి వందిమాగధుల వేధింపులు, బెదిరింపులతోక్వారీలు మూసేసుకోవాల్సి వచ్చిందని, దాంతో కొంతమంది అప్పుల పాలవ్వడం జరిగిందని క్వారీ యజమానులు ఆవేదన వ్యక్తంచేశారు.

మంగళవారం జడ్పీ హాలులో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన క్వారీ, క్రషర్స్, గ్రానైట్ క్వారీ యజమానులు, అధికారులతో గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎదుర్కొన్న ఇబ్బందులను నిర్భయంగా చెప్పాలని సూచించినప్పుడు పలువురు క్వారీ యజమానులు అనుభవాలను ఏకరువు పెట్టారు. అనకాపల్లి ప్రాంతంలో క్వారీలు నిర్వహించే వెంగమాంబ శ్రీనివాస్ మాట్లాడుతూ తనిఖీల పేరిట విపరీతంగా వేధింపులకు పాల్పడమే కాకుండా బెదిరించారని ఫిర్యాదు చేశారు. కొందరు అధికారులు బరితెగించి ప్రవర్తించడంతో వ్యాపారం నిలిపివేశానన్నారు. ఇంకా ఈసీ అనుమతుల విషయంలో ఇబ్బందులున్నాయని చెప్పడంతో మంత్రి స్పందిస్తూ త్వరలో సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహిస్తామన్నారు. అనకాపల్లికి చెందిన మరో క్వారీ యజమాని నరసింహరాజు మాట్లాడుతూ లీజుల మంజూరులో పలు ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. కుంచంగి గ్రామానికి చెందిన క్వారీ ఓనర్ జగ్గారావు మాట్లాడుతూ క్వారీకి సంబంధించి ఈసీ అనుమతి అనేది ప్రహసనంగా మారిందన్నారు. పరవాడ మాజీ జడ్పీటీసీ సభ్యుడు మాధంశెట్టి నీలబాబు మాట్లాడుతూ రాజకీయంగా వేధించారని, జీవీఎంసీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని బెదిరించారన్నారు. వినకపోవడంతో క్వారీని నిలుపుదల చేశారన్నారు. విజయనగరం జిల్లాకు చెందిన నాగరాజు మాట్లాడుతూ భీమిలి మండలం దాకమర్రిలో కొంతమందితో కలిసి నిర్వహిస్తున్న క్వారీని తనిఖీ చేసి రూ.ఎనిమిది కోట్లు జరిమానా విధించారన్నారు. తామంతా టీడీపీ సానుభూతిపరులం కావడంతో వేధించారని వాపోయారు. క్వారీ యజమానుల సమస్యలు విన్న మంత్రి బదులిస్తూ గత పాలకులు

... మిగతా 10వ పేజీలో

పోలీసుల దాష్టీకం

- చోరీ కేసు విచారణలో అత్యుత్సాహం
- అనుమానం పేరుతో మహిళను తీసుకువెళ్లి విచక్షణా రహితంగా కొట్టిన అధికారి
- బాధితురాలి ఫిర్యాదుతో విచారణకు ఆదేశించిన సీపీ



కాలువిరిగిన బాధితురాలు గంగ

విశాఖపట్నం/ఎం.వి.పి.కాలనీ/సీతంపేట, అక్టోబరు 29 (ఆంధ్రజోతి):

ఒక చోరీ కేసు విచారణలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అనుమానంతో ఒక మహిళను స్టేషన్‌కు తీసుకువెళ్లి చితకబాదడంతో ఆమె కాలు విరిగిపోయింది. దీనిపై బాధితురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. ఎంవీపీ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల కిందట జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్ ఎనిమిదో ఫ్లోర్‌లో వైద్యులైన దంపతులు నివాసం ఉంటున్నారు. వారి ఇంట్లో గంగ అనే మహిళ ఈనెల 16న పనిలో చేరింది. ఐదు రోజులు తర్వాత పని మానేసింది. పనికి రాకపోవడంతో ఇంటి యజమాని ఫోన్ చేసి ఎందుకు రావడం లేదని గంగను అడిగారు. తమ ఇంట్లో వారికి ఆరోగ్యం బాగోలేకపోవడంతో రాలేకపోతున్నానని ఆమె సమాధానం చెప్పింది. అయితే అపార్టుమెంట్‌లోని ఇతర ఇళ్లలో పనికి

... మిగతా 10వ పేజీలో

మళ్లీ సాయిరెడ్డేనా!?

ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా నియామకంపై కొందరు నేతల్లో అసంతృప్తి

- గతంలో ఆయన వల్లనే పార్టీకి పూడ్చుకోలేని నష్టం వాటిల్లిందని ఓ వర్గం ఆరోపణ
- ఉత్తరాంధ్ర నాయకులకు అవకాశం ఇవ్వాల్సిందనే అభిప్రాయం
- బొత్స, ధర్మానల్లో ఒకరైతే బాగుండేదని వాదన
- మరో వర్గంలో మాత్రం సంతోషం



విజయసాయిరెడ్డి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా మళ్లీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని నియమించడంపై కొంతమంది నేతలు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. గతంలో ఆయన వ్యవహారశైలి కారణంగానే ఉత్తరాంధ్రలో పార్టీకి పూడ్చుకోలేని నష్టం జరిగిందని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తిని తిరిగి సమన్వయకర్తగా నియమించడం వల్ల పార్టీకి పెద్దగా ఒరిగేదేమీ ఉండదని వ్యాఖ్యానిస్తున్నారు. మరికొందరు నేతలు మాత్రం సాయిరెడ్డి రాకతో కార్యకర్తలో ఉత్సాహం పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు.



బొత్స సత్యనారాయణ



ధర్మాన ప్రసాదరావు

వైసీపీ ఆవిర్భావం తర్వాత ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా వైవీ సుబ్బారెడ్డి కొంతకాలం పనిచేశారు. 2019 ఎన్నికలకు ముందు సమన్వయకర్త బాధ్యతలు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి అప్పగించారు. 2024 ఎన్నికలకు దాదాపు రెండేళ్ల ముందు వరకూ ఆయనే కొనసాగారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉత్తరాంధ్రలో ప్రధానంగా విశాఖ జిల్లాలో అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లు, భూ కేటాయింపులలో విజయసాయిరెడ్డి చక్రం తిప్పారు. జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం మొత్తం విజయసాయిరెడ్డి కనుసన్నల్లోనే పనిచేసేది. విశాఖలో విలువైన ప్రైవేటు భూములను బెదిరించి లాక్కున్నారని, దసపల్లా భూముల బదలాయింపు, ప్రభుత్వానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు మార్పిడి వంటి వ్యవహారాల్లో విజయసాయిరెడ్డి కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇక పార్టీలో కూడా కొందరికి అధిక ప్రాధాన్యం ఇచ్చి, తనకు గిట్టని ప్రజాప్రతినిధులు, నేతలను దూరంపెట్టేవారు. వారికి పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యం లేకుండా చేసేవారు. ఈ నేపథ్యంలో పార్టీ అధికారంలో ఉండగానే విశాఖ ఎంపీగా ఉన్న ఎంవీవీ సత్యనారాయణ ప్రెస్‌మీట్ పెట్టి మరీ విజయసాయిరెడ్డి తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. విజయసాయిరెడ్డిపై ముఖ్యమంత్రిగా ఉన్న పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి భారీగా ఫిర్యాదులు వెళ్లడం, ఇంటెలిజెన్స్ నివేదికలు వ్యతిరేకంగా అందడంతో 2024 ఎన్నికలకు రెండేళ్ల ముందు ఆయన్ను సమన్వయకర్తగా తొలగించి, వైవీసుబ్బారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. విజయసాయిరెడ్డిని విశాఖ వెళ్లొద్దని కూడా జగన్ ఆదేశించినట్టు

... మిగతా 10వ పేజీలో

గంజాయి, ఈవ్‌టీజింగ్‌పై ఉక్కుపాదం

- అధికారులకు సీపీ శంఖబ్రతబాగ్చి ఆదేశాలు



విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

నగరంలో గంజాయి వినియోగం, రవాణా, విక్రయంతోపాటు ఈవ్‌టీజింగ్, ర్యాష్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం మోపాలని సీపీ శంఖబ్రతబాగ్చి పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఆయన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాల్లో ఉల్లంఘనలను అరికట్టేందుకు రూపొందించిన కార్యాచరణను సీపీ వివరించారు. జీఆర్‌పీ పోలీసులతో కలిసి రైల్వే స్టేషన్‌లో గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. చిన్నారులు తప్పిపోయినపుడు ట్రాకింగ్ కోసం అమలుచేస్తున్న మిషన్ వాత్సల్య పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఏఐ సహాయంతో ట్రాఫిక్ నియంత్రణ, చలాన్‌ల జారీకి ఢిల్లీలో జరిగిన ట్రాఫిక్ ఇన్ఫోటెక్ ఎక్స్‌పోలో గుర్తించిన విషయాలను సీపీ వివరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనూ యాక్టివ్ రౌడీషీటర్లపై నిఘా ఉంచాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈవ్‌టీజింగ్, ర్యాష్ డ్రైవింగ్ నియంత్రణకు నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు అజితా వేజెండ్ల, మేరీ ప్రశాంతి, లతామాధురితోపాటు ఇతర అధికారులు హాజరయ్యారు.

యువతకు ఉపాధే కేంద్రం ధ్యేయం



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఉద్యోగ నియామక పత్రాన్ని అందిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, మేయర్ హరివెంకటకుమారి ఉన్నారు. - 10లో

20,14,236

ఇదీ జిల్లా ఓటర్లు సంఖ్య

- ముసాయిదా జాబితా విడుదల
- ఈ ఏడాది జనవరితో పోల్చితే 71,643 మంది ఎక్కువ
- పురుషులు 9,93,595, మహిళలు 10,20,523



విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా విశాఖ జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితాను మంగళవారం అధికారులు విడుదల చేశారు. దీని ప్రకారం జిల్లాలో మొత్తం ఓటర్లు 20,14,236 మంది ఉన్నారు. వీరిలో 9,93,595 మంది పురుషులు, ... మిగతా 10వ పేజీలో

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	మహిళలు	ట్రాన్స్ జండర్లు	మొత్తం
భీమిలి	361	1,78,547	1,85,404	14	3,63,965
విశాఖ తూర్పు	282	1,42,424	1,49,565	20	2,92,009
విశాఖ దక్షిణ	236	1,06,664	1,10,537	32	2,17,233
విశాఖ ఉత్తర	272	1,40,330	1,44,515	23	2,84,868
విశాఖ పశ్చిమ	221	1,05,269	1,08,355	12	2,13,636
గాజువాక	309	1,67,355	1,66,737	12	3,34,104
పెందుర్తి	299	1,53,006	1,55,410	5	3,08,421
మొత్తం	1,980	9,93,595	10,20,523	118	20,14,236

ఏయూలో టీసీఎస్ ప్లేస్‌మెంట్ సెంటర్

- ఇంజనీరింగ్ విద్యార్థులకు భారీగా ఉద్యోగ అవకాశాలు
- ఈ ఏడాది ఇంటర్వ్యూకు 400 మంది ఎంపిక

TATA CONSULTANCY SERVICES

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్లేస్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేసింది. గతంలో ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశానికి రతన్‌టాటా, టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సమయంలో వర్సిటీ అధికారులు చేసిన విజ్ఞప్తి మేరకు కొద్దిరోజుల కిందట టీసీఎస్ ప్లేస్‌మెంట్ సెంటర్ ఏర్పాటైంది. ఈ సెంటర్ ద్వారా ఏటా సుమారు 400 నుంచి 600 మంది విద్యార్థులకు టీసీఎస్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటువంటి సెంటర్లు పదిహేను వరకూ ఉన్నాయి.

క్యాంపస్ సెలక్షన్స్

టీసీఎస్ ప్లేస్‌మెంట్ సెంటర్ ఏర్పాటు వల్ల ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ... మిగతా 10వ పేజీలో

గోవాలో చిక్కుకున్న జీవీఎంసీ కార్పొరేటర్లు

- ట్రావెల్ ఏజెన్సీపై కమిషనర్‌కు ఫిర్యాదు
- నగరానికి చేరుకునేందుకు ఏర్పాట్లు చేసిన అధికారులు

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

జీవీఎంసీకి చెందిన కొంతమంది కార్పొరేటర్లు గోవాలో చిక్కుకుపోయారు. కార్పొరేటర్ల బృందం మైసూర్, బెంగళూరు, కోయంబత్తూరు, గోవా మునిసిపల్ కార్పొరేషన్ల పనితీరుపై అధ్యయనం కోసం ఈనెల 21న బయలుదేరి వెళ్లింది. అధ్యయన యాత్ర ఏర్పాట్లు చూసే బాధ్యతను ఒక ట్రావెల్ ఏజెన్సీకి అప్పగించారు. యాత్ర మొత్తం సజావుగా సాగినప్పటికీ చివరగా ఈనెల 27న గోవా మునిసిపల్ కార్పొరేషన్ సందర్శన సమయంలో సమస్యలు మొదలయ్యాయి. 28న కార్పొరేటర్లు గోవా నుంచి విశాఖ చేరుకునేలా విమాన టిక్కెట్లు బుక్ చేశారు. అయితే పది మంది కార్పొరేటర్లు, మరికొందరు మహిళా కార్పొరేటర్ల భర్తలు మాత్రం గోవాలోనే ఉండిపోయారు. ట్రావెల్ ఏజెంట్ తమకు టిక్కెట్లు ఇవ్వలేదని, అతన్ని సంప్రతించేందుకు యత్నిస్తే ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారంటూ కార్పొరేటర్లు కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. దీంతో కమిషనర్ పి.సంపత్‌కుమార్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో వారికి ప్రత్యామ్నాయంగా టిక్కెట్లు ఏర్పాటుచేసి మంగళవారం నగరానికి తీసుకువచ్చారు. కాగా దీనిపై టూర్ మేనేజర్‌గా వ్యవహరించిన బి.వెంకటరమణను వివరణ కోరగా ట్రావెల్ ఏజెంట్ ముందుగానే విమానం టిక్కెట్లు బుక్ చేసి అందరికీ అందజేశాడని తెలిపారు. అయితే కొంతమంది మాత్రం మరొకరోజు అక్కడే ఉండి వద్దామనే ఆలోచనతో ఉండిపోయి ఉంటారని అభిప్రాయపడ్డారు. కార్పొరేటర్లు, వారి కుటుంబసభ్యులు యాత్రలో సౌకర్యంగానే ఫీలయ్యారని, వారికి మాత్రమే అసౌకర్యం కలగడం ఆశ్చర్యంగా ఉందని మరికొందరు కార్పొరేటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. కార్పొరేటర్లు గోవాలో చిక్కుకుపోయారని టీవీ ఛానళ్లలో వార్తలు ప్రసారం కావడంతో నగరంలో దీనిపై పెద్దఎత్తున చర్చ జరిగింది.



రక్షణ దళాల్లో మహిళల సంఖ్య పెరగడం అభినందనీయం

» లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్

సాగర్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : దేశంలోని రక్షణ దళాల్లో చేరే మహిళల సంఖ్య క్రమేపీ పెరుగుతోందని, ఇంజనీరింగ్, వైద్య విద్యను పూర్తి చేసిన యువతరం దేశసేవ కోసం ముందుకు రావడం అభినందనీయమని లెఫ్టినెంట్ కల్నల్ వైహెచ్‌వీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రాజస్థాన్, బిహార్, జమ్ముకాశ్మీర్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి గీతంలో ప్రవేశం పొంది ఎన్‌సీసీలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులను ఆయన అభినందించారు. భారత నౌకాదళం, వాయుసేనలలో ఎంపిక కావాలంటే ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ముఖ్యంగా గణిత, భౌతిక శాస్త్రాల్లో పట్టు ఉండాలని తెలిపారు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు అత్యుత్తమ పర్సంటేజీ సాధించినట్టయితే నేరుగా ఎలా ప్రవేశం పొంద వచ్చని వివరించారు.

ఈ కార్యక్రమంలో జీసీజీఈ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్



జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

పద్మనాభం-రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతవరం, పెంట. కొవ్వాడ గ్రామాల్లో టీడీపీ స్థానిక నాయకుడు కాళ్ల నగేశ్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకునే వారికి రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భీమిలి ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్రెపాటి పెద ఎర్రినాయుడు, సర్పంచ్‌లు జి.వెంకటలక్ష్మి, పావని, గౌరీశంకర్, రమణమ్మ, వెంకటరావు. తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

పాలకు గిట్టుబాటు ధర కల్పించాలి

పద్మనాభం-రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనంతవరం, పెంట, కొవ్వాడ, గంధవరం గ్రామాల్లో మంగళవారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు ఆధ్వర్యంలో పాల రైతులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ తగ్గించిన పాల సేకరణ ధరను వెంటనే పునరుద్ధరించాలని, పాలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పాల రైతుల సంఘాల ఆర్థిక పరిపుష్టికి న్యాయంగా అందించాల్సినవి ఇవ్వకుండా విశాఖ డెయిరీ యాజమాన్యం దోచుకుంటుందని మండిపడ్డారు. విశాఖ డెయిరీ సిబ్బంది క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకుండా కార్యాలయంలో కూర్చుని రికార్డుల పరిశీలన చేస్తుండడం దారుణమని, దీనివల్ల రైతులు ఇబ్బందులకు పడుతున్నారని పైడిరాజు ఆవేదన వ్యక్తంచేశారు























అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామునసుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలను యథావిధిగా పూర్తి చేశాక ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు.భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలు చేసి షోడశోపచారాలు సమర్పించాక పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో అప్పన్నస్వామి కల్యాణాన్ని జరిపారు. భక్తులకు వేదాశీర్వచనాలు, శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

పొట్నూరులో తరలిపోతున్న ఇసుక

పద్మనాభం-రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొట్నూరులోరెండు నెలలుగా గోస్తనీ నది నుంచి అనధికారికంగా ఇసుకను తరలిస్తున్నా అడ్డుకునే నాథుడే కరువయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. స్థానిక వైసీపీ, టీడీపీ నాయకులతో అక్రమార్కులు కుమ్మక్కై ఇసుకను తరలిస్తున్నారని పేర్కొంటున్నారు. గోస్తనీ నది నుంచి రాత్రీ పగలు తేడా లేకుండా ఎడ్ల బండ్లు, వ్యాన్ల ద్వారా వేకువజామునఇసుకను తరలిస్తున్నారని పలువురు గ్రామస్థులు చెబుతున్నారు.

1 నుంచి ప్రతిష్టాత్మకంగా క్రికెట్ పోటీలు


విలేకరులతో మాట్లాడుతున్న నరేంద్రకుమార్ తదితరులు

భీమునిపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : అసోసియేషన్ ఆఫ్ భీమిలి క్రికెటర్స్ ఆధ్వర్యంలో నవంబరు ఒకటి నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు ఫ్రీడమ్ కప్-2024 క్రికెట్ పోటీలను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్టు ఏబీసీ కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను ఏబీసీ గౌరవాధ్యక్షుడు, టీడీపీ యువనేత గంటా రవితేజ భీమిలి మినీ స్టేడియంలో నవంబరు ఒకటిన ప్రారంభిస్తారన్నారు. భీమిలి ప్రాంతానికి చెందిన మొత్తం 14 క్రికెట్ జట్లు రౌండ్ ర్యాబిన్ పద్ధతిలో ఈ పోటీల్లో పాల్గొంటాయని పేర్కొన్నారు. నవంబరు 29న సెమీ ఫైనల్స్, డిసెంబరు ఒకటిన ఫైనల్స్ పోటీలు జరుగుతాయన్నారు. కాగా భీమిలి జోన్‌లోని 1, 2, 3, 4, వార్డుల్లో 6, 7, 8 తరగతులు చదువుతున్న విద్యార్థులలో క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నవారికి ఏబీసీ అసోషియేషన్‌లో సభ్యత్వాలిచ్చి క్రీడలో ప్రోత్సహించి జూనియర్స్ విభాగంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో అసోషియేషన్ ప్రతినిధులు కైతపల్లి శ్రీనివాసరావు, సంతోష్, ఎ.అంజనీకుమార్ పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు


కార్యక్రమంలో పాల్గొన్న గీతం విద్యార్థులు

సాగర్‌నగర్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం విద్యార్థులు సభ్యులుగా గల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఐఈటీఈ) విద్యార్థి విభాగం సంయుక్తంగా మంగళవారం మిథిలాపురి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఈఈసీఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.భరణిచంద్రకుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలతో పాటు కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్‌కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఐఈఈఈ విద్యార్థి విభాగం కౌన్సిలర్ డాక్టర్ మహ్మద్ కేఎమ్ చిష్తి, ఐఈటీఈ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రాజు, అధ్యాపక సలహాదారులు డాక్టర్ శారద, డాక్టర్ యు.రత్నకుమారి, ఎమ్‌డీ సాహిల్, ఐఈటీఈ విద్యార్థి సంఘం అధ్యక్షురాలు నవ్యపాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు వేగవంతం చేయాలి



ఆనందపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూలులో అడ్మిషన్లను వేగవంతం చేయాలని ఏపీ సార్వత్రిక విద్య సూపరింటెండెంట్ గోపీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన ఆనందపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా వయోజనులకు మెరుగైన విద్యనందించడానికి అవసరమైనచర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఈ పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయా లని సిబ్బందికి సూచించారు. జిల్లాలో అత్యధిక అడ్మిషన్లు చేసిన సిబ్బందిని గోపీకృష్ణ అభినందించారు. అనంతరం అడ్మిషన్లకు సం బంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ మురళీమోహన్, జయవర్మ, హెచ్‌ఎం కె.రామకృష్ణరావు పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

దాత పట్ల దురుసు ప్రవర్తన

ఆలయ అధికారి చెప్పినా వినని అవుట్ సోర్సింగ్ ఉద్యోగి

సింహాచలం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):సింహాద్రి అప్పన్న స్వామి భక్తుల పట్ల పలువురి ఆలయ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం 6.45 గంటలకు జరిగిన సంఘటనను పేర్కొనవచ్చు. ఈ మేరకు బాధిత బోకం సన్యాసినాయుడు, నాగమణి దంపతులు దేవస్థానం పీఆర్వో కార్యాలయంలోని పుస్తకంలో ఫిర్యాదు నమోదు చేశారు. నగరానికి చెందిన సన్యాసినాయుడు లక్ష రూపాయలను అన్నప్రసాద పథకానికి విరాళంగా సమర్పించగా,అధికారి ఇచ్చిన గుర్తింపుతో కుటుంబ సభ్యులతో సభ్యులతో కలిసి ఆయన దర్శనానికి ఆ సమయంలో నీలాద్రి గుమ్మం వద్ద విధుల్లో ఉన్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పి.బుచ్చిరాజువారిని అంతరాలయ దర్శనానికి నిరాకరించారు. దీనిపై ఆలయ పర్యవేక్షణాధికారి త్రిమూర్తులకు సమాచారం అందడంతో ఆయన వచ్చి దాత కుటుంబ సభ్యులను అంతరాలయంలోని అను మతించాలని ఆదేశించినా బుచ్చిరాజు పట్టించుకోకపోవడం దురుసుగా ప్రవర్తించడం శోచనీయం. ఎట్టకేలకు దాత కుటుంబాకులు అంతరాలయ దర్శనం చేసు కున్నాక లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు అధికారులు సదరుఅవుట్‌సోర్సింగ్ ఉద్యోగిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలుఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పైడితల్లమ్మ ఆలయ అర్చకునిపై ఫిర్యాదు

సింహాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి అప్పన్న స్వామి దేవస్థానం ఉపాలయంగా, అడవివరం గ్రామదేవత పైడితలమ్మ ఆలయ అర్చకుడు ఎం.సుబ్బారావు పలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ మహిళా నాయకురాలు మాధవీలత దేవస్థానం ఈవో వేంద్ర త్రినాథరావుకు ఫిర్యాదు చేశారు. సుబ్బారావు జూదం, మద్యపానానికి బానిస వడంతో పాటు మొదటి భార్య ఉండగానే మరో సామాజిక వర్గానికి చెందిన మహిళను పెళ్లి చేసుకున్నట్టు పేర్కొన్నారు. అలాగే భూ కబ్జాలకు పాల్పడుతూ, పలు కోర్టు కేసులను ఎదుర్కొంటుండడంతో పాటు కాశీవిశ్వేశ్వరాలయం వద్దనున్న వంటశాల భవనంలో అసాంఘికకార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులోపేర్కొన్నారు.

వీఎంఆర్‌డీఏలో ప్రధాన పోస్టులు ఖాళీ

మొన్న సెక్రటరీ, నేడు ఎస్టేట్ అధికారి భర్తీ చేయని ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో కీలక అధికారుల పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదు. నెల రోజుల క్రితం ఇక్కడ సెక్రటరీగా పనిచేస్తున్న కీర్తి దాట్లను విజయనగరం ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జాయింట్ కమిషనర్ రమేశ్‌కు అదనపు బాధ్యతలుగా ఇచ్చారు. సెక్రటరీ పోస్టు కీలకం. రోజువారీ పరిపాలన, అద్దెల వసూళ్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాల కేటాయింపు, పార్కులు, మ్యూజియాల నుంచి రెవెన్యూ వ్యవహారాలు, సిబ్బంది హాజరు, స్థిరాస్తుల వేలానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. అవన్నీ ఇపుడు జాయింట్ కమిషనరే చూసుకుంటున్నారు. తాజాగా మంగళవారం జరిగిన బదిలీల్లో ఎస్టేట్ అధికారిగా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని మంగళగిరిలో సీసీఎల్‌ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీచేశారు. ఇక్కడికి సెక్రటరీగా వస్తారని ప్రచారం జరిగిన వసంతరాయుడిని మరోచోటుకు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో సెక్రటరీ, ఎస్టేట్ అధికారి పోస్టులు రెండూ ఖాళీ. సంస్థను గాడిలో పెట్టి, సక్రమంగా నడిచేలా చర్యలు చేపడుతున్న కమిషనర్ విశ్వనాథన్‌కు రెండు కీలకమైన పోస్టులు ఖాళీ కావడం కొంత ఇబ్బందికరం అవుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. అనేక భూములను వేలానికి పెట్టిన తరుణంలో ప్రభుత్వం త్వరగా ఆ రెండు పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ పూర్వ ఆర్‌ఎంపై విచారణ

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజనల్ మనేజర్‌గా పనిచేసిన అంధవరపు అప్పలరాజుపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణకు వీఎంఆర్డీఏ ఎస్టేట్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డిని విచారణాధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పలరాజు ఆర్‌ఎంగా పనిచేసిన కాలంలో ఉద్యోగులను అకారణంగా వేధించారని, ఏకపక్ష నిర్ణయాలతో రీజియన్ నష్టం కలిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీఎస్‌ఆర్ కృష్ణ ఫిర్యాదు చేశారు. వచ్చేనెల నాలుగున విచారణ చేపట్టనున్నామని, జీఎస్‌ఆర్ కృష్ణను హాజరు కావాలని నోటీసు జారీ చేశారు. ఆరోపణలపై ఆధారాలను తీసుకురావాలని కోరారు. కాగా అప్పలరాజు ఉద్యోగోన్నతితో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

బాధితుడికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ



నవీన్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ట్రైన్ నుంచి జారిపడి తీవ్రగాయాలతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్‌కుమార్ గురువారం ట్రైన్‌లో నుంచి జారిపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయి. అతడికి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవీన్‌కుమార్ తండ్రి విశాఖపట్నం ఆరిలోవలో సీనియర్ బీజేపీ నాయకుడు. విషయం తెలుసుకున్న పురందేశ్వరి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్

» జీసీసీ ఎండీ కల్పనాకుమారి



మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి, జీకేవీధి మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2,258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించిందని గిరిజన సహకార సంస (జీసీసీ) ఉపాధ్యక్షురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో కాఫీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పాడేరు ఏజెన్సీలోని ఇతర మండలాలకు విస్తరించే అంశంపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను ఏజెన్సీ ప్రాంతంల పాడేరు, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు కాఫీ తోటలకు వర్తింపజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ తోటల సేంద్రియ ధ్రువీకరణను ఇతర మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలో 500 మంది రైతులు పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు క్వాలిటీ మేనేజర్ జి.యుగంధర్, అపెడ అసిస్టెంట్ జీఎం ఆర్.పి.నాయుడు, పాడేరు కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రమేశ్, వెంకటేశ్వరరావు, సునీల్‌బాబు, బిరుల్‌పాండా, సత్యనారాయణ, అలివేణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ ధ్యేయం

» గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

» పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ



సమస్య వింటున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలకంగా నిర్వహించాలని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు పితానిదిబ్బ సర్వే నంబరు 1050లో రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని పలువురు కోరారు. భీమిలి మంగమారిపేట ఉప్పాడలో మినీ జెట్టీ నిర్మించాలని, నెట్ కేంద్రం, ఐస్‌ప్లాంట్, చేపల వేలం గది నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో మద్యం దుకాణం కేటాయించవద్దని నివాసితుల సంఘ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. విశాఖలో మూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని పలువురు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వి.రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, దాడి రత్నాకర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 7న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

» ముఖ్య అతిథిగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్

» హాజరుకానున్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం-2024 డిసెంబరు ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు తెలిపారు. మంగళవారం ఏయూ అలుమ్నీ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్‌అండ్‌టి గ్రూపు చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ప్రత్యేక అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్వీ ఆదినారాయణ హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సుకు ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్టు తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో మూడు గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ జీఎంఆర్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఏయూను ఐఐటీల సరసన నిలపాలని ఇటీవల తనతో చెప్పారన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ అలూమ్ని అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్ రాజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్కేఈ అప్పారావు, ఆకుల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

విశాఖ డెయిరీ ఎదుట పాడి రైతుల ఆందోళన

» పాల సేకరణ ధర తగ్గింపుపై ఆగ్రహం



డెయిరీ ఎదుట ఆందోళన చేస్తున్న పాడి రైతులు

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆవు పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉత్తరాంధ్ర పరిధిలోని ఏడు జిల్లాల రైతులు విశాఖ డెయిరీ మెయిన్ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుమారు 400 మంది రైతులు నినాదాలు చేయడంతో పాటు గేటు ఎదుట మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఒకవైపు అన్ని రకాల సరకుల ధరలు పెరుగుతుంటే పాల సేకరణ ధరలు పెంచాల్సిన డెయిరీ యాజమాన్యం దానికి వ్యతిరేకంగా ఆవు పాల సేకరణ ధరను లీటరుకు మూడు రూపాయల మేర తగ్గించడం దారుణమన్నారు. పాల విక్రయ ధరను తగ్గించకుండా, సేకరణ ధరను తగ్గించి సుమారు మూడు లక్షల మంది రైతులకు తీవ్ర నష్టం కలిగేలా చేయడం సిగ్గుచేటన్నారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ సహకార చట్టంలో వున్న విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి తెచ్చిన ఆడారి కుటుంబం డెయిరీని తమ సొంత జాగీరులా మార్చుకొని రైతులకు, కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయడంతో పాటు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పైగా డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. తక్షణమే పాల సేకరణ ధరను లీటరుకు పది రూపాయలు పెంచడంతో పాటు రైతులకు పశు దాణా, రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడి రైతులతో కలిసి డెయిరీ జీఎం ఏవీఆర్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.సూర్యనారాయణ, బుద్దరాజు రాంబాబు, ఎం.అప్పలరాజు, నాయనబాబు, బ్రహ్మజీ, ఎ.లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నిరసనకు జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

వ్యవసాయాధికారి కుటుంబానికి సహచర ఉద్యోగులు అండ

అనాథలైన కుమార్తెలకు రూ.30 లక్షలు ఆర్థిక సాయం

స్పెషల్ సీఎస్ చేతుల మీదుగా చెక్కు అందజేత



ఉమామహేశ్వరరావు కుమార్తెలకు చెక్కును అందిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంఘం ప్రతినిధులు

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్యజ్యోతి): విజయనగరంలో మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోపాడ ఉమామహేశ్వరరావు కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.ప్రవీణ్ ఇచ్చిన పిలుపు మేరకు రూ.30 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు దివంగత ఉమామహేశ్వరావు కుమార్తెలు కార్తీక, వైశాలీలకు చెక్కు రూపంలో అందజేశారు. ఉమామహేశ్వరరావు సొంతూరు విజయనగరం జిల్లా ఎస్.కోట. ఆయన భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతను చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. పెద్దమ్మాయి ఇంటర్, చిన్నమ్మాయి పదో తరగతి చదువుతు న్నారు. కార్యక్రమంలో ఏపీఏవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయప్రసాద్, సంఘం నేతలు పోతల సత్యనారాయయణ, మాణిక్యాంబిక, టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలు విస్తృతం చేయాలి: కలెక్టర్

సీతంపేట, అక్టోబరు 29: (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేస్తూ, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. రామాటాకీస్ జంక్షన్ సమీపంలో ప్రాంతీయ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఎదురుగా గల అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం విశాఖపట్నం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనంతో పని చేయాలని స్పష్టంచేశారు. ధ్రువీకరణ ప్రతాల జారీ, ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభ రీతిలో సేవలను అందించాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, మోహన్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్, స్థానిక తహసీల్దార్, డీటీలు, ఆర్‌ఐలు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తుల చెరలో రహదారి, గెడ్డ

» ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం

» చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు



గెడ్డను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు

మద్దిలపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 22వ వార్డు మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డను కొంతమంది కబ్జాచేశారు. వెనుక భాగంలో రోడ్డు, ముందు భాగంలో గెడ్డను తమ స్థలంలో కలిపేసి మరీ దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. రూ.కోట్ల విలువైన స్థల ఆక్రమణలకు గురైనా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా స్పందన కనిపించడం లేదు. ఈ వ్యవహారంలో కొంతమంది నేతలు చక్రం తిప్పుతున్నట్టు సమాచారం.

మద్దిలపాలెం జాతీయరహదారి, పిఠాపురంకాలనీ మధ్య సర్వే నంబరు 1/1లో ఇద్దరు వ్యక్తులకు కొంత స్థలం ఉంది. ఈ స్థలానికి పశ్చిమ దిశలో పిఠాపురం కాలనీ వుడా లేఅవుట్ (ఎల్‌పి నంబరు 40/91)లో నలభై అడుగుల రోడ్డు, తూర్పులో మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డ సరిహద్దులు. ఇటీవల స్థలం చదును చేసే పనుల్లో భాగంగా సదరు యజమానులు లేఅవుట్ రోడ్డును, గెడ్డను తమ స్థలంలో కలిపేశారు. దీంతో స్థానికులు రోడ్డు కబ్జా చేశారని జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ అధికారులు కనీసం పట్టించుకోలేదు. కానీ వీఎంఆర్‌డీఏ కమిషనర్ స్పందించి, సర్వే చేయించారు. లేఅవుట్ రోడ్డు ఆక్రమణకు గురయిందని, తొలగించాలని జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. దీంతో జీవీఎంసీ కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆక్రమణలు తొలగించే బాధ్యతలు అప్పగించారు. అయితే వారు ఆక్రమిత రోడ్డు పరిశీలించి సర్వేచేయాలని సర్వేయర్‌కు సూచించారు. సర్వే అనంతరం రోడ్డు ఆక్రమణకు గురయిందని నివేదికను అందించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో న్యాయవాది కొంగరాపు గణపతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన ఆర్జీ పరిష్కరించాలని జీవీఎంసీకి పంపించారు. ఈ నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ సీసీపీ స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ఆక్రమించినట్టు గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. రోడ్డు ఆక్రమించిన యజమానులు స్థలం ముందున్న గెడ్డను కూడా కబ్జా చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనులతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మద్దిలపాలెం జాతీయరహదారి పైనుంచి వచ్చే మురుగునీరు, వర్షం నీరు ఈ గెడ్డ గుండా పీతలవానిపాలెం, లాసన్స్‌బేకాలనీ మీదుగా సముద్రంలోకి చేరుతుది. ఈ గెడ్డపై కాంక్రీట్ పలకలు వేసి షెడ్డు నిర్మించేశారు. నిబంధనల మేరకు గెడ్డ పక్కన నిర్మాణాలు చేపట్టాలంటే పది అడుగుల స్థలం వదిలేయాలి. కానీ గెడ్డను తమ స్థలంలో కలిపేసి, బయటకు గేట్లు ఏర్పాటు చేశారు.

భవిష్యత్తులో గెడ్డలోని పూడికలు తొలగించాలంటే వారు అనుమతించి గేట్లు తీస్తేనే పారిశుధ్య సిబ్బంది లోపలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ మొత్తం కబ్జా బాగోతం వెనుక నేతల అండదండలున్నాయని, చర్యలు తీసుకోవడానికి జీవీఎంసీ అధికారులు వెనుకంజ వేయడానికి అదే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

నిందితుడి అరెస్టు .. రిమాండుకు తరలింపు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):కెనడాలోని సూపర్‌మార్కెట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప గొల్లపాడు ప్రాంతానికి చెందిన దాలబోయిన శ్రీనివాస్ మల్కాపురంలోని బంధువుల ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడైన అంగ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. ఈ సందర్భంగా తాను కెనడాలో ఉద్యోగం చేసే వాడినని, అక్కడి సూపర్‌మార్కెట్ యజమాన్యంతో మంచి పరిచాయాలున్నాయని, మనవారు ఎవరైనా ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తానని,మంచి జీతం వస్తుందని నమ్మబలికాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు మరో పది మంది కలిసి రూ.11 లక్షలు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తరువాత అదిగో ఇదిగో అంటూ కొంతకాలం గడిపాడు. అతని ప్రవర్తన మీద అనుమానం రావడంతో బాధితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దాలబోయిన శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా, చేసిన తప్పును అంగీకరించాడు. దీంతో అతడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోర్టులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



జ్యోతి ఎర్రాజీకి చెక్కు అందిస్తున్న చైర్మన్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలిగ్రామపురం పోర్టు సీఐఎస్ఎఫ్ కాంప్లెక్సులో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చెర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయిపటేల్ చూపిన తెగువ, చొరవను ప్రశంసించారు. అనంతరం పోర్టు సీఐఎస్ఎఫ్‌యూనిట్, క్రీడా విభాగం నిర్వహించిన ఐక్యతా పరుగును ప్రారంభించారు. భారత్ నుంచి ఒలంపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించిన పోర్టు హైస్కూల్ పూర్వ విద్యార్థిని జ్యోతి ఎర్రాజీని సత్కరించి, రూ.5లక్షలు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయి, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి 25 ఏళ్ల జైలు

విశాఖపట్నం(లీగల్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. ముద్దాయి ఒక్కో బాలికకు రూ.లక్ష చొప్పున, ప్రభుత్వం రూ.3 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. అమరాపల్లి అరవింద్(25) పెందుర్తిలో నివసిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటున్నాడు. 13,15 సంవత్సరాల వయసున్న బాలికలను లోబరుచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలికల తల్లి 2019 నవంబరు 3న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో ముద్దాయికి శిక్ష విధి స్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఇంజనీరింగ్ కాలేజీకి 400 మంచాలు విరాళం

రూ.16 లక్షలతో సమకూర్చిన ఇద్దరు పూర్వవిద్యార్థులు



పూర్ణచంద్రరావును అభినందిస్తున్న వీసీ

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకొని ఉన్నతంగా ఎదిగిన టి.పూర్ణచంద్రరావు, ఎంఎస్సీ రావు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. తాము చదువుకునే సమయంలో తమకు ఆశ్రయం కల్పించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్ 6లో విద్యార్థులకు ఉపయుక్తంగా 400 మంచాలను తయారు చేయించి అందజేశారు. దాదాపు రూ.16 లక్షల పైగా ఖర్చు చేసి వీటిని సమకూర్చారు. తాము చదువుకున్న కళాశాలపై నేటికీ ప్రేమను చూపుతూ, నేటి తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా మౌలిక వసతులు సమకూర్చిన పూర్వ విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో పూర్ణచంద్రరావును సత్కరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని వీసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి పథకం అమలులో జీవీఎంసీకి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం అమలులో రాష్ట్రస్థాయిలో జీవీఎంసీకి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ అవార్డుని అందజేశారు. పీఎం స్వనిధిపథకంలో భాగంగా ప్రజలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. దీనికోసం జీవీఎంసీ పరిధిలో 20,697 దరఖాస్తులు రాగా, మూడుదశల్లో వాటిని పరిశీలించిన తర్వాత అర్హులైనవారికి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోనే ఉత్తమపనితీరు కనబరిచిన జీవీఎంసీకి అవార్డు అందజేశారు.

సోలార్ పవర్‌కు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ ప్రోత్సాహం

» విమ్స్, చంద్రంపాలెం పాఠశాలల్లో ఏర్పాటుకు

రూ.70 లక్షల విరాళం



కలెక్టర్‌కు విరాళం పత్రాలు అంది

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విమ్స్, చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోలార్ పవర్ ఏర్పాటుకు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.70 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, ఆ మొత్తం విరాళంగా ఇస్తామని సంస్థ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, హెచ్‌ఆర్, అడ్మిన్‌హెడ్ డీఎస్ వర్మలు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను మంగళవారం కలిసి ప్రతిపాదించగా ఆయన స్వాగతించారు. గతంలో ఈ సంస్థ కేజీహెచ్, విక్టోరియా ఆస్పత్రి, రెండు పాఠశాలలు, వృద్ధాశ్రమానికి 300 కిలోవాట్ల సోలార్ పవర్‌ను సమకూర్చిన సంగతి తెలుసుకుని కలెక్టర్ అభినందించారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట బీసీ హాస్టల్ భవనాన్ని కూడా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు వారు కలెక్టర్‌కు వివరించారు.

పర్యావరణహితంగా దీపావళి

» ఏయూ విద్యావిభాగాధిపతి టి.షారోన్‌రాజు



కార్యక్రమంలో పాల్గొన్న షారోన్‌రాజు, ఏయూ విద్యార్థులు

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణాన్ని పరిరక్షిస్తూ దీపావళి పండుగను నిర్వహించుకోవాలని ఏయూ విద్యావిభాగాధిపతి టి.షారోన్‌రాజు అన్నారు. మంగళవారం ఏయూ ఆర్ట్స్ కళాశాల వద్ద గ్రీన్ దివాళి-సేవ్ ఎన్విరాన్మెం ట్ నినాదంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టపాసులు కాల్చడం, వాటి నుంచి వెలువడే పొగ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. భారీ శబ్దాలను వెలువరించి టపాసుల ఫలితంగా శబ్ధకాలుష్యం పెరుగుతోందని చెప్పారు. భారతీయ సంస్కృతిలో దీపానికి ఎంతో గౌరవం, ప్రత్యేకత ఉందన్నారు. దీపావళి రోజున మనం కాల్చే టపాసులు పక్షులు ఇతర జంతువులకు ఇబ్బందిని కలిగిస్తాయని, సర్వ మానవాళి, జీవరాసుల క్షేమాన్ని, శ్రేయస్సును కాంక్షిస్తూ అడుగులు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఆలీ, డాక్టర్ రాము, డాక్టర్ సాల్మన్, డాక్టర్ హేమలత, డాక్టర్ వినీల కుమారి, విద్యార్థులకు పాల్గొన్నారు.

తొలి రోజు నిరాశపరిచిన బాణసంచా విక్రయాలు

» అనుమతుల పేరిట దందా ఆరోపణలు
» భారీగా తగ్గిన స్టాళ్ల సంఖ్య

ఎంవీపీ కాలనీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఏఎస్ రాజా మైదానంలో బాణసంచా దుకాణాల్లో మంగళవారం సాయంత్రం నుంచి విక్రయాలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు కొనుగోలుదారులు లేక స్టాళ్ల వెలవెలపోయాయి. దీపావళికి మధ్యలో ఒక్క రోజు మాత్రమే ఉండడంతో బుధవారం, దీపావళి రోజైన గురువారం మధ్యాహ్నం వరకూ జరిగే అమ్మకాలపైనే వ్యాపారులు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి అనుమతుల పేరిట భారీగా దందా జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారులు బహిరంగంగానే ఈ విషయమై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట వ్యాపారుల వద్ద భారీగా సొమ్ము వసూలు చేశారనిఅంటున్నారు. దీంతో వ్యాపారంలో లాభాల సంగతి ఎలా ఉన్నా, పెట్టుబడి, అనుమతులకే భారీగా ఖర్చు చేయడం వల్ల నష్టపోతామన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. గతంలో ఇదే మైదానంలో 50 నుంచి 60 స్టాళ్ల వరకూ అనుమతులు వచ్చేవి. అయితే ఈసారి అసోసియేషన్ పేరిట భారీగా వసూళ్లు చేసి, కొందరికే అనుమతి వచ్చేలా చేశారని అంటున్నారు. ప్రస్తుతం 33 స్టాళ్లు ఏర్పాటు చేశారు. అనుమతుల పేరిట ఒక్కో స్టాలుకు రూ.55 వేలు వసూలు చేశారు. స్టాల్ నిర్మాణానికి రూ. 20 వేలు అదనంగా వసూలు చేశారు.


ఏఎస్ రాజా మైదానంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చు

ఆరిలోవ, అక్టోబరు 29 : (ఆంధ్రజ్యోతి) : బ్రెయిన్‌లోని రక్తనాళాలకు రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని, ఇది వచ్చిన మూడు గంటలలోపు సరైన చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి రోగిని కాపాడవచ్చని విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు పేర్కొన్నారు. వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా మంగళవారం విమ్స్‌లో న్యూరో వైద్యశిబిరాన్ని నిర్వహించారు.

11వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి

ఆరిలోవ, అక్టోబరు 29 : (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 11వ వార్డులోని బాలాజీ నగర్‌లో టీడీపీ ఇన్‌చార్జ్ రాగతి అచ్యుతరావు, వార్డు అధ్యక్షుడు ముగడ రాజారావు ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతలు మూది అప్పారావు, ఎం.కృష్ణంరాజు, తెలుగు మహిళా నేతలు, చదక లలిత, జ్యోతిర్మయి, సీత, లింగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మ్యూజియం నిర్మాణానికి స్థలం కేటాయించండి

» సీఎం చంద్రబాబుకు బ్రహ్మకుమారీల వినతి


సీఎం చంద్రబాబును కలిసిన బ్రహ్మకుమారీ రామేశ్వరి

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం పుణ్యక్షేత్రంలో లక్షలాదిమంది భక్తులకు సందర్శనార్థం ఒక ఆధ్యాత్మిక పరమైన మ్యూజియం నిర్మించేందుకు తమకు కొంత స్థలాన్ని కేటాయించాలని సీఎం చంద్రబాబునాయుడును బ్రహ్మకుమారీ రామేశ్వరి కోరారు. మంగళవా రం విజయవాడలోని సీఎంను కలిసి వినతిపత్రం అందించారు. చదువుకునే విద్యార్థులకు సైన్స్ పరమైన ఆధ్యాత్మికతను కలిపి జ్ఞానవిజ్ఞానాన్ని బోధించుటకు మరిన్ని చిత్రాలను ఏర్పాటు చేయదల

ఏయూలో క్యాంటీన్లను తనిఖీ చేసిన రెక్టార్


విద్యార్థులతో మాట్లాడుతున్న రెక్టార్ కిశోర్‌బాబు

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్.కిశోర్‌బాబు మంగళవారం ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్ మెస్, సైన్స్ హాస్టల్ మెస్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ప్రతి రోజూ అందిస్తున్న అల్పాహారం నాణ్యతను పరిశీలించారు. పరిశుభ్రమైన ఆహారం విద్యార్థులకు అందించాలని అక్కడి సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే మెస్ ఆవరణ సైతం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

పరిశుభ్రతపై బీచ్‌రోడ్డులో వాక్‌థాన్

» ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా



పరిశుభ్రత వాక్‌దాన్‌లో పాల్గొన్న ఆదాయపు పన్ను శాఖ అధికారులు

రామ్‌నగర్, అక్టోబరు 29 : (ఆంధ్రజ్యోతి) : పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఆదాయపు పన్ను శాఖ అధికారులు మంగళవారం బీచ్‌రోడ్డులో వాక్‌థాన్ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదాయపు పన్ను విభాగం ఆధ్వర్యంలో సాగరతీరంలో రామకృష్ణా బీచ్ కోకో అరేనా పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారాలు ఏరివేసి శుభ్రపరిచారు. అనంతరం వైఎంసీఏ వరకు వాక్‌థాన్ నిర్వహించారు. ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖలో ప్రతి పౌరుడు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతినబూని ఆచరణలో చూపాలన్నారు. వైద్య విద్యా శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ జి.శాంతారావు మాట్లాడుతూ దైనందిన జీవన విధానంలో పరిశుభ్రత అతి ముఖ్యమన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ ఆదాయపు పన్ను కమిషనర్ రాజేంద్రకుమార్, పలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువత రాణించాలి

విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ


బాలప్రణయ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మద్దిలపాలెం, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి) : నగర యువత క్రీడల్లో రాణించడమే కాకుండా అంతర్జాతీయస్థాయిలో నగరానికి పేరుప్రఖ్యాతు లు తేవాలని విశాఖ తూ ర్పు నియోజకవర్గ ఎమ్మె ల్యే జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. శివాజీపాలెంలోని తన కార్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ అండర్-17లో ద్వితీయ స్థానంలో గెలిచిన ప్రగడ బాల ప్రణయ్‌ను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు చుక్కా శ్రీనివాస్, కార్యదర్శి పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఆధునిక పరికరాలు ప్రారంభం


ఎండోస్కోపి పరికరాన్ని ప్రారంభిస్తున్న డా.బుచ్చిరాజు

పెదవాల్తేరు, అక్టోబరు 29 : స్థానిక ప్రభుత్వ ఈఎన్‌టీ ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్‌గా అమర్చిన ఎండోస్కోప్, స్టాండింగ్ లైట్స్ తదితర పరికరాలను మంగళవారం ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీ విభాగాన్ని ఆధునీకరించడం వల్ల రోగులకు మరిన్ని మెరుగైన వైద్యం అందించవచ్చన్నారు.

విశాఖ వ్యాలీ స్కూలు ప్రిన్సిపాల్ ఈశ్వరీప్రభాకర్‌కు ఎడ్యుకేషన్ వరల్డ్ ర్యాంకు


ఈశ్వరీప్రభాకర్‌ను అభినందిస్తున్న కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : విశాఖ వ్యాలీ స్కూలు ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరీప్రభాకర్ ప్రతిష్ఠాత్మక ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ గ్రాండ్ జ్యూరీ 2024-25 ర్యాంక్ సాధించారు. డిజైన్ థింకింగ్ లీడర్‌గా ఈ ర్యాంక్ పొందారు. రోట్ లెర్నింగ్‌కు మించి ముందుకు సాగడం, విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, సహకారం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే బోధనా విధానాన్ని అమలు చేయడంలో అసాధారణ సామర్థ్యానికి ఈ గుర్తింపు లభించింది. భారతదేశపు టాప్ టెన్‌లో ఈమె ఒకరుగా ర్యాంక్ సాధించారు. స్టేట్‌ర్యాంక్‌లో 1, విశాఖపట్నం ర్యాంక్‌లో 1. ఈ అవార్డును ఈశ్వరీప్రభాకర్ ఇటీవల ఢిల్లీలో అందుకున్నారు. ఆమెను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు.

పీవీ సింధుకు కేటాయించిన స్థలంలో జూ.కళాశాల నిర్మించాలి

ఆరిలోవ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆనుకొని ఉన్న మూడు ఎకరాల స్థలం జూనియర్ కళాశాలకు కేటాయించాలని ఒమ్మి సన్యాసిరావు ఆధ్వ ర్యంలో మంగళవారం అఖిలపక్షాలు ధర్నా నిర్వహించాయి. ప్రముఖ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు అకాడెమీ కోసం కేటాయించిన ఈ స్థలంలో కళాశాల ఏర్పాటు చేయడం సముచితమని పేర్కొన్నారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. సుమారు రెండు లక్షల మంది జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంలో పేద, మధ్య తరగతికి చెందిన విద్యార్థులు చదువుకుదూరమవుతున్నారన్నారు. హైస్కూలు పక్కనే జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ప్రయోజనంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏలో ప్రధాన పోస్టులు ఖాళీ

మొన్న సెక్రటరీ, నేడు ఎస్టేట్ అధికారి

భర్తీ చేయని ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో కీలక అధికారుల పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదు. నెల రోజుల క్రితం ఇక్కడ సెక్రటరీగా పనిచేస్తున్న కీర్తి దాట్లను విజయనగరం ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జాయింట్ కమిషనర్ రమేశ్‌కు అదనపు బాధ్యతలుగా ఇచ్చారు. సెక్రటరీ పోస్టు కీలకం. రోజువారీ పరిపాలన, అద్దెల వసూళ్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాల కేటాయింపు, పార్కులు, మ్యూజియాల నుంచి రెవెన్యూ వ్యవహారాలు, సిబ్బంది హాజరు, స్థిరాస్తుల వేలానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. అవన్నీ ఇపుడు జాయింట్ కమిషనరే చూసుకుంటున్నారు. తాజాగా మంగళవారం జరిగిన బదిలీల్లో ఎస్టేట్ అధికారిగా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని మంగళగిరిలో సీసీఎల్‌ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీచేశారు. ఇక్కడికి సెక్రటరీగా వస్తారని ప్రచారం జరిగిన వసంతరాయుడిని మరోచోటుకు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో సెక్రటరీ, ఎస్టేట్ అధికారి పోస్టులు రెండూ ఖాళీ. సంస్థను గాడిలో పెట్టి, సక్రమంగా నడిచేలా చర్యలు చేపడుతున్న కమిషనర్ విశ్వనాథన్‌కు రెండు కీలకమైన పోస్టులు ఖాళీ కావడం కొంత ఇబ్బందికరం అవుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. అనేక భూములను వేలానికి పెట్టిన తరుణంలో ప్రభుత్వం త్వరగా ఆ రెండు పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ పూర్వ ఆర్‌ఎంపై విచారణ

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజనల్ మనేజర్‌గా పనిచేసిన అంధవరపు అప్పలరాజుపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణకు వీఎంఆర్డీఏ ఎస్టేట్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డిని విచారణాధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పలరాజు ఆర్‌ఎంగా పనిచేసిన కాలంలో ఉద్యోగులను అకారణంగా వేధించారని, ఏకపక్ష నిర్ణయాలతో రీజియన్ నష్టం కలిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీఎస్‌ఆర్ కృష్ణ ఫిర్యాదు చేశారు. వచ్చేనెల నాలుగున విచారణ చేపట్టనున్నామని, జీఎస్‌ఆర్ కృష్ణను హాజరు కావాలని నోటీసు జారీ చేశారు. ఆరోపణలపై ఆధారాలను తీసుకురావాలని కోరారు. కాగా అప్పలరాజు ఉద్యోగోన్నతితో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

బాధితుడికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ



నవీన్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ట్రైన్ నుంచి జారిపడి తీవ్రగాయాలతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్‌కుమార్ గురువారం ట్రైన్‌లో నుంచి జారిపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయి. అతడికి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవీన్‌కుమార్ తండ్రి విశాఖపట్నం ఆరిలోవలో సీనియర్ బీజేపీ నాయకుడు. విషయం తెలుసుకున్న పురందేశ్వరి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్

» జీసీసీ ఎండీ కల్పనాకుమారి



మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి, జీకేవీధి మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2,258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించిందని గిరిజన సహకార సంస (జీసీసీ) ఉపాధ్యక్షురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో కాఫీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పాడేరు ఏజెన్సీలోని ఇతర మండలాలకు విస్తరించే అంశంపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను ఏజెన్సీ ప్రాంతంల పాడేరు, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు కాఫీ తోటలకు వర్తింపజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ తోటల సేంద్రియ ధ్రువీకరణను ఇతర మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలో 500 మంది రైతులు పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు క్వాలిటీ మేనేజర్ జి.యుగంధర్, అపెడ అసిస్టెంట్ జీఎం ఆర్.పి.నాయుడు, పాడేరు కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రమేశ్, వెంకటేశ్వరరావు, సునీల్‌బాబు, బిరుల్‌పాండా, సత్యనారాయణ, అలివేణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ ధ్యేయం

» గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

» పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలకంగా నిర్వహించాలని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు పిఠానిదిబ్బ సర్వే నంబరు 1050లో రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని పలువురు కోరారు. భీమిలి మంగమారిపేట ఉప్పాడలో మినీ జెట్టీ నిర్మించాలని, నెట్ కేంద్రం, ఐస్‌ప్లాంట్, చేపల వేలం గది నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో మద్యం దుకాణం కేటాయించవద్దని నివాసితుల సంఘ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. విశాఖలో మూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని పలువురు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వి.రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, దాడి రత్నాకర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమస్య వింటున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

డిసెంబరు 7న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

» ముఖ్య అతిథిగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్

» హాజరుకానున్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం-2024 డిసెంబరు ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు తెలిపారు. మంగళవారం ఏయూ అలుమ్నీ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్అండ్‌టి గ్రూపు చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ప్రత్యేక అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్‌వీ ఆదినారాయణ హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సుకు ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్టు తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో మూడు గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ జీఎంఆర్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఏయూను ఐఐటీల సరసన నిలపాలని ఇటీవల తనతో చెప్పారన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ అలూమ్ని అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్ రాజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, ఆకుల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా

విశాఖ డెయిరీ ఎదుట పాడి రైతుల ఆందోళన

» పాల సేకరణ ధర తగ్గింపుపై ఆగ్రహం

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆవు పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉత్తరాంధ్ర పరిధిలోని ఏడు జిల్లాల రైతులు విశాఖ డెయిరీ మెయిన్ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుమారు 400 మంది రైతులు నినాదాలు చేయడంతో పాటు గేటు ఎదుట మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఒకవైపు అన్ని రకాల సరకుల ధరలు పెరుగుతుంటే పాల సేకరణ ధరలు పెంచాల్సిన డెయిరీ యాజమాన్యం దానికి వ్యతిరేకంగా ఆవు పాల సేకరణ ధరను లీటరుకు మూడు రూపాయల మేర తగ్గించడం దారుణమన్నారు. పాల విక్రయ ధరను తగ్గించకుండా, సేకరణ ధరను తగ్గించి సుమారు మూడు లక్షల మంది రైతులకు తీవ్ర నష్టం కలిగేలా చేయడం సిగ్గుచేటన్నారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ సహకార చట్టంలో వున్న విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి తెచ్చిన ఆడారి కుటుంబం డెయిరీని తమ సొంత జాగీరులా మార్చుకొని రైతులకు, కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయడంతో పాటు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పైగా డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. తక్షణమే పాల సేకరణ ధరను లీటరుకు పది రూపాయలు పెంచడంతో పాటు రైతులకు పశు దాణా, రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడి రైతులతో కలిసి డెయిరీ జీఎం ఏవీఆర్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.సూర్యనారాయణ, బుద్దరాజు రాంబాబు, ఎం.అప్పలరాజు, నాయనబాబు, బ్రహ్మాజీ, ఎ.లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నిరసనకు జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.



డెయిరీ ఎదుట ఆందోళన చేస్తున్న పాడి రైతులు

వ్యవసాయాధికారి కుటుంబానికి సహచర ఉద్యోగులు అండ

అనాథలైన కుమార్తెలకు రూ.30 లక్షలు ఆర్థిక సాయం

స్పెషల్ సీఎస్ చేతుల మీదుగా చెక్కు అందజేత

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్యజ్యోతి): విజయనగరంలో మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోపాడ ఉమామహేశ్వరరావు కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.ప్రవీణ్ ఇచ్చిన పిలుపు మేరకు రూ.30 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు దివంగత ఉమామహేశ్వరావు కుమార్తెలు కార్తీక, వైశాలీలకు చెక్కు రూపంలో అందజేశారు. ఉమామహేశ్వరరావు సొంతూరు విజయనగరం జిల్లా ఎస్.కోట. ఆయన భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతను చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. పెద్దమ్మాయి ఇంటర్, చిన్నమ్మాయి పదో తరగతి చదువుతు న్నారు. కార్యక్రమంలో ఏపీఏవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయప్రసాద్, సంఘం నేతలు పోతల సత్యనారాయయణ, మాణిక్యాంబిక, టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఉమామహేశ్వరరావు కుమార్తెలకు చెక్కును అందిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంఘం ప్రతినిధులు

రెవెన్యూ సేవలు విస్తృతం చేయాలి: కలెక్టర్

సీతంపేట, అక్టోబరు 29: (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేస్తూ, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. రామాటాకీస్ జంక్షన్ సమీపంలో ప్రాంతీయ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఎదురుగా గల అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం విశాఖపట్నం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనంతో పని చేయాలని స్పష్టంచేశారు. ధ్రువీకరణ ప్రతాల జారీ, ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభ రీతిలో సేవలను అందించాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, మోహన్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్, స్థానిక తహసీల్దార్, డీటీలు, ఆర్ఐలు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తుల చెరలో రహదారి, గెడ్డ

» ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం

» చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు

మద్దిలపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 22వ వార్డు మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డను కొంతమంది కబ్జాచేశారు. వెనుక భాగంలో రోడ్డు, ముందు భాగంలో గెడ్డను తమ స్థలంలో కలిపేసి మరీ దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. రూ.కోట్ల విలువైన స్థల ఆక్రమణలకు గురైనా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా స్పందన కనిపించడం లేదు. ఈ వ్యవహారంలో కొంతమంది నేతలు చక్రం తిప్పుతున్నట్టు సమాచారం.

మద్దిలపాలెం జాతీయరహదారి, పిఠాపురంకాలనీ మధ్య సర్వే నంబరు 1/1లో ఇద్దరు వ్యక్తులకు కొంత స్థలం ఉంది. ఈ స్థలానికి పశ్చిమ దిశలో పిఠాపురం కాలనీ వుడా లేఅవుట్ (ఎల్‌పి నంబరు 40/91)లో నలభై అడుగుల రోడ్డు, తూర్పులో మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డ సరిహద్దులు. ఇటీవల స్థలం చదును చేసే పనుల్లో భాగంగా సదరు యజమానులు లేఅవుట్ రోడ్డును, గెడ్డను తమ స్థలంలో కలిపేశారు. దీంతో స్థానికులు రోడ్డు కబ్జా చేశారని జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ అధికారులు కనీసం పట్టించుకోలేదు. కానీ వీఎంఆర్‌డీఏ కమిషనర్ స్పందించి, సర్వే చేయించారు. లేఅవుట్ రోడ్డు ఆక్రమణకు గురయిందని, తొలగించాలని జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. దీంతో జీవీఎంసీ కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆక్రమణలు తొలగించే బాధ్యతలు అప్పగించారు. అయితే వారు ఆక్రమిత రోడ్డు పరిశీలించి సర్వేచేయాలని సర్వేయర్‌కు సూచించారు. సర్వే అనంతరం రోడ్డు ఆక్రమణకు గురయిందని నివేదికను అందించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో న్యాయవాది కొంగరాపు గణపతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన ఆర్జీ పరిష్కరించాలని జీవీఎంసీకి పంపించారు. ఈ నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ సీసీపీ స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ఆక్రమించినట్టు గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. రోడ్డు ఆక్రమించిన యజమానులు స్థలం ముందున్న గెడ్డను కూడా కబ్జా చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనులతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మద్దిలపాలెం జాతీయరహదారి పైనుంచి వచ్చే మురుగునీరు, వర్షం నీరు ఈ గెడ్డ గుండా పీతలవానిపాలెం, లాసన్స్‌బేకాలనీ మీదుగా సముద్రంలోకి చేరుతుది. ఈ గెడ్డపై కాంక్రీట్ పలకలు వేసి షెడ్డు నిర్మించేశారు. నిబంధనల మేరకు గెడ్డ పక్కన నిర్మాణాలు చేపట్టాలంటే పది అడుగుల స్థలం వదిలేయాలి. కానీ గెడ్డను తమ స్థలంలో కలిపేసి, బయటకు గేట్లు ఏర్పాటు చేశారు.

భవిష్యత్తులో గెడ్డలోని పూడికలు తొలగించాలంటే వారు అనుమతించి గేట్లు తీస్తేనే పారిశుధ్య సిబ్బంది లోపలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ మొత్తం కబ్జా బాగోతం వెనుక నేతల అండదండలున్నాయని, చర్యలు తీసుకోవడానికి జీవీఎంసీ అధికారులు వెనుకంజ వేయడానికి అదే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



గెడ్డను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

నిందితుడి అరెస్టు .. రిమాండుకు తరలింపు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):కెనడాలోని సూపర్‌మార్కెట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప గొల్లపాడు ప్రాంతానికి చెందిన దాలబోయిన శ్రీనివాస్ మల్కాపురంలోని బంధువుల ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడైన అంగ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. ఈ సందర్భంగా తాను కెనడాలో ఉద్యోగం చేసే వాడినని, అక్కడి సూపర్‌మార్కెట్ యజమాన్యంతో మంచి పరిచాయాలున్నాయని, మనవారు ఎవరైనా ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తానని,మంచి జీతం వస్తుందని నమ్మబలికాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు మరో పది మంది కలిసి రూ.11 లక్షలు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తరువాత అదిగో ఇదిగో అంటూ కొంతకాలం గడిపాడు. అతని ప్రవర్తన మీద అనుమానం రావడంతో బాధితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దాలబోయిన శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా, చేసిన తప్పును అంగీకరించాడు. దీంతో అతడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోర్టులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



జ్యోతి ఎర్రాజీకి చెక్కు అందిస్తున్న చైర్మన్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలిగ్రామపురం పోర్టు సీఐఎస్ఎఫ్ కాంప్లెక్సులో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయిపటేల్ చూపిన తెగువ, చొరవను ప్రశంసించారు. అనంతరం పోర్టు సీఐఎస్ఎఫ్‌యూనిట్, క్రీడా విభాగం నిర్వహించిన ఐక్యతా పరుగును ప్రారంభించారు. భారత్ నుంచి ఒలంపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించిన పోర్టు హైస్కూల్ పూర్వ విద్యార్థిని జ్యోతి ఎర్రాజీని సత్కరించి, రూ.5లక్షలు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయి, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి 25 ఏళ్ల జైలు

విశాఖపట్నం(లీగల్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. ముద్దాయి ఒక్కో బాలికకు రూ.లక్ష చొప్పున, ప్రభుత్వం రూ.3 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. అమరాపల్లి అరవింద్(25) పెందుర్తిలో నివసిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటున్నాడు. 13,15 సంవత్సరాల వయసున్న బాలికలను లోబరుచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలికల తల్లి 2019 నవంబరు 3న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో ముద్దాయికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఇంజనీరింగ్ కాలేజీకి 400 మంచాలు విరాళం

రూ.16 లక్షలతో సమకూర్చిన ఇద్దరు పూర్వవిద్యార్థులు



పూర్ణచంద్రరావును అభినందిస్తున్న వీసీ

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకొని ఉన్నతంగా ఎదిగిన టి.పూర్ణచంద్రరావు, ఎంఎస్సీ రావు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. తాము చదువుకునే సమయంలో తమకు ఆశ్రయం కల్పించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్ 6లో విద్యార్థులకు ఉపయుక్తంగా 400 మంచాలను తయారు చేయించి అందజేశారు. దాదాపు రూ.16 లక్షల పైగా ఖర్చు చేసి వీటిని సమకూర్చారు. తాము చదువుకున్న కళాశాలపై నేటికీ ప్రేమను చూపుతూ, నేటి తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా మౌలిక వసతులు సమకూర్చిన పూర్వ విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో పూర్ణచంద్రరావును సత్కరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని వీసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి పథకం అమలులో జీవీఎంసీకి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం అమలులో రాష్ట్రస్థాయిలో జీవీఎంసీకి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ అవార్డుని అందజేశారు. పీఎం స్వనిధిపథకంలో భాగంగా ప్రజలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. దీనికోసం జీవీఎంసీ పరిధిలో 20,697 దరఖాస్తులు రాగా, మూడుదశల్లో వాటిని పరిశీలించిన తర్వాత అర్హులైనవారికి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోనే ఉత్తమపనితీరు కనబరిచిన జీవీఎంసీకి అవార్డు అందజేశారు.

సోలార్ పవర్‌కు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ ప్రోత్సాహం

» విమ్స్, చంద్రంపాలెం పాఠశాలల్లో ఏర్పాటుకు

రూ.70 లక్షల విరాళం



కలెక్టర్‌కు విరాళం పత్రాలు అంది

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విమ్స్, చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోలార్ పవర్ ఏర్పాటుకు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.70 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, ఆ మొత్తం విరాళంగా ఇస్తామని సంస్థ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, హెచ్‌ఆర్, అడ్మిన్‌హెడ్ డీఎస్ వర్మలు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను మంగళవారం కలిసి ప్రతిపాదించగా ఆయన స్వాగతించారు. గతంలో ఈ సంస్థ కేజీహెచ్, విక్టోరియా ఆస్పత్రి, రెండు పాఠశాలలు, వృద్ధాశ్రమానికి 300 కిలోవాట్ల సోలార్ పవర్‌ను సమకూర్చిన సంగతి తెలుసుకుని కలెక్టర్ అభినందించారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట బీసీ హాస్టల్ భవనాన్ని కూడా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు వారు కలెక్టర్‌కు వివరించారు.

'ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు'



ఈపీడీసీఎల్ కార్యాలయం గేటు ఎదుట సీపీఐ నాయకుల నిరసన ప్రదర్శన

సీతమ్మధార, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయతలపెట్టిన రూ.6,078 కోట విద్యుత్ బకాయిలతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, తక్షణమే పెంచిన చార్జీలు రద్దు చేయాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం విశాఖలోని ఏపీఈపీడీఎస్ఎల్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ సామాన్య కుటుంబాలు, రైతులు, చిన్న వ్యాపారులు ఇప్పటికే ధరల పెరుగుదలతో సతమతమవుతున్న పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు నవంబరు 1 నుంచి యూనిట్‌కు రూ.1.58 పెంపు వల్ల వారి జీవనోపాధి మరింత కష్టతరంగా మారుతుందన్నారు. ఈ ఛార్జీల పెంపుతో ఉమ్మడి జిల్లాలోని 25 లక్షల మందిపై రూ.15 కోట్ల భారం పడుతుందన్నారు. ఈపీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయలలితకు సీపీఐ ప్రతినిధుల బృందం వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.సత్యాంజనేయ, జీఎస్‌జె అచ్యుతరావు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రహదారిని ఆక్రమిస్తే రాకపోకలెలా?

కంచరపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం రైతుబజారు వద్ద మెయిన్ రోడ్డుపైనే ద్విచక్రవాహనాలు నిలిపివేస్తుండడంతో వాహనదారులు, కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. అసలే ఇరుకురోడ్డు..దీనికితోడు తోపుడు బండ్ల వర్తకులు సగం రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుంటారు. మిగిలిన రోడ్డులో వాహనాలను నిలిపివేయడంతో రాకపోకలు ఆగిపోతున్నాయి. కంచరపాలెం రైతుబజారులో ట్రాఫిక్ ఇబ్బందులపై ఫిర్యాదులు వస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై నిరసన వ్యక్తమవుతోంది. ఇక్కడ మెయిన్ రోడ్డులో బజారు గేటు నుంచి రాకపోకలు సాగించడానికి సందర్శకులు నానా అవస్థలు పడుతున్నారు. చిల్లర వర్తకుల అడ్డాగా ఈ రోడ్డు మారినా జీవీఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఇక్కడ సమస్యపై దృష్టిపెట్టలేకపోవడం హాస్యాస్పదంగా ఉందని ప్రజలు అంటున్నారు. తక్షణమే మెయిన్ రోడ్డులో అడ్డంకులు, ఆక్రమణలను తొలగించి వాహన రాకపోకలకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



రైతుబజారు బయట మెయిన్ రోడ్డు మీదే ద్విచక్రవాహనాల నిలిపివేత

డీఈవోకు అప్సా సన్మానం



మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా విభాగం ఘనం గా సత్కరించింది. మంగళవారం అప్సా కార్య వర్గ సభ్యులు నూతనంగా నియమితులైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించి సమస్యలు వివరించారు. కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు కె.రామకృష్ణ, చీకటి రమేష్, డి.శ్రీనివాస్, బి.వి. శ్రీనివాస్, ఎం.వాసు, గోవిం దరావు, మురళీధర్, రామానుజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం ఏజెన్సీల వద్ద రద్దీ

జగదాంబ కూడలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులతో కిటికిటలాడాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం మంగళవారం ప్రజలు గ్యాస్ ఏజెన్సీల దారిపట్టారు. సిలిండర్ బుకింగ్ ఇబ్బందులపై గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని వాకబు చేశారు. బుకింగ్ కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబరు తదితర వివరాలు సరిచేసుకునే పనిలో ఏజెన్సీలను ఆశ్రయించారు. దీంతో పాతనగరంలో పలు గ్యాస్ ఏజెన్సీలన్నీ కిటకిటలాడాయి. అర్హులకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్ ఇవ్వడానికి సన్నాహాలు ప్రారంభించారు.

అలంకారప్రాయంగా వాటర్ ఫౌంటెన్

అక్కయ్యపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్ అలంకార ప్రాయంగా ఉంది. వైసీపీ ప్రభుత్వం లక్షలాది రూపాయలతో దీన్ని నిర్మించింది. నిర్మించిన కొత్తలో ఫౌంటైన్ నుంచి విద్యుత్ వెలుగుల్లో నీటి హొయలు కనిపించేది. అలా రోజులు గడిచిన కొద్దీ నీళ్ల రావడం లేదు. ఫౌంటెన్ మాత్రమే మిగిలిపోయింది. అసలు ఈ రోడ్డులో ఫౌంటెన్ అవసరం లేదని చాలా మంది వాహనచోదకులు, పాదచారులు అభ్యంతరం చెప్పినా, గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ నాయకులు పట్టించుకోలేదు. దీన్ని ఏర్పాటు చేయడం వల్ల దొండపర్తి, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారుల నుంచి వస్తున్న వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. మలుపు తిరిగే సమయంలో ముందున్న వాహనాన్ని వెనుక వాహనం అధిగమించబోయే ప్రయత్నంలో ప్రమాదాలకు ఆస్కారం ఉంది. ఇక్కడ రోడ్డు చిన్నదిగా ఉండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.



ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్

కేంద్రమంత్రికి కార్పొరేటర్ వినతి



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్పొరేటర్ గంకల కవిత

కంచరపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 48వవార్డు కొండవాలు గ్రామాల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు వినతిపత్రాన్ని అందజేశారు. నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రిని కవిత మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కు వినతిపత్రాన్ని అందజేసి కొండవాలు గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వార్డు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు ఉన్నారు.

పీఎంశ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఆదేశం

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎంశ్రీ పాఠశాలలో 21 రకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్‌లో ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా అంశంపై నిర్వహించిన సమావేశంలో విద్యాశాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ కార్యక్రమం కింద 5 పాఠశాలలను గుర్తించామన్నారు. వీటిలో రసాయనశాస్త్ర ప్రయోగశాల, ఆటస్థలం ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల నిర్వహణకు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్లు విడుదల చేసినట్లు తెలిపారు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం, ఫర్నీచర్, ఇంటర్నెట్ ల్యాబ్‌లు సహా 21 రకాల వసతులను తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో ఆయుష హోమం



ఆయుష హోమంలో పాల్గొన్న దేవాలయ అధికారులు

జగదాంబ కూడలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వన్ టౌన్ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉత్తర నక్షత్రం పురస్కరించుకుని వేదపండితుల సమక్షంలో ఆయుష హోమాన్ని ఆలయ అధికారులు నిర్వహించారు. తొలుత అష్టదళ పద్మారాధన సేవలను అర్చకులు భక్తితో జరిపారు. 108 స్వర్ణపుష్పాలతో అమ్మవారి విగ్రహం వద్ద అలంకరించి పూజలు నిర్వహించారు.

వీఎంఆర్‌డీఏలో ప్రధాన పోస్టులు ఖాళీ

మొన్న సెక్రటరీ, నేడు ఎస్టేట్ అధికారి

భర్తీ చేయని ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో కీలక అధికారుల పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదు. నెల రోజుల క్రితం ఇక్కడ సెక్రటరీగా పనిచేస్తున్న కీర్తి దాట్లను విజయనగరం ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జాయింట్ కమిషనర్ రమేశ్‌కు అదనపు బాధ్యతలుగా ఇచ్చారు. సెక్రటరీ పోస్టు కీలకం. రోజువారీ పరిపాలన, అద్దెల వసూళ్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాల కేటాయింపు, పార్కులు, మ్యూజియాల నుంచి రెవెన్యూ వ్యవహారాలు, సిబ్బంది హాజరు, స్థిరాస్తుల వేలానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. అవన్నీ ఇపుడు జాయింట్ కమిషనరే చూసుకుంటున్నారు. తాజాగా మంగళవారం జరిగిన బదిలీల్లో ఎస్టేట్ అధికారిగా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని మంగళగిరిలో సీసీఎల్ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీచేశారు. ఇక్కడికి సెక్రటరీగా వస్తారని ప్రచారం జరిగిన వసంతరాయుడిని మరోచోటుకు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో సెక్రటరీ, ఎస్టేట్ అధికారి పోస్టులు రెండూ ఖాళీ. సంస్థను గాడిలో పెట్టి, సక్రమంగా నడిచేలా చర్యలు చేపడుతున్న కమిషనర్ విశ్వనాథన్‌కు రెండు కీలకమైన పోస్టులు ఖాళీ కావడం కొంత ఇబ్బందికరం అవుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. అనేక భూములను వేలానికి పెట్టిన తరుణంలో ప్రభుత్వం త్వరగా ఆ రెండు పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ పూర్వ ఆర్ఎంపై విచారణ

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్‌గా పనిచేసిన అంధవరపు అప్పలరాజుపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణకు వీఎంఆర్డీఏ ఎస్టేట్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డిని విచారణాధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పలరాజు ఆర్ఎంగా పనిచేసిన కాలంలో ఉద్యోగులను అకారణంగా వేధించారని, ఏకపక్ష నిర్ణయాలతో రీజియన్ నష్టం కలిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీఎస్ఆర్ కృష్ణ ఫిర్యాదు చేశారు. వచ్చేనెల నాలుగున విచారణ చేపట్టనున్నామని, జీఎస్ఆర్ కృష్ణను హాజరు కావాలని నోటీసు జారీ చేశారు. ఆరోపణలపై ఆధారాలను తీసుకురావాలని కోరారు. కాగా అప్పలరాజు ఉద్యోగోన్నతితో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

బాధితుడికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ



నవీన్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ట్రైన్ నుంచి జారిపడి తీవ్రగాయాలతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్‌కుమార్ గురువారం ట్రైన్‌లో నుంచి జారిపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయి. అతడికి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవీన్‌కుమార్ తండ్రి విశాఖపట్నం ఆరిలోవలో సీనియర్ బీజేపీ నాయకుడు. విషయం తెలుసుకున్న పురందేశ్వరి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్

» జీసీసీ ఎండీ కల్పనాకుమారి



మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి, జీకేవీధి మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2,258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించిందని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉపాధ్యక్షురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో కాఫీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పాడేరు ఏజెన్సీలోని ఇతర మండలాలకు విస్తరించే అంశంపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను ఏజెన్సీ ప్రాంతంల పాడేరు, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు కాఫీ తోటలకు వర్తింపజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ తోటల సేంద్రియ ధ్రువీకరణను ఇతర మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలో 500 మంది రైతులు పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు క్వాలిటీ మేనేజర్ జి.యుగంధర్, అపెడ అసిస్టెంట్ జీఎం ఆర్.పి.నాయుడు, పాడేరు కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రమేశ్, వెంకటేశ్వరరావు, సునీల్‌బాబు, బిరుల్‌పాండా, సత్యనారాయణ, అలివేణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ ధ్యేయం

» గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

» పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలకంగా నిర్వహించాలని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు పితానిదిబ్బ సర్వే నంబరు 1050లో రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని పలువురు కోరారు. భీమిలి మంగమారిపేట ఉప్పాడలో మినీ జెట్టీ నిర్మించాలని, నెట్ కేంద్రం, ఐస్‌ప్లాంట్, చేపల వేలం గది నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో మద్యం దుకాణం కేటాయించవద్దని నివాసితుల సంఘ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. విశాఖలో మూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని పలువురు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వి.రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, దాడి రత్నాకర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమస్య వింటున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

డిసెంబరు 7న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

» ముఖ్య అతిథిగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్

» హాజరుకానున్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం-2024 డిసెంబరు ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు తెలిపారు. మంగళవారం ఏయూ అలుమ్నీ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్అండ్‌టి గ్రూపు చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ప్రత్యేక అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్వీ ఆదినారాయణ హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సుకు ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్టు తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో మూడు గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ జీఎంఆర్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఏయూను ఐఐటీల సరసన నిలపాలని ఇటీవల తనతో చెప్పారన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ అలూమ్ని అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్ రాజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, ఆకుల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా

విశాఖ డెయిరీ ఎదుట పాడి రైతుల ఆందోళన

» పాల సేకరణ ధర తగ్గింపుపై ఆగ్రహం

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆవు పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉత్తరాంధ్ర పరిధిలోని ఏడు జిల్లాల రైతులు విశాఖ డెయిరీ మెయిన్ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుమారు 400 మంది రైతులు నినాదాలు చేయడంతో పాటు గేటు ఎదుట మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఒకవైపు అన్ని రకాల సరకుల ధరలు పెరుగుతుంటే పాల సేకరణ ధరలు పెంచాల్సిన డెయిరీ యాజమాన్యం దానికి వ్యతిరేకంగా ఆవు పాల సేకరణ ధరను లీటరుకు మూడు రూపాయల మేర తగ్గించడం దారుణమన్నారు. పాల విక్రయ ధరను తగ్గించకుండా, సేకరణ ధరను తగ్గించి సుమారు మూడు లక్షల మంది రైతులకు తీవ్ర నష్టం కలిగేలా చేయడం సిగ్గుచేటన్నారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ సహకార చట్టంలో వున్న విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి తెచ్చిన ఆడారి కుటుంబం డెయిరీని తమ సొంత జాగీరులా మార్చుకొని రైతులకు, కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయడంతో పాటు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పైగా డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. తక్షణమే పాల సేకరణ ధరను లీటరుకు పది రూపాయలు పెంచడంతో పాటు రైతులకు పశు దాణా, రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడి రైతులతో కలిసి డెయిరీ జీఎం ఏవీఆర్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.సూర్యనారాయణ, బుద్దరాజు రాంబాబు, ఎం.అప్పలరాజు, నాయనబాబు, బ్రహ్మాజీ, ఎ.లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నిరసనకు జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.



డెయిరీ ఎదుట ఆందోళన చేస్తున్న పాడి రైతులు

వ్యవసాయాధికారి కుటుంబానికి సహచర ఉద్యోగులు అండ

అనాథలైన కుమార్తెలకు రూ.30 లక్షలు ఆర్థిక సాయం

స్పెషల్ సీఎస్ చేతుల మీదుగా చెక్కు అందజేత

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్యజ్యోతి): విజయనగరంలో మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోపాడ ఉమామహేశ్వరరావు కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.ప్రవీణ్ ఇచ్చిన పిలుపు మేరకు రూ.30 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు దివంగత ఉమామహేశ్వరావు కుమార్తెలు కార్తీక, వైశాలీలకు చెక్కు రూపంలో అందజేశారు. ఉమామహేశ్వరరావు సొంతూరు విజయనగరం జిల్లా ఎస్.కోట. ఆయన భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతను చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. పెద్దమ్మాయి ఇంటర్, చిన్నమ్మాయి పదో తరగతి చదువుతున్నారు. కార్యక్రమంలో ఏపీఏవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయప్రసాద్, సంఘం నేతలు పోతల సత్యనారాయయణ, మాణిక్యాంబిక, టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఉమామహేశ్వరరావు కుమార్తెలకు చెక్కును అందిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంఘం ప్రతినిధులు

రెవెన్యూ సేవలు విస్తృతం చేయాలి: కలెక్టర్

సీతంపేట, అక్టోబరు 29: (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేస్తూ, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. రామాటాకీస్ జంక్షన్ సమీపంలో ప్రాంతీయ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఎదురుగా గల అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం విశాఖపట్నం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనంతో పని చేయాలని స్పష్టంచేశారు. ధ్రువీకరణ ప్రతాల జారీ, ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభ రీతిలో సేవలను అందించాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, మోహన్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్, స్థానిక తహసీల్దార్, డీటీలు, ఆర్ఐలు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తుల చెరలో రహదారి, గెడ్డ

» ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం

» చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు



గెడ్డను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు

మద్దిలపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

జీవీఎంసీ 22వ వార్డు మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డను కొంతమంది కబ్జాచేశారు. వెనుక భాగంలో రోడ్డు, ముందు భాగంలో గెడ్డను తమ స్థలంలో కలిపేసి మరీ దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. రూ.కోట్ల విలువైన స్థల ఆక్రమణలకు గురైనా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా స్పందన కనిపించడం లేదు. ఈ వ్యవహారంలో కొంతమంది నేతలు చక్రం తిప్పుతున్నట్టు సమాచారం.

మద్దిలపాలెం జాతీయరహదారి, పిఠాపురంకాలనీ మధ్య సర్వే నంబరు 1/1లో ఇద్దరు వ్యక్తులకు కొంత స్థలం ఉంది. ఈ స్థలానికి పశ్చిమ దిశలో పిఠాపురం కాలనీ వుడా లేఅవుట్ (ఎల్‌పి నంబరు 40/91)లో నలభై అడుగుల రోడ్డు, తూర్పులో మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డ సరిహద్దులు. ఇటీవల స్థలం చదును చేసే పనుల్లో భాగంగా సదరు యజమానులు లేఅవుట్ రోడ్డును, గెడ్డను తమ స్థలంలో కలిపేశారు. దీంతో స్థానికులు రోడ్డు కబ్జా చేశారని జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ అధికారులు కనీసం పట్టించుకోలేదు. కానీ వీఎంఆర్‌డీఏ కమిషనర్ స్పందించి, సర్వే చేయించారు. లేఅవుట్ రోడ్డు ఆక్రమణకు గురయిందని, తొలగించాలని జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. దీంతో జీవీఎంసీ కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆక్రమణలు తొలగించే బాధ్యతలు అప్పగించారు. అయితే వారు ఆక్రమిత రోడ్డు పరిశీలించి సర్వేచేయాలని సర్వేయర్‌కు సూచించారు. సర్వే అనంతరం రోడ్డు ఆక్రమణకు గురయిందని నివేదికను అందించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో న్యాయవాది కొంగరాపు గణపతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన ఆర్జీ పరిష్కరించాలని జీవీఎంసీకి పంపించారు. ఈ నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ సీసీపీ స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ఆక్రమించినట్టు గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. రోడ్డు ఆక్రమించిన యజమానులు స్థలం ముందున్న గెడ్డను కూడా కబ్జా చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనులతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మద్దిలపాలెం జాతీయరహదారి పైనుంచి వచ్చే మురుగునీరు, వర్షం నీరు ఈ గెడ్డ గుండా పీతలవానిపాలెం, లాసన్స్‌బేకాలనీ మీదుగా సముద్రంలోకి చేరుతుది. ఈ గెడ్డపై కాంక్రీట్ పలకలు వేసి షెడ్డు నిర్మించేశారు. నిబంధనల మేరకు గెడ్డ పక్కన నిర్మాణాలు చేపట్టాలంటే పది అడుగుల స్థలం వదిలేయాలి. కానీ గెడ్డను తమ స్థలంలో కలిపేసి, బయటకు గేట్లు ఏర్పాటు చేశారు.

భవిష్యత్తులో గెడ్డలోని పూడికలు తొలగించాలంటే వారు అనుమతించి గేట్లు తీస్తేనే పారిశుధ్య సిబ్బంది లోపలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ మొత్తం కబ్జా బాగోతం వెనుక నేతల అండదండలున్నాయని, చర్యలు తీసుకోవడానికి జీవీఎంసీ అధికారులు వెనుకంజ వేయడానికి అదే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

నిందితుడి అరెస్టు.. రిమాండుకు తరలింపు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):కెనడాలోని సూపర్‌మార్కెట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప గొల్లపాడు ప్రాంతానికి చెందిన దాలబోయిన శ్రీనివాస్ మల్కాపురంలోని బంధువుల ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడైన అంగ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. ఈ సందర్భంగా తాను కెనడాలో ఉద్యోగం చేసే వాడినని, అక్కడి సూపర్‌మార్కెట్ యజమాన్యంతో మంచి పరిచయాలున్నాయని, మనవారు ఎవరైనా ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తానని,మంచి జీతం వస్తుందని నమ్మబలికాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు మరో పది మంది కలిసి రూ.11 లక్షలు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తరువాత అదిగో ఇదిగో అంటూ కొంతకాలం గడిపాడు. అతని ప్రవర్తన మీద అనుమానం రావడంతో బాధితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దాలబోయిన శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా, చేసిన తప్పును అంగీకరించాడు. దీంతో అతడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోర్టులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



జ్యోతి ఎర్రాజీకి చెక్కు అందిస్తున్న చైర్మన్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలిగ్రామపురం పోర్టు సీఐఎస్ఎఫ్ కాంప్లెక్సులో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్ధార్ వల్లభాయిపటేల్ చూపిన తెగువ, చొరవను ప్రశంసించారు. అనంతరం పోర్టు సీఐఎస్ఎఫ్‌యూనిట్, క్రీడా విభాగం నిర్వహించిన ఐక్యతా పరుగును ప్రారంభించారు. భారత్ నుంచి ఒలంపిక్స్‌కు ప్రాతినిథ్యం వహించిన పోర్టు హైస్కూల్ పూర్వ విద్యార్థిని జ్యోతి ఎర్రాజీని సత్కరించి, రూ.5లక్షలు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్‌కుమార్ దుబే, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయి, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి 25 ఏళ్ల జైలు

విశాఖపట్నం(లీగల్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. ముద్దాయి ఒక్కో బాలికకు రూ.లక్ష చొప్పున, ప్రభుత్వం రూ.3 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. అమరాపల్లి అరవింద్(25) పెందుర్తిలో నివసిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటున్నాడు. 13,15 సంవత్సరాల వయసున్న బాలికలను లోబరుచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలికల తల్లి 2019 నవంబరు 3న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో ముద్దాయికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఇంజనీరింగ్ కాలేజీకి 400 మంచాలు విరాళం

రూ.16 లక్షలతో సమకూర్చిన ఇద్దరు పూర్వవిద్యార్థులు



పూర్ణచంద్రరావును అభినందిస్తున్న వీసీ

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకొని ఉన్నతంగా ఎదిగిన టి.పూర్ణచంద్రరావు, ఎంఎస్సీ రావు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. తాము చదువుకునే సమయంలో తమకు ఆశ్రయం కల్పించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్ 6లో విద్యార్థులకు ఉపయుక్తంగా 400 మంచాలను తయారు చేయించి అందజేశారు. దాదాపు రూ.16 లక్షల పైగా ఖర్చు చేసి వీటిని సమకూర్చారు. తాము చదువుకున్న కళాశాలపై నేటికీ ప్రేమను చూపుతూ, నేటి తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా మౌలిక వసతులు సమకూర్చిన పూర్వ విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో పూర్ణచంద్రరావును సత్కరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని వీసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి పథకం అమలులో జీవీఎంసీకి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం అమలులో రాష్ట్రస్థాయిలో జీవీఎంసీకి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ అవార్డుని అందజేశారు. పీఎం స్వనిధిపథకంలో భాగంగా ప్రజలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. దీనికోసం జీవీఎంసీ పరిధిలో 20,697 దరఖాస్తులు రాగా, మూడుదశల్లో వాటిని పరిశీలించిన తర్వాత అర్హులైనవారికి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోనే ఉత్తమపనితీరు కనబరిచిన జీవీఎంసీకి అవార్డు అందజేశారు.

సోలార్ పవర్‌కు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ ప్రోత్సాహం

» విమ్స్, చంద్రంపాలెం పాఠశాలల్లో ఏర్పాటుకు

రూ.70 లక్షల విరాళం



కలెక్టర్‌కు విరాళం పత్రాలు అంది

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విమ్స్, చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోలార్ పవర్ ఏర్పాటుకు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.70 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, ఆ మొత్తం విరాళంగా ఇస్తామని సంస్థ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, హెచ్ఆర్, అడ్మిన్‌హెడ్ డీఎస్ వర్మలు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను మంగళవారం కలిసి ప్రతిపాదించగా ఆయన స్వాగతించారు. గతంలో ఈ సంస్థ కేజీహెచ్, విక్టోరియా ఆస్పత్రి, రెండు పాఠశాలలు, వృద్ధాశ్రమానికి 300 కిలోవాట్ల సోలార్ పవర్‌ను సమకూర్చిన సంగతి తెలుసుకుని కలెక్టర్ అభినందించారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట బీసీ హాస్టల్ భవనాన్ని కూడా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు వారు కలెక్టర్‌కు వివరించారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో ఆయుష హోమం


హోమ పూజలో పాల్గొన్న దేవాలయ అధికారులు

జగదాంబ కూడలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉత్తర నక్షత్రం పురస్కరించుకుని వేదపండితుల సమక్షంలో ఆయుష హోమాన్ని ఆలయ అధికారులు నిర్వహించారు. తొలుత అష్టదళ పద్మారాధన సేవలను అర్చకులు భక్తితో జరిపారు. 108 స్వర్ణపుష్పాలతో అమ్మవారి విగ్రహం వద్ద అలంకరించి పూజలు నిర్వహించారు.

డీఈవోకు అప్సా సన్మానం


డీఈవో ప్రేమ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అప్సా కార్యవర్గ సభ్యుల

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా విభాగం ఘనం గా సత్కరించింది. మంగళవారం అప్సా కార్య వర్గ సభ్యులు నూతనంగా నియమితులైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి సమస్యలు వివరించారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు కె.రామకృష్ణ, చీకటి రమేష్, డి.శ్రీనివాస్, బి.వి. శ్రీనివాస్, ఎం.వాసు, గోవిం దరావు, మురళీధర్, రామానుజం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆహ్లాదానికి వెళితే అష్టదిగ్బంధం!

- ప్రైవేట్ ట్రావెల్స్‌కు అడ్డాగా సిటీ సెంట్రల్ పార్కు రోడ్డు..
- నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు


సిటీ సెంట్రల్ పార్కు నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు వెళ్లే దారిలో బస్సులు


డాబాగార్డెన్స్ నెల్లూరు మెస్ రోడ్డులో..

డాబాగార్డెన్స్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరవాసులు ఆహ్లాదం, ఆటవిడుపు కోసం సిటీ సెంట్రల్ పార్కుకు వెళితే పద్మవ్యూహం గుర్తుకువస్తోంది. ఈ పార్కు చుట్టూరా అనుసంధానం చేసే ప్రాంతం ప్రైవేట్ ట్రావెల్స్‌వారికి అడ్డాగా మారింది. తరచూ పెద్ద బస్సులు..మినీవ్యాన్లు, ఇతర త్రా ఎగుమతి, దిగుమతులు ఈ అనుసంధాన రహదారులపైనే చేపట్టడంతో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు, సందర్శకులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలోని ఫుట్‌పాత్‌లపై పలువురు వ్యాపారాలు చేయడంతో అక్కడకు వచ్చే వాహనాలు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. సాయంత్రం వేళ ఆర్టీసీ కాంప్లెక్స్‌కు పెద్దసంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు ఇళ్లకు వెళ్లేందుకు చేరుతుంటారు. కంపెనీల కోసం తీసుకొచ్చే మినీ బస్సులను దర్జాగా గంటల తరబడి ఈ ప్రాంతంలోనే పార్కింగ్ చేస్తుండటం గమనార్హం. వృద్ధులు, మహిళలు ఫుట్‌పాత్‌లపై నడవాలంటే ఈ పెద్ద బస్సులను దాటలేక రోడ్డు పక్కకు వెళ్లలేనంత రద్దీగా ఉంటుంది. డాబాగార్డెన్స్ నెల్లూర్ మెస్ నుంచి రంగాస్ట్రీట్‌కు వెళ్లే రహదారిలో మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఇక్కడకు వచ్చేవారంతా రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇలా ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుంటే, ట్రాఫిక్ పోలీసు అధికారులకు చలనం ఉండటం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు నగరంలో సందర్శకుల తాకిడి పెరుగుతున్నందున ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంట్రల్ పార్కు పరిసరాల్లో రాకపోకలను క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు.

పర్యావరణ హితంగా దీపావళి


విజేతకు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ

కంచరపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ కళాశాల్లో విద్యార్థులకు బీఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు 'అవర్ దివాలి-అవర్ ఎన్విరాన్‌మెంట్' అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ బహుమతులు అందజేశారు. డా.కె.వి.రమణ మాట్లాడుతూ దీపావళి పేరుతో పర్యావరణానికి హాని కల్గించే టపాసులు కాల్చరాదని కోరారు. పర్యావరణం, పరిసరాల కాలుష్యంతో అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటర్నేషనల్ స్థాయిలో టీచింగ్ అవార్డు పొందిన డా.కెవి.రమణను ఫౌండేషన్ ప్రతినిధులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రతినిధులు ఎల్.కృష్ణారావు, ఎం.సుజాత, బి.టి.స్వామి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా వాటర్ ఫౌంటైన్


ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటైన్

అక్కయ్యపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటైన్ అలంకార ప్రాయంగా ఉంది. వైసీపీ ప్రభుత్వం లక్షలాది రూపాయలతో దీన్ని నిర్మించింది. నిర్మించిన కొత్తలో ఫౌంటైన్ నుంచి విద్యుత్ వెలుగుల్లో నీటి హొయలు కనిపించేది. అలా రోజులు గడిచిన కొద్దీ నీళ్లు రావడం లేదు. ఫౌంటైన్ మాత్రమే మిగిలిపోయింది. అసలు ఈ రోడ్డులో ఫౌంటైన్ అవసరం లేదని చాలా మంది వాహనచోదకులు, పాదచారులు అభ్యంతరం చెప్పినా, గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ నాయకులు పట్టించుకోలేదు. దీన్ని ఏర్పాటు చేయడం వల్ల దొండపర్తి, తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం నాలుగు లేన్ల రహదారుల నుంచి వస్తున్న వాహనాలతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం రద్దీ


సిలిండర్ బుకింగ్ కోసం వచ్చిన వినియోగదారులు

జగదాంబ కూడలి, అక్టోబరు 29 (అక్టోబరు 29): గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులతో కిటికిటలాడాయి. ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం మంగళవారం ప్రజలు గ్యాస్ ఏజెన్సీల దారిపట్టారు. సిలిండర్ బుకింగ్ ఇబ్బందులపై గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిని వాకబు చేశారు. బుకింగ్ కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబరు తదితర వివరాలు సరిచేసుకునే పనిలో ఏజెన్సీలను ఆశ్రయించారు. దీంతో పాతనగరంలో పలు గ్యాస్ ఏజెన్సీలన్నీ కిటకిటలాడాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేద కుటుంబాలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందజేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. అర్హులు గ్యాస్ సిలిండర్ బుక్ చేసి ఏజెన్సీకి సిలెండర్ ధర చెల్లించాలి. తర్వాత వారి మొబైల్‌కు మెసేజ్ వస్తుంది. గ్యాస్ ధర మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో రెండు రోజుల్లో బ్యాంకు ఖాతాకు నిధులు జమవుతాయి. దీంతో అర్హులు గతంలో ఇచ్చిన బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డులో ఫోను నెంబరు మార్పునకు సంబంధించి తప్పులు సరిదిద్దుకొనేందుకు గ్యాస్ ఏజెన్సీలను ఆశ్రయించారు. జగదాంబ కూడలి వద్ద ఉన్న నవోదయగ్యాస్ ఏజెన్సీకి సవరణల కోసం జనం క్యూ కట్టారు. ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్‌కు మంగళవారం నుంచి అవకాశం కల్పించారు.

క్యూబాపై అమెరికా ఆంక్షలకు నిరసన

పూర్ణామార్కెట్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): క్యూబాపై అమెరికా ఆంక్షలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో పూర్ణామార్కెట్ కళాసీలు పార్టీ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. మంగళవారం జాతీయ కమిటీ పిలుపు మేరకు జరిగిన ఆందోళన కార్యక్రమంలో సీపీఎం నాయకుడు వై.రాజు మాట్లాడుతూ క్యూబాలో ప్రత్యేక పరిస్థితుల కారణంగా మందులు, పెట్రోలు, ఆహారపదార్థాలు వంటివి విదేశాల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో క్యూబాకు ఇవేవీ అందకుండా అమెరికా కక్ష గట్టిందని విమర్శించారు. కోవిడ్ సమయంలో క్యూబా వైద్య సాయం మరచి అమెరికా దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదని హెచ్చరించారు. సీపీఎం నాయకుడు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ అమెరికా కుతంత్రాలను తిప్పికొట్టాలని కోరారు. నిరసన కార్యక్రమంలో ముఠాకళాసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


పూర్ణామార్కెట్ వద్ద ప్లకార్డుల ప్రదర్శన

నవంబరు 15 నుంచి నేషనల్ ఫుట్‌బాల్ సంతోష్ ట్రోఫీ


సమావేశంలో మాట్లాడుతున్న విశాఖపట్నం జిల్లా ఫుట్‌బాల్ సంఘ ప్రతినిధులు

డాబాగార్డెన్స్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఫుట్‌బాల్ సంతోష్ ట్రోఫీని నవంబరు 15 నుంచి 19 వరకు అనంతపురంలోని ఆర్‌డీటీ మైదానంలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘం వైస్ ప్రెసిడెంట్ ముని శ్రీనివాస్, విశాఖ జిల్లా కార్యదర్శి అక్రమాని చినబాబు తెలియజేశారు. మంగళవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 2022లో విశాఖపట్నం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌ను ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ సారథ్యంలో స్థాపించి ఎన్నో టోర్నీలను దిగ్విజయంగా నిర్వహించారన్నారు. తమ సంఘం ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నా కొందరు కావాలని లేనిపోని విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా తమ సంఘం ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దేశంలో ప్రతిష్ఠాత్మకమైన సంతోష్ ట్రోఫీని ఏటా నిర్వహిస్తున్నామని, ఇందులో విశాఖ క్రీడాకారులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తుంటే, కొందరు కావాలని ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజారావు, మణి, సీనియర్ కోచ్ శేషమోహన్, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఆదేశం

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎంశ్రీ పాఠశాలలో 21 రకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్‌లో ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా అంశంపై నిర్వహించిన సమావేశంలో విద్యాశాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ కార్యక్రమం కింద 5 పాఠశాలలను గుర్తించామన్నారు. వీటిలో రసాయనశాస్త్ర ప్రయోగశాల, ఆటస్థలం ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల నిర్వహణకు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్లు విడుదల చేసినట్లు తెలిపారు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం, ఫర్నీచర్, ఇంటర్నెట్ ల్యాబ్‌లు సహా 21 రకాల వసతులను తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు

- ఏపీఈపీడీసీఎస్ఎల్ కార్యాలయం వద్ద సీపీఐ ఆందోళన

సీతమ్మధార, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేయతలపెట్టిన రూ.6,078 కోట విద్యుత్ బకాయిలతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, తక్షణమే పెంచిన చార్జీలు రద్దు చేయాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం విశాఖలోని ఏపీఈపీడీఎస్ఎల్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ సామాన్య కుటుంబాలు, రైతులు, చిన్న వ్యాపారులు ఇప్పటికే ధరల పెరుగుదలతో సతమతమవుతున్న పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు నవంబరు 1 నుంచి యూనిట్‌కు రూ.1.58 పెంపు వల్ల వారి జీవనోపాధి మరింత కష్టతరంగా మారుతుందన్నారు. ఈ చార్జీల పెంపుతో ఉమ్మడి జిల్లాలోని 25 లక్షల మందిపై రూ.15 కోట్ల భారం పడుతుందన్నారు. ఈపీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయలలితకు సీపీఐ ప్రతినిధుల బృందం వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.సత్యాంజనేయ, జీఎస్‌జె అచ్యుతరావు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రహదారిని ఆక్రమిస్తే రాకపోకలెలా?


కంచరపాలెం రైతుబజారు బయట మెయిన్ రోడ్డు మీదే ద్విచక్రవాహనాల నిలిపివేత

కంచరపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నచ్చినచోట ఆక్రమించేయడం, వాహనాలను నిర్దేశిత ప్రాంతంలో కాకుండా ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడం నగరంలో సాధారణ విషయమైంది. కంచరపాలెం రైతుబజారు వద్ద మెయిన్ రోడ్డుపైనే ద్విచక్రవాహనాలు నిలిపివేస్తుండడంతో వాహనదారులు, కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. అసలే ఇరుకురోడ్డు..దీనికితోడు తోపుడు బండ్ల వర్తకులు సగం రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుంటారు. మిగిలిన రోడ్డులో వాహనాలను నిలిపివేయడంతో రాకపోకలు ఆగిపోతున్నాయి. కంచరపాలెం రైతుబజారులో ట్రాఫిక్ ఇబ్బందులపై ఫిర్యాదులు వస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై నిరసన వ్యక్తమవుతోంది. ఇక్కడ మెయిన్ రోడ్డులో బజారు గేటు నుంచి రాకపోకలు సాగించడానికి సందర్శకులు నానా అవస్థలు పడుతున్నారు. చిల్లర వర్తకుల అడ్డాగా ఈ రోడ్డు మారినా జీవీఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఇక్కడ సమస్యపై దృష్టిపెట్టలేకపోవడం హాస్యాస్పదంగా ఉందని ప్రజలు అంటున్నారు. తక్షణమే మెయిన్ రోడ్డులో అడ్డంకులు, ఆక్రమణలను తొలగించి వాహన రాకపోకలకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అభివృద్ధికి సహకరించాలంటూ కేంద్రమంత్రికి కార్పొరేటర్ వినతి

కంచరపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 48వవార్డు కొండవాలు గ్రామాల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఆ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు వినతిపత్రాన్ని అందజేశారు. నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రిని కవిత మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కు వినతిపత్రాన్ని అందజేసి కొండవాలు గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వార్డు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు ఉన్నారు.

దివ్వెల దీపావళికి వినూత్న ప్రమిదలు

- ఇళ్లను దీప కాంతులతో నింపేందుకు మహిళల ఉత్సాహం



దసపల్లా హోటల్ కుమ్మరవీధి వద్ద అందమైన ప్రమిదలు, కొనుగోలు చేస్తున్న మహిళలు

జగదాంబ కూడలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దీపావళి అంటేనే రంగుల పండుగ. మిరుమిట్లు గొలిపే కాంతులు, టపాసుల మోతతో ఆబాలగోపాలం ఈ సందడిలో మమేకమవుతారు. గురువారం జరగనున్న దీపావళి వేడుకలకు నగరవాసులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు దీపావళి పండుగలో అందమైన ప్రమిదలు ప్రధానభూమిక పోషిస్తాయి. నగరంలోని దసపల్లా హోటల్ శివాలయం రోడ్డు వద్ద కుమ్మరవీధిలో అందమైన ప్రమిదలు, మట్టి ప్రమిదల విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. పాతనగరంలోని పూర్ణామార్కెట్, కురుపాం మార్కెట్ వద్ద రోడ్లపై రకరకాల ప్రమిదలను కుప్పలుగా పోసి వ్యాపారులు అమ్ము తున్నారు. దీపావళి పండుగ రోజున దీపాకాంతులతో ఇల్లంతా నిండుగా ఉండాలని మహిళలు ఆశపడతారు. దీంతో ముందుగానే వినూత్నమైన ప్రమిదలు కొనుగోలు చేసేందుకు మహిళలు ఉత్సాహపడుతు న్నారు. మట్టితో తయారు చేసిన ప్రమిదలు, బొమ్మలకు జీవీఎంసీ 30వ వార్డు కుమ్మరవీధి పేరుగాంచింది. నగరలోని వివిధ ప్రాం తాల నుంచి ఇక్కడకు వచ్చి మట్టిప్రమిదలు, రకరకాలు ఆకృతుల్లో తయారైన ప్రమిదలను కొనుగోలు చేస్తారు. పూర్ణామార్కెట్‌లో ప్రమిదలను మహిళలు ఇష్టపడు తుంటారు. దీపావళి రోజున అందమైన లక్ష్మీదేవి ప్రతిమలను కొలువదీర్చేందుకు మహిళలు ఇష్టపడతారు. ఈ నేపథ్యంలో నగరంలోని మెయిన్ రోడ్డు ఆం జనేయ స్వామి గుడి వద్ద వివిధ ఆకృతుల్లో తయారైన లక్ష్మీదేవి ప్రతిమలు, ఇతర మట్టి బొమ్మల విక్రయం జోరందుకుంది. కొవ్వొ త్తులను కూడా విరివిగా కొనుగోలు చేస్తు న్నారు. మంగళవారం నుంచే పలు ప్రాం తాల్లోని మార్కెట్లు రద్దీగా కనిపించాయి. సాదాసీదా మట్టి ప్రమిదలు డజను రూ. 30 నుంచి రూ.40 వంతున, డిజైను రంగు ల ప్రమిదలు డజను రూ.50 వరకు అమ్ముతున్నారు. ప్రమిదల విక్రయంలో పెద్దగా లాభాలు రావని వర్తకులు చెబుతున్నారు. స్టాండ్ ప్రమిదలు, కలర్‌ఫుల్ డిజైన్లు ప్రమిదలు రూ.250 నుంచి రూ.300 వరకు ధర పలకగా, అందమైన బొమ్మలు, లక్ష్మీదేవి ఆకృతులు రూ.300 వరకు విక్రయిస్తున్నారు. బుధ, గురువారాల్లో కొనుగోలుదారుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్న అంచనాతో అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

వీఎంఆర్‌డీఏలో ప్రధాన పోస్టులు ఖాళీ

మొన్న సెక్రటరీ, నేడు ఎస్టేట్ అధికారి

భర్తీ చేయని ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో కీలక అధికారుల పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదు. నెల రోజుల క్రితం ఇక్కడ సెక్రటరీగా పనిచేస్తున్న కీర్తి దాట్లను విజయనగరం ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జాయింట్ కమిషనర్ రమేశ్‌కు అదనపు బాధ్యతలుగా ఇచ్చారు. సెక్రటరీ పోస్టు కీలకం. రోజువారీ పరిపాలన, అద్దెల వసూళ్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాల కేటాయింపు, పార్కులు, మ్యూజియాల నుంచి రెవెన్యూ వ్యవహారాలు, సిబ్బంది హాజరు, స్థిరాస్తుల వేలానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. అవన్నీ ఇపుడు జాయింట్ కమిషనరే చూసుకుంటున్నారు. తాజాగా మంగళవారం జరిగిన బదిలీల్లో ఎస్టేట్ అధికారిగా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని మంగళగిరిలో సీసీఎల్ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీచేశారు. ఇక్కడికి సెక్రటరీగా వస్తారని ప్రచారం జరిగిన వసంతరాయుడిని మరోచోటుకు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో సెక్రటరీ, ఎస్టేట్ అధికారి పోస్టులు రెండూ ఖాళీ. సంస్థను గాడిలో పెట్టి, సక్రమంగా నడిచేలా చర్యలు చేపడుతున్న కమిషనర్ విశ్వనాథన్‌కు రెండు కీలకమైన పోస్టులు ఖాళీ కావడం కొంత ఇబ్బందికరం అవుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. అనేక భూములను వేలానికి పెట్టిన తరుణంలో ప్రభుత్వం త్వరగా ఆ రెండు పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ పూర్వ ఆర్ఎంపై విచారణ

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్‌గా పనిచేసిన అంధవరపు అప్పలరాజుపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణకు వీఎంఆర్డీఏ ఎస్టేట్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డిని విచారణాధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పలరాజు ఆర్ఎంగా పనిచేసిన కాలంలో ఉద్యోగులను అకారణంగా వేధించారని, ఏకపక్ష నిర్ణయాలతో రీజియన్ నష్టం కలిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీఎస్ఆర్ కృష్ణ ఫిర్యాదు చేశారు. వచ్చేనెల నాలుగున విచారణ చేపట్టనున్నామని, జీఎస్ఆర్ కృష్ణను హాజరు కావాలని నోటీసు జారీ చేశారు. ఆరోపణలపై ఆధారాలను తీసుకురావాలని కోరారు. కాగా అప్పలరాజు ఉద్యోగోన్నతితో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

బాధితుడికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ



నవీన్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ట్రైన్ నుంచి జారిపడి తీవ్రగాయాలతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్‌కుమార్ గురువారం ట్రైన్‌లో నుంచి జారిపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయి. అతడికి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవీన్‌కుమార్ తండ్రి విశాఖపట్నం ఆరిలోవలో సీనియర్ బీజేపీ నాయకుడు. విషయం తెలుసుకున్న పురందేశ్వరి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్

» జీసీసీ ఎండీ కల్పనాకుమారి



మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి, జీకేవీధి మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2,258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించిందని గిరిజన సహకార సంస (జీసీసీ) ఉపాధ్యక్షురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో కాఫీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పాడేరు ఏజెన్సీలోని ఇతర మండలాలకు విస్తరించే అంశంపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను ఏజెన్సీ ప్రాంతంల పాడేరు, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు కాఫీ తోటలకు వర్తింపజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ తోటల సేంద్రియ ధ్రువీకరణను ఇతర మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలో 500 మంది రైతులు పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు క్వాలిటీ మేనేజర్ జి.యుగంధర్, అపెడ అసిస్టెంట్ జీఎం ఆర్.పి.నాయుడు, పాడేరు కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రమేశ్, వెంకటేశ్వరరావు, సునీల్‌బాబు, బిరుల్‌పాండా, సత్యనారాయణ, అలివేణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ ధ్యేయం

» గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

» పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలకంగా నిర్వహించాలని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు పితానిదిబ్బ సర్వే నంబరు 1050లో రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని పలువురు కోరారు. భీమిలి మంగమారిపేట ఉప్పాడలో మినీ జెట్టీ నిర్మించాలని, నెట్ కేంద్రం, ఐస్‌ప్లాంట్, చేపల వేలం గది నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో మద్యం దుకాణం కేటాయించవద్దని నివాసితుల సంఘ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. విశాఖలో మూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని పలువురు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వి.రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, దాడి రత్నాకర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమస్య వింటున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

డిసెంబరు 7న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

» ముఖ్య అతిథిగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్

» హాజరుకానున్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం-2024 డిసెంబరు ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు తెలిపారు. మంగళవారం ఏయూ అలుమ్నీ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్అండ్‌టి గ్రూపు చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ప్రత్యేక అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్వీ ఆదినారాయణ హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సుకు ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్టు తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో మూడు గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ జీఎంఆర్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఏయూను ఐఐటీల సరసన నిలపాలని ఇటీవల తనతో చెప్పారన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ అలుమ్ని అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్ రాజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, ఆకుల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా

విశాఖ డెయిరీ ఎదుట పాడి రైతుల ఆందోళన

» పాల సేకరణ ధర తగ్గింపుపై ఆగ్రహం

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆవు పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉత్తరాంధ్ర పరిధిలోని ఏడు జిల్లాల రైతులు విశాఖ డెయిరీ మెయిన్ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుమారు 400 మంది రైతులు నినాదాలు చేయడంతో పాటు గేటు ఎదుట మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఒకవైపు అన్ని రకాల సరకుల ధరలు పెరుగుతుంటే పాల సేకరణ ధరలు పెంచాల్సిన డెయిరీ యాజమాన్యం దానికి వ్యతిరేకంగా ఆవు పాల సేకరణ ధరను లీటరుకు మూడు రూపాయల మేర తగ్గించడం దారుణమన్నారు. పాల విక్రయ ధరను తగ్గించకుండా, సేకరణ ధరను తగ్గించి సుమారు మూడు లక్షల మంది రైతులకు తీవ్ర నష్టం కలిగేలా చేయడం సిగ్గుచేటన్నారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ సహకార చట్టంలో వున్న విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి తెచ్చిన ఆడారి కుటుంబం డెయిరీని తమ సొంత జాగీరులా మార్చుకొని రైతులకు, కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయడంతో పాటు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పైగా డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. తక్షణమే పాల సేకరణ ధరను లీటరుకు పది రూపాయలు పెంచడంతో పాటు రైతులకు పశు దాణా, రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడి రైతులతో కలిసి డెయిరీ జీఎం ఏవీఆర్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.సూర్యనారాయణ, బుద్దరాజు రాంబాబు, ఎం.అప్పలరాజు, నాయనబాబు, బ్రహ్మాజీ, ఎ.లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నిరసనకు జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.



డెయిరీ ఎదుట ఆందోళన చేస్తున్న పాడి రైతులు

వ్యవసాయాధికారి కుటుంబానికి సహచర ఉద్యోగులు అండ

అనాథలైన కుమార్తెలకు రూ.30 లక్షలు ఆర్థిక సాయం

స్పెషల్ సీఎస్ చేతుల మీదుగా చెక్కు అందజేత

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విజయనగరంలో మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోపాడ ఉమామహేశ్వరరావు కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.ప్రవీణ్ ఇచ్చిన పిలుపు మేరకు రూ.30 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు దివంగత ఉమామహేశ్వరావు కుమార్తెలు కార్తీక, వైశాలీలకు చెక్కు రూపంలో అందజేశారు. ఉమామహేశ్వరరావు సొంతూరు విజయనగరం జిల్లా ఎస్.కోట. ఆయన భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతను చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. పెద్దమ్మాయి ఇంటర్, చిన్నమ్మాయి పదో తరగతి చదువుతు న్నారు. కార్యక్రమంలో ఏపీఏవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయప్రసాద్, సంఘం నేతలు పోతల సత్యానారాయయణ, మాణిక్యాంబిక, టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



ఉమామహేశ్వరరావు కుమార్తెలకు చెక్కును అందిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంఘం ప్రతినిధులు

రెవెన్యూ సేవలు విస్తృతం చేయాలి: కలెక్టర్

సీతంపేట, అక్టోబరు 29. (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేస్తూ, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. రామాటాకీస్ జంక్షన్ సమీపంలో ప్రాంతీయ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఎదురుగా గల అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం విశాఖపట్నం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనంతో పని చేయాలని స్పష్టంచేశారు. ధ్రువీకరణ ప్రతాల జారీ, ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభ రీతిలో సేవలను అందించాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, మోహన్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్, స్థానిక తహసీల్దార్, డీటీలు, ఆర్ఐలు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తుల చెరలో రహదారి, గెడ్డ

» ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం

» చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు

మద్దిలపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 22వ వార్డు మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డను కొంతమంది కబ్జాచేశారు. వెనుక భాగంలో రోడ్డు, ముందు భాగంలో గెడ్డను తమ స్థలంలో కలిపేసి మరీ దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. రూ.కోట్ల విలువైన స్థల ఆక్రమణలకు గురైనా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా స్పందన కనిపించడం లేదు. ఈ వ్యవహారంలో కొంతమంది నేతలు చక్రం తిప్పుతున్నట్టు సమాచారం.

మద్దిలపాలెం జాతీయరహదారి, పిఠాపురంకాలనీ మధ్య సర్వే నంబరు 1/1లో ఇద్దరు వ్యక్తులకు కొంత స్థలం ఉంది. ఈ స్థలానికి పశ్చిమ దిశలో పిఠాపురం కాలనీ వుడా లేఅవుట్ (ఎల్‌పి నంబరు 40/91)లో నలభై అడుగుల రోడ్డు, తూర్పులో మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డ సరిహద్దులు. ఇటీవల స్థలం చదును చేసే పనుల్లో భాగంగా సదరు యజమానులు లేఅవుట్ రోడ్డును, గెడ్డను తమ స్థలంలో కలిపేశారు. దీంతో స్థానికులు రోడ్డు కబ్జా చేశారని జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ అధికారులు కనీసం పట్టించుకోలేదు. కానీ వీఎంఆర్‌డీఏ కమిషనర్ స్పందించి, సర్వే చేయించారు. లేఅవుట్ రోడ్డు ఆక్రమణకు గురయిందని, తొలగించాలని జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. దీంతో జీవీఎంసీ కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆక్రమణలు తొలగించే బాధ్యతలు అప్పగించారు. అయితే వారు ఆక్రమిత రోడ్డు పరిశీలించి సర్వేచేయాలని సర్వేయర్‌కు సూచించారు. సర్వే అనంతరం రోడ్డు ఆక్రమణకు గురయిందని నివేదికను అందించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో న్యాయవాది కొంగరాపు గణపతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన ఆర్జీ పరిష్కరించాలని జీవీఎంసీకి పంపించారు. ఈ నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ సీసీపీ స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ఆక్రమించినట్టు గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. రోడ్డు ఆక్రమించిన యజమానులు స్థలం ముందున్న గెడ్డను కూడా కబ్జా చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనులతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మద్దిలపాలెం జాతీయరహదారి పైనుంచి వచ్చే మురుగునీరు, వర్షం నీరు ఈ గెడ్డ గుండా పీతలవానిపాలెం, లాసన్స్‌బేకాలనీ మీదుగా సముద్రంలోకి చేరుతుంది. ఈ గెడ్డపై కాంక్రీట్ పలకలు వేసి షెడ్డు నిర్మించేశారు. నిబంధనల మేరకు గెడ్డ పక్కన నిర్మాణాలు చేపట్టాలంటే పది అడుగుల స్థలం వదిలేయాలి. కానీ గెడ్డను తమ స్థలంలో కలిపేసి, బయటకు గేట్లు ఏర్పాటు చేశారు.

భవిష్యత్తులో గెడ్డలోని పూడికలు తొలగించాలంటే వారు అనుమతించి గేట్లు తీస్తేనే పారిశుధ్య సిబ్బంది లోపలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ మొత్తం కబ్జా బాగోతం వెనుక నేతల అండదండలున్నాయని, చర్యలు తీసుకోవడానికి జీవీఎంసీ అధికారులు వెనుకంజ వేయడానికి అదే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



గెడ్డను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

నిందితుడి అరెస్టు .. రిమాండుకు తరలింపు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):కెనడాలోని సూపర్‌మార్కెట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప గొల్లపాడు ప్రాంతానికి చెందిన దాలబోయిన శ్రీనివాస్ మల్కాపురంలోని బంధువుల ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడైన అంగ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. ఈ సందర్భంగా తాను కెనడాలో ఉద్యోగం చేసే వాడినని, అక్కడి సూపర్‌మార్కెట్ యజమాన్యంతో మంచి పరిచాయాలున్నాయని, మనవారు ఎవరైనా ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తానని,మంచి జీతం వస్తుందని నమ్మబలికాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు మరో పది మంది కలిసి రూ.11 లక్షలు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తరువాత అదిగో ఇదిగో అంటూ కొంతకాలం గడిపాడు. అతని ప్రవర్తన మీద అనుమానం రావడంతో బాధితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దాలబోయిన శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా, చేసిన తప్పును అంగీకరించాడు. దీంతో అతడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోర్టులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



జ్యోతి ఎర్రాజీకి చెక్కు అందిస్తున్న చైర్మన్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలిగ్రామపురం పోర్టు సీఐఎస్ఎఫ్ కాంప్లెక్సులో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయిపటేల్ చూపిన తెగువ, చొరవను ప్రశంసించారు. అనంతరం పోర్టు సీఐఎస్ఎఫ్‌యూనిట్, క్రీడా విభాగం నిర్వహించిన ఐక్యతా పరుగును ప్రారంభించారు. భారత్ నుంచి ఒలంపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించిన పోర్టు హైస్కూల్ పూర్వ విద్యార్థిని జ్యోతి ఎర్రాజీని సత్కరించి, రూ.5లక్షలు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయి, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి 25 ఏళ్ల జైలు

విశాఖపట్నం(లీగల్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. ముద్దాయి ఒక్కో బాలికకు రూ.లక్ష చొప్పున, ప్రభుత్వం రూ.3 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. అమరాపల్లి అరవింద్(25) పెందుర్తిలో నివసిస్తూ చిరువ్యాపారం చేసుకుంటున్నాడు. 13,15 సంవత్సరాల వయసున్న బాలికలను లోబరుచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలికల తల్లి 2019 నవంబరు 3న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో ముద్దాయికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఇంజనీరింగ్ కాలేజీకి 400 మంచాలు విరాళం

రూ.16 లక్షలతో సమకూర్చిన ఇద్దరు పూర్వవిద్యార్థులు



పూర్ణచంద్రరావును అభినందిస్తున్న వీసీ

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకొని ఉన్నతంగా ఎదిగిన టి.పూర్ణచంద్రరావు, ఎంఎస్సీ రావు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. తాము చదువుకునే సమయంలో తమకు ఆశ్రయం కల్పించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్ 6లో విద్యార్థులకు ఉపయుక్తంగా 400 మంచాలను తయారు చేయించి అందజేశారు. దాదాపు రూ.16 లక్షల పైగా ఖర్చు చేసి వీటిని సమకూర్చారు. తాము చదువుకున్న కళాశాలపై నేటికీ ప్రేమను చూపుతూ, నేటి తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా మౌలిక వసతులు సమకూర్చిన పూర్వ విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో పూర్ణచంద్రరావును సత్కరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని వీసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి పథకం అమలులో జీవీఎంసీకి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం అమలులో రాష్ట్రస్థాయిలో జీవీఎంసీకి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ అవార్డుని అందజేశారు. పీఎం స్వనిధిపథకంలో భాగంగా ప్రజలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. దీనికోసం జీవీఎంసీ పరిధిలో 20,697 దరఖాస్తులు రాగా, మూడుదశల్లో వాటిని పరిశీలించిన తర్వాత అర్హులైనవారికి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోనే ఉత్తమపనితీరు కనబరిచిన జీవీఎంసీకి అవార్డు అందజేశారు.

సోలార్ పవర్‌కు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ ప్రోత్సాహం

» విమ్స్, చంద్రంపాలెం పాఠశాలల్లో ఏర్పాటుకు

రూ.70 లక్షల విరాళం



కలెక్టర్‌కు విరాళం పత్రాలు అంది

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విమ్స్ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోలార్ పవర్ ఏర్పాటుకు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.70 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, ఆ మొత్తం విరాళంగా ఇస్తామని సంస్థ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, హెచ్ఆర్, అడ్మిన్‌హెడ్ డీఎస్ వర్మలు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను మంగళవారం కలిసి ప్రతిపాదించగా ఆయన స్వాగతించారు. గతంలో ఈ సంస్థ కేజీహెచ్, విక్టోరియా ఆస్పత్రి, రెండు పాఠశాలలు, వృద్ధాశ్రమానికి 300 కిలోవాట్ల సోలార్ పవర్‌ను సమకూర్చిన సంగతి తెలుసుకుని కలెక్టర్ అభినందించారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట బీసీ హాస్టల్ భవనాన్ని కూడా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు వారు కలెక్టర్‌కు వివరించారు.



బంక్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్

బాణసంచా విక్రయాలు ప్రారంభం

గోపాలపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక పెట్రోల్ బంక్ కూడలి వద్ద గోపాలపట్నం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయ దుకాణాల్లో మంగళవారం నుంచి విక్రయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ కూడలి వద్ద 31 స్టాళ్లను ఏర్పాటు చేశారు. దుకాణదారులు ఎవరైనా నిబంధనలను అతిక్రమించి అమ్మకాలు జరిపితే శాకాపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధింత అధికారులు హెచ్చరించారు.

బస్సులను పరిశుభ్రంగా ఉంచాలి

గాజువాక ఆర్టీసీ డీఎం ప్రవీణ



డిపో ఆవరణలో సిబ్బందికి సూచనలిస్తున్న ప్రవీణ

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): గాజువాక ఆర్టీసీ డిపోలో వాషింగ్, స్వీపింగ్ విభాగాల్లో డిపో మేనేజర్ వి.ప్రవీణ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఆమె మాట్లాడుతూ బస్సులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా బస్సులను శుభ్రపరచాలన్నారు. సిబ్బందికి సకాలంలో జీతాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మెకానికల్ ఫోర్‌మెన్ కేఎస్‌డీ ప్రసాద్, ఎస్‌డీఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

యారాడ మార్గంలో పొంచి ఉన్న ముప్పు



జారడానికి సిద్ధంగా ఉన్న కొండచరియలు

సింధియా, అక్టోబర్ 29 (ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతమైన యారాడ గ్రామానికి వెళ్లే మార్గంలో ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కొండచరియలు తడిసి జారిపడేలా ఉన్నాయి. సింధియా నుంచి జైఆంధ్రా కాలనీ మీదుగా యారాడ చేరుకునే మొదటి మలుపు ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగి ఒకపక్కకు ఒరిగిపోయాయి. నిత్యం అనేకమంది ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నందున ఎప్పుడు కొండచరియలు జారిపడతాయోనని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

స్టీల్‌ప్లాంటుకు ఆర్థిక సాయం చేయాలని

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి



బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గాజువాక, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంటుకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెన్నా శ్రీరామ్మూర్తిలు వినతిపత్రం అందజేశారు. మంగళవారం కేంద్ర మంత్రిని నగరంలో కలిసి పలు సమస్యలను వారు వివరించారు. ఉక్కు కర్మాగారంలో బ్లాస్ ఫర్నేస్‌ను ప్రారంభించడం శుభపరిణామని, ఇదే క్రమంలో ప్లాంటుకు పూర్తి సహకారాన్ని అందించాలని వేడుకున్నారు.



మల్కాపురంలో ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద బుకింగ్ కోసం క్యూలో వేచివున్న వినియోగదారులు... పక్కన హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఉచిత గ్యాస్ కోసం ఆరా తీస్తున్న దృశ్యం

ఉచిత గ్యాస్ సిలిండర్లకు మంచి స్పందన

పారిశ్రామిక ప్రాంతంలో గంట వ్యవధిలోనే ఆన్‌లైన్‌లో 400 బుకింగ్‌లు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు దీపావళి నుంచి ఉచిత సిలిండర్లు పంపిణీ చేసేందుకు గాను మంగళవారం బుకింగ్ సదుపాయం కల్పించడంతో తొలిరోజే మంచి స్పందన వచ్చింది. దీంతో పారిశ్రామిక ప్రాంతంలోని హెచ్‌పీ, ఇండేన్, భారత్ గ్యాస్ ఏజెన్సీల వద్ద గ్యాస్ వినియోగదారుల హడావుడి కనిపించింది. నిన్నటి వరకు రోజుకు రెండు నుంచి మూడు వందల మంది గ్యాస్ సిలెండర్లను బుక్ చేసుకోగా, మంగళవారం ఒక్కరోజే గంట వ్యవధిలో ఆన్‌లైన్‌లో సుమారు నాలుగు వందల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. అలాగే చాలామంది వినియోగదారులు ఆధార్, తెల్ల రేషన్ కార్డు, గ్యాస్ బుక్‌లతో ఆయా ఏజెన్సీల కార్యాలయాల వద్ద ఉదయం ఎనిమిది గంటల నుంచే బుకింగ్‌ల కోసం బారులుతీరారు. ఒక్కో గ్యాస్ ఏజెన్సీ పరిధిలో అర్హత గల గ్యాస్ వినియోగదారులు సుమారు మూడు వేల నుంచి ఐదారు వేల మంది ఉంటారని సంబంధిత అధికారుల అంచనా. తెల్ల రేషన్ కార్డు కలిగివుండి ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్ అనుసంధానమైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ గ్యాస్ సిలెండర్లు వస్తాయని ప్రచారం జరుగుతునప్పటికీ చాలామంది తమకు ఈ పథకం వర్తిస్తుందో లేదో తెలుసుకునేందుకు కూడా గ్యాస్ ఏజెన్సీల వద్దకు వచ్చి ఆరా తీస్తున్నారు. కాగా అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు వస్తాయని, బుక్ చేకున్నాక సిలిండర్ వచ్చాక నగదు చెల్లిస్తే ఆ తర్వాత రెండు రోజుల మళ్లీ ఆ మొత్తం సదరు వినియోగదారుని బ్యాంక్ అకౌంట్ జమ అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

ఎమ్మెల్యేలతో సమావేశమైన మంత్రి కొల్లు రవీంద్ర



మంత్రి కొల్లు రవీంద్రను సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న గణబాబు

గోపాలపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగర పర్యటనలో ఉన్న రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం గోపాలపట్నంలోని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ నగర నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతం, కూటమి నాయకుల మధ్య సమన్వయం, తదితర అంశాలపై నాయకులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎంపీ దివంగత పెతకంశెట్టి అప్పలనర్సింహం విగ్రహానికి కొల్లు రవీంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. కాగా కొల్లు రవీంద్రకు దుశ్శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి గణబాబు సత్కరించారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు ,పంచకర్ల రమేశ్‌బాబు, వంశీకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే గండి బాబ్జీ, నాయకులు సీతంరాజు సుధాకర్, దాడి రత్నాకర్, తదితరులు ఉన్నారు.

క్యూబాపై అమెరికా ఆంక్షలను ఎత్తివేయాలి

సీఐటీయు నాయకుల డిమాండ్



శ్రీహరిపురం మెయిన్ రోడ్డులో నిరసన తెలుపుతున్న నాయకులు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): క్యూబాపై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మల్కాపురం జోన్ నాయకుల ఆధ్వర్యంలో శ్రీహరిపురం మెయిన్ రోడ్డులో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జోన్ అధ్యక్షుడు కె.పెంటారావు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, క్యూబా ప్రజలకు అందరూ అండగా ఉండాలని కోరారు. క్యూబాకు మందులు, ఆహార పదార్థాలు, పెట్రోల్ వంటివి విదేశాల నుంచి అందకుండా అమెరికా ఆంక్షలు పెట్టడం అన్యాయమన్నారు. కరోనా సమయంలో ప్రపంచ దేశాలకు మంచి వైద్యులను అందించిన దేశం క్యూబా అని, అటువంటి దేశంపై అమెరికా మూర్ఖత్వంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, నాయకులు కె.నూకరాజు జానీ, పి.పైడిరాజు, కె.రమణ, డి.రాము, సూరిబాబు, బి.రాంబాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



సింహాచలం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న పనులు

చురుగ్గా సింహాచలం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు

గోపాలపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సింహాచలం రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా సింహాచలం రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు సుమారు రూ.19 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు స్టేషన్ లోపల, బయట అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఇందులో భాగంగా ప్రస్తుత స్టేషన్ బయట ఆధునిక వసతులు,ప్రత్యేక హంగులతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భవన నిర్మాణాన్ని చేపట్టడుతున్నారు. ఈ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ భవన నిర్మాణం పూర్తయ్యాక ప్లాట్‌ఫారమ్ నిర్మాణం, ఫుట్ఓవర్ వంతెన నిర్మాణం,ప్రాంగణ ఆధునీకరణ పనులను చేపట్టనున్నారు.

వీఎంఆర్‌డీఏలో ప్రధాన పోస్టులు ఖాళీ

మొన్న సెక్రటరీ, నేడు ఎస్టేట్ అధికారి

భర్తీ చేయని ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో కీలక అధికారుల పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదు. నెల రోజుల క్రితం ఇక్కడ సెక్రటరీగా పనిచేస్తున్న కీర్తి దాట్లను విజయనగరం ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జాయింట్ కమిషనర్ రమేశ్‌కు అదనపు బాధ్యతలుగా ఇచ్చారు. సెక్రటరీ పోస్టు కీలకం. రోజువారీ పరిపాలన, అద్దెల వసూళ్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాల కేటాయింపు, పార్కులు, మ్యూజియాల నుంచి రెవెన్యూ వ్యవహారాలు, సిబ్బంది హాజరు, స్థిరాస్తుల వేలానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. అవన్నీ ఇపుడు జాయింట్ కమిషనరే చూసుకుంటున్నారు. తాజాగా మంగళవారం జరిగిన బదిలీల్లో ఎస్టేట్ అధికారిగా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని మంగళగిరిలో సీసీఎల్ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీచేశారు. ఇక్కడికి సెక్రటరీగా వస్తారని ప్రచారం జరిగిన వసంతరాయుడిని మరోచోటుకు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో సెక్రటరీ, ఎస్టేట్ అధికారి పోస్టులు రెండూ ఖాళీ. సంస్థను గాడిలో పెట్టి, సక్రమంగా నడిచేలా చర్యలు చేపడుతున్న కమిషనర్ విశ్వనాథన్‌కు రెండు కీలకమైన పోస్టులు ఖాళీ కావడం కొంత ఇబ్బందికరం అవుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. అనేక భూములను వేలానికి పెట్టిన తరుణంలో ప్రభుత్వం త్వరగా ఆ రెండు పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ పూర్వ ఆర్ఎంపై విచారణ

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజనల్ మనేజర్‌గా పనిచేసిన అంధవరపు అప్పలరాజుపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణకు వీఎంఆర్డీఏ ఎస్టేట్ అఫీసర్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డిని విచారణాధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పలరాజు ఆర్ఎంగా పనిచేసిన కాలంలో ఉద్యోగులను అకారణంగా వేధించారని, ఏకపక్ష నిర్ణయాలతో రీజియన్ నష్టం కలిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీఎస్ఆర్ కృష్ణ ఫిర్యాదు చేశారు. వచ్చేనెల నాలుగున విచారణ చేపట్టనున్నామని, జీఎస్ఆర్ కృష్ణను హాజరు కావాలని నోటీసు జారీ చేశారు. ఆరోపణలపై ఆధారాలను తీసుకురావాలని కోరారు. కాగా అప్పలరాజు ఉద్యోగోన్నతితో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

బాధితుడికి ఎంపీ పురందేశ్వరి పరామర్శ



నవీన్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ట్రైన్ నుంచి జారిపడి తీవ్రగాయాలతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్‌కుమార్ గురువారం ట్రైన్‌లో నుంచి జారిపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయి. అతడికి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవీన్‌కుమార్ తండ్రి విశాఖపట్నం ఆరిలోవలో సీనియర్ బీజేపీ నాయకుడు. విషయం తెలుసుకున్న పురందేశ్వరి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్

» జీసీసీ ఎండీ కల్పనాకుమారి



మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి, జీకేవీధి మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2,258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించిందని గిరిజన సహకార సంస (జీసీసీ) ఉపాధ్యక్షురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో కాఫీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పాడేరు ఏజెన్సీలోని ఇతర మండలాలకు విస్తరించే అంశంపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను ఏజెన్సీ ప్రాంతంల పాడేరు, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు కాఫీ తోటలకు వర్తింపజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ తోటల సేంద్రియ ధ్రువీకరణను ఇతర మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలో 500 మంది రైతులు పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు క్వాలిటీ మేనేజర్ జి.యుగంధర్, అపెడ అసిస్టెంట్ జీఎం ఆర్.పి.నాయుడు, పాడేరు కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రమేశ్, వెంకటేశ్వరరావు, సునీల్‌బాబు, బిరుల్‌పాండా, సత్యనారాయణ, అలివేణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ ధ్యేయం

» గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర

» పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ



సమస్య వింటున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలకంగా నిర్వహించాలని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు పితానిదిబ్బ సర్వే నంబరు 1050లో రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని పలువురు కోరారు. భీమిలి మంగమారిపేట ఉప్పాడలో మినీ జెట్టీ నిర్మించాలని, నెట్ కేంద్రం, ఐస్‌ప్లాంట్, చేపల వేలం గది నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో మద్యం దుకాణం కేటాయించవద్దని నివాసితుల సంఘ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. విశాఖలో మూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని పలువురు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వి.రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, దాడి రత్నాకర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 7న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

» ముఖ్య అతిథిగా ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్

» హాజరుకానున్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం-2024 డిసెంబరు ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ (ఏఏఏ) చైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు తెలిపారు. మంగళవారం ఏయూ అలుమ్నీ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్అండ్‌టి గ్రూపు చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ప్రత్యేక అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్‌వీ ఆదినారాయణ హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సుకు ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్టు తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో మూడు గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ జీఎంఆర్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఏయూను ఐఐటీల సరసన నిలపాలని ఇటీవల తనతో చెప్పారన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ అలూమ్ని అసోసియేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్ రాజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, ఆకుల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

విశాఖ డెయిరీ ఎదుట పాడి రైతుల ఆందోళన

» పాల సేకరణ ధర తగ్గింపుపై ఆగ్రహం



డెయిరీ ఎదుట ఆందోళన చేస్తున్న పాడి రైతులు

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆవు పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉత్తరాంధ్ర పరిధిలోని ఏడు జిల్లాల రైతులు విశాఖ డెయిరీ మెయిన్ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుమారు 400 మంది రైతులు నినాదాలు చేయడంతో పాటు గేటు ఎదుట మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఒకవైపు అన్ని రకాల సరకుల ధరలు పెరుగుతుంటే పాల సేకరణ ధరలు పెంచాల్సిన డెయిరీ యాజమాన్యం దానికి వ్యతిరేకంగా ఆవు పాల సేకరణ ధరను లీటరుకు మూడు రూపాయల మేర తగ్గించడం దారుణమన్నారు. పాల విక్రయ ధరను తగ్గించకుండా, సేకరణ ధరను తగ్గించి సుమారు మూడు లక్షల మంది రైతులకు తీవ్ర నష్టం కలిగేలా చేయడం సిగ్గుచేటన్నారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ సహకార చట్టంలో వున్న విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి తెచ్చిన ఆడారి కుటుంబం డెయిరీని తమ సొంత జాగీరులా మార్చుకొని రైతులకు, కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయడంతో పాటు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పైగా డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. తక్షణమే పాల సేకరణ ధరను లీటరుకు పది రూపాయలు పెంచడంతో పాటు రైతులకు పశు దాణా, రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడి రైతులతో కలిసి డెయిరీ జీఎం ఏవీఆర్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.సూర్యనారాయణ, బుద్దరాజు రాంబాబు, ఎం.అప్పలరాజు, నాయనబాబు, బ్రహ్మాజీ, ఎ.లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నిరసనకు జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

వ్యవసాయాధికారి కుటుంబానికి సహచర ఉద్యోగులు అండ

అనాథలైన కుమార్తెలకు రూ.30 లక్షలు ఆర్థిక సాయం

స్పెషల్ సీఎస్ చేతుల మీదుగా చెక్కు అందజేత



ఉమామహేశ్వరరావు కుమార్తెలకు చెక్కును అందిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంఘం ప్రతినిధులు

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్యజ్యోతి): విజయనగరంలో మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోపాడ ఉమామహేశ్వరరావు కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.ప్రవీణ్ ఇచ్చిన పిలుపు మేరకు రూ.30 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు దివంగత ఉమామహేశ్వరావు కుమార్తెలు కార్తీక, వైశాలీలకు చెక్కు రూపంలో అందజేశారు. ఉమామహేశ్వరరావు సొంతూరు విజయనగరం జిల్లా ఎస్.కోట. ఆయన భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతను చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. పెద్దమ్మాయి ఇంటర్, చిన్నమ్మాయి పదో తరగతి చదువుతు న్నారు. కార్యక్రమంలో ఏపీఏవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయప్రసాద్, సంఘం నేతలు పోతల సత్యనారాయయణ, మాణిక్యాంబిక, టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలు విస్తృతం చేయాలి: కలెక్టర్

సీతంపేట, అక్టోబరు 29: (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేస్తూ, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. రామాటాకీస్ జంక్షన్ సమీపంలో ప్రాంతీయ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఎదురుగా గల అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం విశాఖపట్నం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనంతో పని చేయాలని స్పష్టంచేశారు. ధ్రువీకరణ ప్రతాల జారీ, ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభ రీతిలో సేవలను అందించాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, మోహన్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్, స్థానిక తహసీల్దార్, డీటీలు, ఆర్ఐలు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తుల చెరలో రహదారి, గెడ్డ

» ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం

» చోద్యం చూస్తున్న జీవీఎంసీ అధికారులు



గెడ్డను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు

మద్దిలపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):

జీవీఎంసీ 22వ వార్డు మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డను కొంతమంది కబ్జాచేశారు. వెనుక భాగంలో రోడ్డు, ముందు భాగంలో గెడ్డను తమ స్థలంలో కలిపేసి మరీ దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. రూ.కోట్ల విలువైన స్థల ఆక్రమణలకు గురైనా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా స్పందన కనిపించడం లేదు. ఈ వ్యవహారంలో కొంతమంది నేతలు చక్రం తిప్పుతున్నట్టు సమాచారం.

మద్దిలపాలెం జాతీయరహదారి, పిఠాపురంకాలనీ మధ్య సర్వే నంబరు 1/1లో ఇద్దరు వ్యక్తులకు కొంత స్థలం ఉంది. ఈ స్థలానికి పశ్చిమ దిశలో పిఠాపురం కాలనీ వుడా లేఅవుట్ (ఎల్‌పి నంబరు 40/91)లో నలభై అడుగుల రోడ్డు, తూర్పులో మద్దిలపాలెం జాతీయరహదారికి ఆనుకుని ఉన్న గెడ్డ సరిహద్దులు. ఇటీవల స్థలం చదును చేసే పనుల్లో భాగంగా సదరు యజమానులు లేఅవుట్ రోడ్డును, గెడ్డను తమ స్థలంలో కలిపేశారు. దీంతో స్థానికులు రోడ్డు కబ్జా చేశారని జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ అధికారులు కనీసం పట్టించుకోలేదు. కానీ వీఎంఆర్‌డీఏ కమిషనర్ స్పందించి, సర్వే చేయించారు. లేఅవుట్ రోడ్డు ఆక్రమణకు గురయిందని, తొలగించాలని జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. దీంతో జీవీఎంసీ కమిషనర్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆక్రమణలు తొలగించే బాధ్యతలు అప్పగించారు. అయితే వారు ఆక్రమిత రోడ్డు పరిశీలించి సర్వేచేయాలని సర్వేయర్‌కు సూచించారు. సర్వే అనంతరం రోడ్డు ఆక్రమణకు గురయిందని నివేదికను అందించారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో న్యాయవాది కొంగరాపు గణపతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన ఆర్జీ పరిష్కరించాలని జీవీఎంసీకి పంపించారు. ఈ నేపథ్యంలో టౌన్‌ప్లానింగ్ సీసీపీ స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు ఆక్రమించినట్టు గుర్తించినప్పటికీ చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. రోడ్డు ఆక్రమించిన యజమానులు స్థలం ముందున్న గెడ్డను కూడా కబ్జా చేశారు. ప్రస్తుతం చేపడుతున్న పనులతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. మద్దిలపాలెం జాతీయరహదారి పైనుంచి వచ్చే మురుగునీరు, వర్షం నీరు ఈ గెడ్డ గుండా పీతలవానిపాలెం, లాసన్స్‌బేకాలనీ మీదుగా సముద్రంలోకి చేరుతుంది. ఈ గెడ్డపై కాంక్రీట్ పలకలు వేసి షెడ్డు నిర్మించేశారు. నిబంధనల మేరకు గెడ్డ పక్కన నిర్మాణాలు చేపట్టాలంటే పది అడుగుల స్థలం వదిలేయాలి. కానీ గెడ్డను తమ స్థలంలో కలిపేసి, బయటకు గేట్లు ఏర్పాటు చేశారు.

భవిష్యత్తులో గెడ్డలోని పూడికలు తొలగించాలంటే వారు అనుమతించి గేట్లు తీస్తేనే పారిశుధ్య సిబ్బంది లోపలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ మొత్తం కబ్జా బాగోతం వెనుక నేతల అండదండలున్నాయని, చర్యలు తీసుకోవడానికి జీవీఎంసీ అధికారులు వెనుకంజ వేయడానికి అదే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

నిందితుడి అరెస్టు .. రిమాండుకు తరలింపు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):కెనడాలోని సూపర్‌మార్కెట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప గొల్లపాడు ప్రాంతానికి చెందిన దాలబోయిన శ్రీనివాస్ మల్కాపురంలోని బంధువుల ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడైన అంగ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. ఈ సందర్భంగా తాను కెనడాలో ఉద్యోగం చేసే వాడినని, అక్కడి సూపర్‌మార్కెట్ యజమాన్యంతో మంచి పరిచాయాలున్నాయని, మనవారు ఎవరైనా ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తానని,మంచి జీతం వస్తుందని నమ్మబలికాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు మరో పది మంది కలిసి రూ.11 లక్షలు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తరువాత అదిగో ఇదిగో అంటూ కొంతకాలం గడిపాడు. అతని ప్రవర్తన మీద అనుమానం రావడంతో బాధితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దాలబోయిన శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా, చేసిన తప్పును అంగీకరించాడు. దీంతో అతడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోర్టులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



జ్యోతి ఎర్రాజీకి చెక్కు అందిస్తున్న చైర్మన్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలిగ్రామపురం పోర్టు సీఐఎస్ఎఫ్ కాంప్లెక్సులో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చెర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయిపటేల్ చూపిన తెగువ, చొరవను ప్రశంసించారు. అనంతరం పోర్టు సీఐఎస్ఎఫ్‌యూనిట్, క్రీడా విభాగం నిర్వహించిన ఐక్యతా పరుగును ప్రారంభించారు. భారత్ నుంచి ఒలంపిక్స్‌కు ప్రాతినిథ్యం వహించిన పోర్టు హైస్కూల్ పూర్వ విద్యార్థిని జ్యోతి ఎర్రాజీని సత్కరించి, రూ.5లక్షలు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయి, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి 25 ఏళ్ల జైలు

విశాఖపట్నం(లీగల్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. ముద్దాయి ఒక్కో బాలికకు రూ.లక్ష చొప్పున, ప్రభుత్వం రూ.3 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. అమరాపల్లి అరవింద్(25) పెందుర్తిలో నివసిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటున్నాడు. 13,15 సంవత్సరాల వయసున్న బాలికలను లోబరుచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలికల తల్లి 2019 నవంబరు 3న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో ముద్దాయికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఇంజనీరింగ్ కాలేజీకి 400 మంచాలు విరాళం

రూ.16 లక్షలతో సమకూర్చిన ఇద్దరు పూర్వవిద్యార్థులు



పూర్ణచంద్రరావును అభినందిస్తున్న వీసీ

వెంకోజీపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకొని ఉన్నతంగా ఎదిగిన టి.పూర్ణ చంద్రరావు, ఎంఎస్సీ రావు కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. తాము చదువుకునే సమయంలో తమకు ఆశ్రయం కల్పించిన ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ బ్లాక్ 6లో విద్యార్థులకు ఉపయుక్తంగా 400 మంచాలను తయారు చేయించి అందజేశారు. దాదాపు రూ.16 లక్షల పైగా ఖర్చు చేసి వీటిని సమకూర్చారు. తాము చదువుకున్న కళాశాలపై నేటికీ ప్రేమను చూపుతూ, నేటి తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే విధంగా మౌలిక వసతులు సమకూర్చిన పూర్వ విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో పూర్ణచంద్రరావును సత్కరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని వీసీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి పథకం అమలులో జీవీఎంసీకి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం అమలులో రాష్ట్రస్థాయిలో జీవీఎంసీకి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ అవార్డుని అందజేశారు. పీఎం స్వనిధిపథకంలో భాగంగా ప్రజలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. దీనికోసం జీవీఎంసీ పరిధిలో 20,697 దరఖాస్తులు రాగా, మూడుదశల్లో వాటిని పరిశీలించిన తర్వాత అర్హులైనవారికి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోనే ఉత్తమపనితీరు కనబరిచిన జీవీఎంసీకి అవార్డు అందజేశారు.

సోలార్ పవర్‌కు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ ప్రోత్సాహం

» విమ్స్, చంద్రంపాలెం పాఠశాలల్లో ఏర్పాటుకు

రూ.70 లక్షల విరాళం



కలెక్టర్‌కు విరాళం పత్రాలు అంది

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విమ్స్, చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోలార్ పవర్ ఏర్పాటుకు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.70 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, ఆ మొత్తం విరాళంగా ఇస్తామని సంస్థ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాథ్, హెచ్‌ఆర్, అడ్మిన్‌హెడ్ డీఎస్ వర్మలు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను మంగళవారం కలిసి ప్రతిపాదించగా ఆయన స్వాగతించారు. గతంలో ఈ సంస్థ కేజీహెచ్, విక్టోరియా ఆస్పత్రి, రెండు పాఠశాలలు, వృద్ధాశ్రమానికి 300 కిలోవాట్ల సోలార్ పవర్‌ను సమకూర్చిన సంగతి తెలుసుకుని కలెక్టర్ అభినందించారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట బీసీ హాస్టల్ భవనాన్ని కూడా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు వారు కలెక్టర్‌కు వివరించారు.

తాగునీటి కోసం ప్రజల ఎదురుచూపులు

రోజుకొక సమయానికి ఇస్తున్నారని ఆవేదన

పెదగంట్యాడ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 65వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలకు కొళాయిల ద్వారా నీటిని ఎప్పుడు విడుదల చేస్తారో తెలియక నిరీక్షించాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ కొళాయిల నుంచి వేళాపాళా లేకుండా నీటిని విడుదల చేస్తుండడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోతున్నారు. రోజు విడిచి రోజు నీటిని ఇస్తున్నా.. సమయపాలన లేకుండా కొళాయిలు ఇస్తుండడంతో ఎప్పుడు నీరు వస్తుందా అని ఎదురు చూడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఏదైనా పనిమీద బయటకు వెళ్లినప్పుడు కొళాయిలు వస్తే తాము మళ్లీ రెండు రోజుల పాటు నీటి కోసం నానాపాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు.

ఒకరోజు ఉదయం పది గంటలకు ఇస్తే, మరో రోజు కొళాయిల ద్వారా నీటిని మధ్యాహ్నం ఒంటిగంటకు, ఇంకో రోజు సాయంత్రం ఐదు గంటలకు.. ఒక్కోసారైతే రాత్రి తొమ్మిది గంటల సమయంలో కొళాయిల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా సమయపాలన లేకుండా నీటి సరఫరా చేస్తుండడం వల్ల రోజంతా ఎప్పుడు ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంటుందని పేర్కొంటున్నారు. దీంతో ఎంత ముఖ్యమైన పని ఉన్నా ఇంట్లో ఎవరో ఒకరిని ఉంచి మిగతా వాళ్లం వెళ్లాల్సి వస్తుందని పలువురు మహిళలు ఆవేదన చెందుతున్నారు. అశోక్‌నగర్, కొత్త దిబ్బపాలెం, గిరిజా కాలనీల్లో ఈ పరిస్థితి మరీ అధికంగా ఉంది. గిరిజా కాలనీలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదురుగా కొండవాలు ప్రాంతంలో ఉన్న రిజర్వాయర్ నుంచి ఆయా కాలనీలకు నీటి సరఫరా జరుగుతుంది. ఇక్కడి పంప్ హౌస్ ఆపరేటర్, నీటి సరఫరా విభాగం సిబ్బంది కొళాయిల ద్వారా నీటిని విడుదల చేసేందుకు టైమ్ షెడ్యూల్‌ను పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులు కూడా స్పందించడం లేదు. అందువల్ల ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

పెదగంట్యాడ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటులో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మిక యూనియన్ (ఇంటక్) అధ్యక్షుడు కురందాసు వంశీకృష్ణ ఉక్కు యాజమాన్యాన్ని కోరారు. మూడు నెలలుగా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారంతా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపావళి పండగను దృష్టిలో పెటుకునైనా వారికి వేతనాలు చెల్లించాలన్నారు.

గర్భిణులకు అందిస్తున్న సేవలపై ఆరా

కూర్మన్నపాలెం,అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి ఆస్పత్రిలో మంగళవారం గర్భిణులకు అందుతున్న సేవల గురించి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆరా తీశారు. గర్భిణులు, చిన్నారులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో బాబీ, ఏఎన్ఎం వరలక్ష్మి, సుజాత, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుకు ఆర్థిక సాయం చేయాలని కేంద్ర మంత్రికి వినతి

గాజువాక, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్‌ప్లాంటుకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ కేంద్రమంత్రి బండి సంజయ్‌కు భారతీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెన్నా శ్రీరామ్మూర్తిలు వినతిపత్రం అందజేశారు. మంగళవారం కేంద్ర మంత్రిని నగరంలో కలిసి పలు సమస్యలను వారు వివరించారు. ఉక్కు కర్మాగారంలో బ్లాస్ ఫర్నేస్‌ను ప్రారంభించడం శుభ పరిణామని, ఇదే క్రమంలో ప్లాంటుకు పూర్తి సహకారాన్ని అందించాలని వేడుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంటుకు అన్ని విధాలా సహకారాన్ని అందిస్తుం దని బండి సంజక్ తెలిపినట్టు వారు పేర్కొన్నారు.


బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బాణసంచా విక్రయాలను ప్రారంభించిన 'పల్లా'

గాజువాక, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి ఆదర్శ మైదానంలో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయాలను మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ దీపావళి పండగను ఆనందంగా జరుపుకోవాలని, కొనుగోలుదారులకు నాణ్యమైన బాణసంచా సామగ్రిని లాభాపేక్ష లేకుండా వ్యాపారులు విక్రయించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, నాయకులు బలగ బాలునాయుడు, గోమాడ వాసు, తదితరులు పాల్గొన్నారు.


మహిళకు బాణసంచా బాక్స్ అందజేస్తున్న పల్లా శ్రీనివాసరావు

అవయవ దానంతో ముగ్గురికి ప్రాణదానం

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తాను మరణిస్తూ మరో ముగ్గురికి ప్రాణదానం చేశారాయన. షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి వైద్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరవాడకు చెందిన పైలా ఎరుకునాయుడు (57) ఈ నెల 27న ఇంటి వద్ద ఒక్కసారిగా స్పృహ కోల్పోయి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఎరుకునాయుడు బ్రెయిన్‌లో తీవ్ర రక్తస్రావం జరగడం వల్ల స్పృహ కోల్పోయినట్టు గుర్తించిన వైద్యులు.. రెండు రోజుల పాటు చికిత్స అందించినా ఫలితం లేకుండా పోవడంతో ఎరుకునాయుడు మంగళవారం బ్రెయిన్ డెడ్ అయ్యారు. జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అవయవ దానం పట్ల కిమ్స్ వైద్య బృందం అవగాహన కల్పించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన అంత విషాదంలోనూ ఎరుకునాయుడు కుటుంబ సభ్యులు అవయవ దానానికి అంగీకరించారు. దీంతో ఆయన కిడ్నీలు, లివర్‌ను సేకరించి వాటిని జీవన్‌ధాన్ ద్వారా అవసరమైన ఆస్పత్రులకు తరలించి ముగ్గురికి ప్రాణ దానం చేశారు.


ఎరుకునాయుడు (ఫైల్)

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: బొండా జగన్

కూర్మన్నపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 87వ వార్డు వడ్లపూడిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.ఐదు లక్షల వరకు బీమా సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎస్ విజయరామరాజు, వర్రె రాంబాబు, డీవీ అప్పారావు, సత్తిబాబు, సూరిశెట్టి పెంటారావు,బలిరెడ్డి నాగేశ్వరరావు,ప్రగడ దానయ్య,కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న బొండా జగన్

సభ్యత్వ నమోదులో సాంకేతిక సమస్యను పరిష్కారించాలని 'పల్లా'కు వినతి

అగనంపూడి: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలపై పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మంగళవారం స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఆయనకు తెలియజేశారు. ఓటరు కార్డులో ఉన్న పేరు సభ్యత్వంలో రావడం లేదని, కార్యకర్తలు పేర్లు తప్పులుతడకలుగా నమోదువుతున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో ఇన్సూరెన్స్ క్లయిమ్ చేసేటప్పుడు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. పల్లా శ్రీనివాసరావును కలిసిన వారిలో స్థానిక నాయకులు బండారు చందూ రమేశ్, బి.సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

గాజువాక, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 72వ వార్డు పరిధి వంద అడుగుల రోడ్డులో 1.99 కోట్లతో చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులను మంగళవారం కార్పొరేటర్ ఏజే స్టాలిన్ పరిశీలించారు. రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాక హెచ్చరిక బోర్డులు, పెయింటింగ్స్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ సూరి అప్పారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


పనులకు పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్టాలిన్

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): హరిజన జగ్గయ్యపాలెంలో ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పలువురు భక్తులు వరి దుబ్బును మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ఉత్సవ వేదికపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ దేవత భూలోకమాంబ అమ్మవారి పండగను వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పసుపు కుంకుమలతో పాటు మొక్కులు చెల్లించి పూజలు జరిపారు. కార్యక్రమంలో కాలనీ నాయకులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

విజిలెన్స్ అవగాహన ర్యాలీ

ఉక్కుటౌన్‌షిప్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అందరూ నీతి, నిజాయితీతో మెలుగుతూ ముందుకు సాగాలని స్టీల్‌ప్లాంట్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఎస్.కరుణరాజు అన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉక్కు టౌన్‌షిప్‌లో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణరాజు మాట్లాడుతూ అవినీతిని అరికట్టడంలో ప్రతిఒక్కరూ కీలక పాత్ర పోషించాలన్నారు. లంచం ఇవ్వడం ఎంత నేరమో, తీసుకోవడం కూడా అంతే తప్పు అని అన్నారు. సైన్స్, టెక్నాలజీ, విద్య, పరిశ్రమలు, పబ్లిక్ సర్వీసెస్, గవర్నెన్స్ రాజకీయ వంటి రంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. ఉక్కు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

క్యారమ్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలో మంగళవారం జరిగిన మూడు జిల్లాల స్కూల్ గేమ్స్ క్యారమ్స్ పోటీల్లో అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం ఎంఎల్ఎస్ కాంతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో అండర్-17 విభాగంలో కె.కోమలి, సీహెచ్ కుమారి, ఎం.ఈశ్వరి, అండర్-14 విభాగంలో పి.దీక్షిత, ఎ.హరిప్రియ, అక్షయ, పి.అవినాశ్‌లు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి, నవంబరులో ప్రకాశం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ ఇస్మాయిల్, తదితరులు అభినందించారు.

వీఎంఆర్‌డీఏలో ప్రధాన పోస్టులు ఖాళీ

మొన్న సెక్రటరీ, నేడు ఎస్టేట్ అధికారి

భర్తీ చేయని ప్రభుత్వం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)లో కీలక అధికారుల పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. ప్రభుత్వం వాటిని భర్తీ చేయడం లేదు. నెల రోజుల క్రితం ఇక్కడ సెక్రటరీగా పనిచేస్తున్న కీర్తి దాట్లను విజయనగరం ఆర్డీఓగా బదిలీ చేశారు. ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. జాయింట్ కమిషనర్ రమేశ్‌కు అదనపు బాధ్యతలుగా ఇచ్చారు. సెక్రటరీ పోస్టు కీలకం. రోజువారీ పరిపాలన, అద్దెల వసూళ్లు, వాణిజ్య సముదాయాల్లో దుకాణాల కేటాయింపు, పార్కులు, మ్యూజియాల నుంచి రెవెన్యూ వ్యవహారాలు, సిబ్బంది హాజరు, స్థిరాస్తుల వేలానికి సంబంధించిన కార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. అవన్నీ ఇపుడు జాయింట్ కమిషనరే చూసుకుంటున్నారు. తాజాగా మంగళవారం జరిగిన బదిలీల్లో ఎస్టేట్ అధికారిగా మూడేళ్ల నుంచి పనిచేస్తున్న లక్ష్మారెడ్డిని మంగళగిరిలో సీసీఎల్‌ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా బదిలీచేశారు. ఇక్కడికి సెక్రటరీగా వస్తారని ప్రచారం జరిగిన వసంతరాయుడిని మరోచోటుకు బదిలీ చేశారు. ప్రస్తుతం వీఎంఆర్‌డీఏలో సెక్రటరీ, ఎస్టేట్ అధికారి పోస్టులు రెండూ ఖాళీ. సంస్థను గాడిలో పెట్టి, సక్రమంగా నడిచేలా చర్యలు చేపడుతున్న కమిషనర్ విశ్వనాథన్‌కు రెండు కీలకమైన పోస్టులు ఖాళీ కావడం కొంత ఇబ్బందికరం అవుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. అనేక భూములను వేలానికి పెట్టిన తరుణంలో ప్రభుత్వం త్వరగా ఆ రెండు పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ పూర్వ ఆర్‌ఎంపై విచారణ

ద్వారకాబస్‌స్టేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్‌గా పనిచేసిన అంధవరపు అప్పలరాజుపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణకు వీఎంఆర్డీఏ ఎస్టేట్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మారెడ్డిని విచారణాధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పలరాజు ఆర్‌ఎంగా పనిచేసిన కాలంలో ఉద్యోగులను అకారణంగా వేధించారని, ఏకపక్ష నిర్ణయాలతో రీజియన్ నష్టం కలిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీఎస్ఆర్ కృష్ణ ఫిర్యాదు చేశారు. వచ్చేనెల నాలుగున విచారణ చేపట్టనున్నామని, జీఎస్ఆర్ కృష్ణను హాజరు కావాలని నోటీసు జారీ చేశారు. ఆరోపణలపై ఆధారాలను తీసుకురావాలని కోరారు. కాగా అప్పలరాజు ఉద్యోగోన్నతితో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా విజయవాడ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

బాధితుడికి ఎంపీ పురంధేశ్వరి పరామర్శ




నవీన్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ట్రైన్ నుంచి జారిపడి తీవ్రగాయాలతో రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్‌కుమార్ గురువారం ట్రైన్‌లో నుంచి జారిపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. కాళ్లు చేతులు చచ్చుపడిపోయాయి. అతడికి స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. నవీన్‌కుమార్ తండ్రి విశాఖపట్నం ఆరిలోవలో సీనియర్ బీజేపీ నాయకుడు. విషయం తెలుసుకున్న పురంధేశ్వరి ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్

» **జీసీసీ ఎండీ కల్పనాకుమారి**



మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనాకుమారి

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి, జీకేవీధి మండలాల్లో 2,600 మంది కాఫీ రైతులకు చెందిన 2,258.55 హెక్టార్లలో కాఫీ, మిరియాల పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించిందని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఉపాధ్యక్షురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. మంగళవారం గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాలయంలో కాఫీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను పాడేరు ఏజెన్సీలోని ఇతర మండలాలకు విస్తరించే అంశంపై ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియను ఏజెన్సీ ప్రాంతంల పాడేరు, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల, కొయ్యూరు కాఫీ తోటలకు వర్తింపజేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. పాడేరు ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ కాఫీ తోటల సేంద్రియ ధ్రువీకరణను ఇతర మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలో 500 మంది రైతులు పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు క్వాలిటీ మేనేజర్ జి.యుగంధర్, అపెడ అసిస్టెంట్ జీఎం ఆర్.పి.నాయుడు, పాడేరు కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఎస్.రమేశ్, వెంకటేశ్వరరావు, సునీల్‌బాబు, బిరుల్‌పాండా, సత్యనారాయణ, అలివేణి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ ధ్యేయం

» **గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర**

» **పార్టీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ**



సమస్య వింటున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, తదితరులు

మహారాణిపేట, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ మాత్రమేనని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి, ప్రజలకు అనుసంధానంగా ప్రభుత్వాన్ని నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారని, ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల కోసం ఆలోచించేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ప్రజల కోసమే అహర్నిశలు పనిచేస్తోందని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నదే టీడీపీ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని క్రియాశీలకంగా నిర్వహించాలని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డు పితానిదిబ్బ సర్వే నంబరు 1050లో రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేపట్టాలని పలువురు కోరారు. భీమిలి మంగమారిపేట ఉప్పాడలో మినీ జెట్టీ నిర్మించాలని, నెట్ కేంద్రం, ఐస్‌ప్లాంట్, చేపల వేలం గది నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. సీతమ్మధార టీపీటీ కాలనీలో మద్యం దుకాణం కేటాయించవద్దని నివాసితుల సంఘ సభ్యులు మంత్రికి వినతి పత్రం అందజేశారు. విశాఖలో మూతపడిన పాఠశాలలను తిరిగి తెరిపించాలని పలువురు కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వి.రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, దాడి రత్నాకర్, పొలమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 7న ఏయూ పూర్వ విద్యార్థుల సమావేశం

» **ముఖ్య అతిథిగా ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్**

» **హాజరుకానున్న మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్**



పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ (ఏఏఏ) ఛైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు, వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, అసోసియేషన్ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం-2024 డిసెంబరు ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ (ఏఏఏ) ఛైర్మన్ డాక్టర్ ఇ.శంకరరావు తెలిపారు. మంగళవారం ఏయూ అలుమ్ని అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సమావేశానికి ముఖ్య అతిథిగా ఎల్‌అండ్‌టి గ్రూపు ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, ప్రత్యేక అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్వీ ఆదినారాయణ హాజరుకానున్నారన్నారు. ఈ సదస్సుకు ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నట్టు తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలులో మూడు గంటల నుంచి సమావేశం జరుగుతుందన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభూషణరావు మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థుల వ్యవస్థాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ జీఎంఆర్ ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని నిరంతరం పనిచేస్తున్నారన్నారు. ఏయూను ఐఐటీల సరసన నిలపాలని ఇటీవల తనతో చెప్పారన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ అలూమ్ని అసోసియేషన్ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కె.కుమార్‌రాజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్.ధనుంజయరావు, రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.కిశోర్‌బాబు, డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, ఆకుల చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ ఎంవీఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షిక సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

విశాఖ డెయిరీ ఎదుట పాడి రైతుల ఆందోళన

» **పాల సేకరణ ధర తగ్గింపుపై ఆగ్రహం**



డెయిరీ ఎదుట ఆందోళన చేస్తున్న పాడి రైతులు

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆవు పాల సేకరణ ధరను తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం ఉత్తరాంధ్ర పరిధిలోని ఏడు జిల్లాల రైతులు విశాఖ డెయిరీ మెయిన్ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సుమారు 400 మంది రైతులు నినాదాలు చేయడంతో పాటు గేటు ఎదుట మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఒకవైపు అన్ని రకాల సరకుల ధరలు పెరుగుతుంటే పాల సేకరణ ధరలు పెంచాల్సిన డెయిరీ యాజమాన్యం దానికి వ్యతిరేకంగా ఆవు పాల సేకరణ ధరను లీటరుకు మూడు రూపాయల మేర తగ్గించడం దారుణమన్నారు. పాల విక్రయ ధరను తగ్గించకుండా, సేకరణ ధరను తగ్గించి సుమారు మూడు లక్షల మంది రైతులకు తీవ్ర నష్టం కలిగేలా చేయడం సిగ్గుచేటన్నారు. నిరసనలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లోకనాథం మాట్లాడుతూ సహకార చట్టంలో వున్న విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి తెచ్చిన ఆడారి కుటుంబం డెయిరీని తమ సొంత జాగీరులా మార్చుకొని రైతులకు, కార్మికులకు కనీస హక్కులు లేకుండా చేయడంతో పాటు పనికి తగిన వేతనాలు ఇవ్వడం లేదన్నారు. పైగా డెయిరీని నష్టాల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. తక్షణమే పాల సేకరణ ధరను లీటరుకు పది రూపాయలు పెంచడంతో పాటు రైతులకు పశు దాణా, రుణాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడి రైతులతో కలిసి డెయిరీ జీఎం ఏవీఆర్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. సమస్యను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె.సూర్యనారాయణ, బుద్ధరాజు రాంబాబు, ఎం.అప్పలరాజు, నాయనబాబు, బ్రహ్మజీ, ఎ.లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతుల నిరసనకు జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు.

వ్యవసాయాధికారి కుటుంబానికి సహచర ఉద్యోగులు అండ

అనాథలైన కుమార్తెలకు రూ.30 లక్షలు ఆర్థిక సాయం

స్పెషల్ సీఎస్ చేతుల మీదుగా చెక్కు అందజేత



ఉమామహేశ్వరరావు కుమార్తెలకు చెక్కును అందిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంఘం ప్రతినిధులు

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్యజ్యోతి): విజయనగరంలో మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మోపాడ ఉమామహేశ్వరరావు కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు అండగా నిలిచారు. రాష్ట్ర వ్యవసాయాధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి.ప్రవీణ్ ఇచ్చిన పిలుపు మేరకు రూ.30 లక్షలు సమకూర్చారు. ఈ మొత్తాన్ని విశాఖపట్నంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు దివంగత ఉమామహేశ్వరావు కుమార్తెలు కార్తీక, వైశాలీలకు చెక్కు రూపంలో అందజేశారు. ఉమామహేశ్వరరావు సొంతూరు విజయనగరం జిల్లా ఎస్.కోట. ఆయన భార్య మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతను చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలు అనాథలయ్యారు. పెద్దమ్మాయి ఇంటర్, చిన్నమ్మాయి పదో తరగతి చదువుతున్నారు. కార్యక్రమంలో ఏపీఏవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయప్రసాద్, సంఘం నేతలు పోతల సత్యనారాయయణ, మాణిక్యాంబిక, టి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలు విస్తృతం చేయాలి: కలెక్టర్

సీతంపేట, అక్టోబరు 29: (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సేవలను మరింత విస్తృతం చేస్తూ, అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సూచించారు. రామాటాకీస్ జంక్షన్ సమీపంలో ప్రాంతీయ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఎదురుగా గల అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం విశాఖపట్నం డివిజన్ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలందించాలని సూచించారు. కాలయాపన చేయకుండా నిర్ణీత సమయంలోగా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు జవాబుదారీతనంతో పని చేయాలని స్పష్టంచేశారు. ధ్రువీకరణ ప్రతాల జారీ, ప్రజా సమస్యలపై విచారణ, ఇతర ప్రక్రియల్లో పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు పెట్టకుండా సులభ రీతిలో సేవలను అందించాలన్నారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, మోహన్‌కుమార్, ఆర్డీవో పి.శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్, స్థానిక తహసీల్దార్, డీటీలు, ఆర్ఐలు, సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అవయవ దానంతో ముగ్గురికి ప్రాణదానం



ఎరుకునాయుడు (ఫైల్)

అక్కిరెడ్డిపాలెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తాను మరణిస్తూ మరో ముగ్గురికి ప్రాణదానం చేశారాయన. షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి వైద్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పరవాడకు చెందిన పైలా ఎరుకునాయుడు (57) ఈ నెల 27న ఇంటి వద్ద ఒక్కసారిగా స్పృహ కోల్పోయి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఎరుకునాయుడు బ్రెయిన్‌లో తీవ్ర రక్తస్రావం జరగడం వల్ల స్పృహ కోల్పోయినట్టు గుర్తించిన వైద్యులు.. రెండు రోజుల పాటు చికిత్స అందించినా ఫలితం లేకుండా పోవడంతో ఎరుకునాయుడు మంగళవారం బ్రెయిన్ డెడ్ అయ్యారు. జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అవయవ దానం పట్ల కిమ్స్ వైద్య బృందం అవగాహన కల్పించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన అంత విషాదంలోనూ ఎరుకునాయుడు కుటుంబ సభ్యులు అవయవ దానానికి అంగీకరించారు. దీంతో ఆయన కిడ్నీలు, లివర్‌ను సేకరించి వాటిని జీవన్‌ధాన్ ద్వారా అవసరమైన ఆస్పత్రులకు తరలించి ముగ్గురికి ప్రాణ దానం చేశారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

తహసీల్దార్ ఎస్వీ అంబేడ్కర్

పరవాడ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలను నిర్వహిస్తున్నదని తహసీల్దార్ ఎస్వీ అంబేడ్కర్ చెప్పారు. మండలంలోని భరణికం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యనైనా సభ దృష్టికి తీసుకువస్తే 15 రోజుల్లోగా పరిష్కరిస్తామన్నారు. సమస్యలకు సంబంధించిన అర్జీలను గ్రామసభలో అందజేయాలన్నారు. ఈ గ్రామసభలో 134 మంది అర్జీలు అందజేశారు. భరణికం రెవెన్యూ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలని చిప్పాడ రామారావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదిశెట్టి పూజ, డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌నాయుడు, ఇన్‌చార్జి ఆర్ఐ సురేష్, వీఆర్వో బి.శ్రీనివాసరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అర్జీదారుల సమక్షంలోనే సమస్యల పరిష్కారం



సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న చిన్నికృష్ణ

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అర్జీదారుల సమక్షంలోనే భూ సమస్యలు పరిష్కరిస్తామని రీ సర్వే తహసీల్దార్ బి.చిన్నికృష్ణ తెలిపారు. మండలంలోని అడ్డూరు సిరసపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరసపల్లిలో ఎక్కువ మంది డి.పట్టాలు కలిగి ఉన్నామని, రీ సర్వేలో ఎల్‌పీ నంబర్లు ఇవ్వలేదని అర్జీలు ఇచ్చారని, పరిశీలించి న్యాయం చేస్తామని చెప్పారు. గ్రామ కంఠం సమస్య ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని గ్రామస్థుల అర్జీ మేరకు న్యాయం చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులు పూర్తయిన 15 రోజుల్లో అర్జీలన్నీ పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వై.గణేష్, సర్వేయర్లు ఎల్.అప్పారావు, శ్రీనివాసరావు, సర్పంచ్ దాడి లావణ్య, గ్రామ పెద్ద దాడి కన్నంనాయుడు, రైతులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

సీఐ మల్లికార్జునరావు



పరవాడ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దీపావళి నేపథ్యంలో బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు తప్పనిసరిగా పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని పరవాడ సీఐ జి.మల్లికార్జునరావు సూచించారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచా విక్రయాలు జరిపితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేకుండా బాణసంచా నిల్వలు చేయరాదన్నారు. ఎక్కడైనా బాణసంచా నిల్వలు అక్రమంగా ఉంచితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనుమతులు తీసుకున్న వ్యాపారులు కూడా గ్రామానికి దూరంగా విక్రయాలు జరపాలని సూచించారు.

కెనడాలో ఉద్యోగాల పేరుతో మోసం

నిందితుడి అరెస్టు .. రిమాండుకు తరలింపు

మల్కాపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):కెనడాలోని సూపర్‌మార్కెట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి మోసం చేసిన కేసులో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సమీప గొల్లపాడు ప్రాంతానికి చెందిన దాలబోయిన శ్రీనివాస్ మల్కాపురంలోని బంధువుల ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడైన అంగ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. ఈ సందర్భంగా తాను కెనడాలో ఉద్యోగం చేసే వాడినని, అక్కడి సూపర్‌మార్కెట్ యజమాన్యంతో మంచి పరిచాయాలున్నాయని, మనవారు ఎవరైనా ఉంటే ఉద్యోగాలు ఇప్పిస్తానని,మంచి జీతం వస్తుందని నమ్మబలికాడు. దీంతో శ్రీనివాస్‌తో పాటు మరో పది మంది కలిసి రూ.11 లక్షలు చెల్లించారు. డబ్బులు చేతికి అందిన తరువాత అదిగో ఇదిగో అంటూ కొంతకాలం గడిపాడు. అతని ప్రవర్తన మీద అనుమానం రావడంతో బాధితులు మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు దాలబోయిన శ్రీనివాస్‌ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా, చేసిన తప్పును అంగీకరించాడు. దీంతో అతడిపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోర్టులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



జ్యోతి ఎర్రాజీకి చెక్కు అందిస్తున్న ఛైర్మన్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాలిగ్రామపురం పోర్టు సీఐఎస్ఎఫ్ కాంప్లెక్సులో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయిపటేల్ చూపిన తెగువ, చొరవను ప్రశంసించారు. అనంతరం పోర్టు సీఐఎస్ఎఫ్‌యూనిట్, క్రీడా విభాగం నిర్వహించిన ఐక్యతా పరుగును ప్రారంభించారు. భారత్ నుంచి ఒలంపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించిన పోర్టు హైస్కూల్ పూర్వ విద్యార్థిని జ్యోతి ఎర్రాజీని సత్కరించి, రూ.5లక్షలు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్‌కుమార్ దుబే, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయి, వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో ముద్దాయికి 25 ఏళ్ల జైలు

విశాఖపట్నం(లీగల్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది మంగళవారం తీర్పు చెప్పారు. ముద్దాయి ఒక్కో బాలికకు రూ.లక్ష చొప్పున, ప్రభుత్వం రూ.3 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాలిలా ఉన్నాయి. అమరాపల్లి అరవింద్(25) పెందుర్తిలో నివసిస్తూ చిరు వ్యాపారం చేసుకుంటున్నాడు. 13,15 సంవత్సరాల వయసున్న బాలికలను లోబరుచుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలికల తల్లి 2019 నవంబరు 3న పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువుకావడంతో ముద్దాయికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

పీఎం స్వనిధి పథకం అమలులో జీవీఎంసీకి అవార్డు



మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకం అమలులో రాష్ట్రస్థాయిలో జీవీఎంసీకి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు విజయవాడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌కు రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ అవార్డుని అందజేశారు. పీఎం స్వనిధిపథకంలో భాగంగా ప్రజలకు రుణాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. దీనికోసం జీవీఎంసీ పరిధిలో 20,697 దరఖాస్తులు రాగా, మూడుదశల్లో వాటిని పరిశీలించిన తర్వాత అర్హులైనవారికి రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోనే ఉత్తమపనితీరు కనబరిచిన జీవీఎంసీకి అవార్డు అందజేశారు.

సోలార్ పవర్‌కు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ ప్రోత్సాహం

» **విమ్స్, చంద్రంపాలెం పాఠశాలల్లో ఏర్పాటుకు**

రూ.70 లక్షల విరాళం



కలెక్టర్‌కు విరాళం పత్రాలు అందజేస్తున్న దృశ్యం

విశాఖపట్నం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విమ్స్, చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సోలార్ పవర్ ఏర్పాటుకు ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.70 లక్షలు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించగా, ఆ మొత్తం విరాళంగా ఇస్తామని సంస్థ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవీంద్రనాద్, హెచ్ఆర్, అడ్మిన్‌హెడ్ డీఎస్ వర్మలు కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను మంగళవారం కలిసి ప్రతిపాదించగా ఆయన స్వాగతించారు. గతంలో ఈ సంస్థ కేజీహెచ్, విక్టోరియా ఆస్పత్రి, రెండు పాఠశాలలు, వృద్ధాశ్రమానికి 300 కిలోవాట్ల సోలార్ పవర్‌ను సమకూర్చిన సంగతి తెలుసుకుని కలెక్టర్ అభినందించారు. పెదగంట్యాడ మండలం ఇస్లాంపేట బీసీ హాస్టల్ భవనాన్ని కూడా సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నట్టు వారు కలెక్టర్‌కు వివరించారు.

మత్స్యకారులకు ఉపాధి కల్పించాలి

పరవాడ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలోని మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బీజేపీ నాయకులు మోసా రామకృష్ణ, బండారు రామునాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం విశాఖపట్నంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మాసిటీ, ఎన్టీపీసీ కాలుష్యం కారణంగా మత్స్యకారుల జీవనోపాధి అగమ్యగోచరంగా తయారైందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది మత్స్యకారులు వలస వెళ్లిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బండారు కల్యాణ రాజశేఖర్, వెన్నెల నూకరాజు, రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కుమనిషి సర్దార్ పటేల్ సేవలు మరువరానివి

సబ్బవరం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఉక్కు మనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతికి చేసిన సేవలు మరువరానివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి పేర్కొన్నారు. కళాశాలలో మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కళాశాల నుంచి మూడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పటేల్ త్యాగం, కృషి పట్టుదల గుర్తు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శంకర్, డాక్టర్ ఏవీ నివేదిత, డాక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వేపగుంట రైతులకు న్యాయం చేయాలి

» వీఎంఆర్డీఏ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



కమిషనర్ విశ్వనాథన్‌తో మాట్లాడుతున్న పంచకర్ల

పెందుర్తి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వేపగుంటలోని నాలుగు దశాబ్దాలుగా రైతులకు, వుడాకు మధ్య న్యాయస్థానం వివాదంలో ఉన్న భూములపై స్పష్టత ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్‌ను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. మంగళవారం నగరంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఆయనను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వుడా సేకరించిన భూముల్లో నెలకున్న వివాదాన్ని పంచకర్ల వివరించారు. దీనివల్ల వాస్తవ హక్కుదారులైన రైతులు తమ భూ విక్రయాలు, కొనుగోళ్లు నిలిచిపోవడంతో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై శాఖాపరమైన విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలన్నారు. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

'ధరల పెరుగుదలపై పోరాటాలకు సిద్ధం కావాలి'

వేపగుంట అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు భారంగా మారిన నిత్యావసర సరకుల ధరలు, విద్యుత్ చార్జీలపై పోరాడేందుకు అందరూ సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు పిలుపునిచ్చారు. సీపీఎం గోపాలపట్నం జోన్ 9వ మహా సభలను నాయుడుతోట కృష్ణాద్రి కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల పేరిట పేదలపై రూ.16 వేల కోట్ల భారం పడనుందన్నారు. ఇప్పటికీ ఇసుక అందుబాటులో లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైందన్నారు. జిల్లా నాయకుడు బి.రంగారావు మాట్లాడుతూ సీపీఎం పోరాటాల ఫలితంగానే చెత్తపన్ను రద్దయిందన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి ఇటీవల మృతి చెందిన నేతలు సీతారామ్ ఏచూరి, జీఎం బాషా, పి.సత్యనారాయణ తదితరులకు నివాళులర్పించారు. సమావేశంలో పంచగ్రామాల భూ సమస్యను పరిష్కరించాలని, కొండవాలు ప్రాంతంలో పేదల నివాసాలకు మౌలిక వసతులు కల్పించాలని, అసంఘటిత కార్మికుల కోసం సమగ్ర చట్టం తేవాలని, స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపివేయాలని తీర్మానాలు చేశారు. గోపాలపట్నం జోన్ నూతన కమిటీని కూడా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బి.జగన్, బి.వెంకటరావు, కె.వెంకటలక్ష్మి, జి.శంకరరావు, తిరుపతిరావు, శంకరరావు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

GENERAL PUBLIC NOTICE CALLING FOR OBJECTIONS

General Public are hereby called upon that one of my client **BUGATHA DURGARAO NAIDU** (Aadhar No.747644311541) S/o Gaddaiah Naidu, resident of D.No.1-54, Vinayak Nagar, Near Timpany School, VUDA Colony, Gajuwaka, Visakhapatnam-26 intend to purchase the below mentioning property from **Smt. Kammella Anasuya Devi** W/o Kammella Bangarraju D/o late Indukuri Venkata Raju, resident of 65-5-345, Sriharipuram, Malkapuram, Visakhapatnam-111 for valuable sale consideration by entering in to agreement of sale and paid substantial advance amount in respect of schedule property in respect of her title deed devolved through her mother Smt. Indukuri Bangaramma W/o late Venkata Raju executed Regd. Will Deed No.86/2020, dated 10-8-2020 registered before SRO, Gajuwaka by cancelling earlier Regd. Will Deed No.80/2014 bequeathing her legitimate rights in favor of her daughter and seller, who in turn has acquired the title by means of Regd. Sale Deed No.3528/2005, dated 14-6-2005 from Dr. V.Surya Prabha in respect of 600.22 sq. yrds.and and out of which part of 300.11 sq. yrds. is intend to sell away and as such general public are hereby called upon for calling objections from general public including the banks, financial institutions, GVMC and VUDA area having any objections including court attachments, court litigations, mortgage, lien and charges in respect of purchase of schedule property by my client may kindly inform in writing to the undersigned within 7 Days from the date of this publication, failing which my clients will treat it as no objections from the public treating it as there were no objections or claims and provide loan facility to the above captioned borrower and subsequent objections cannot be look in to and it were not binding on my clients.

SCHEDULE

Visakhapatnam District, Gajuwaka Joint Sub-Registry, Kurmannapalem Village, a vacant site measuring in an extent of 300.11 Sq. Yrds. Or 250.930 Sq. Mtrs. being western part of 600.22 Sq. Yrds. covered by S.No.63/29, Patta No.256 situated in Kurmannapalem Village of Gajuwaka Mandal within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam and bounded by:- **EAST**: Remaining property of vendor K.Anasuya Devi - 71 feet, **SOUTH** : 10 feet width Road in between this property and property of Addepalli Appala Raju- 36 feet, **WEST**: Property belongs to Karri Pothunaidu-77, feet **NORTH**: Formula-1 Guarage being D.No.31-21-1/3/2 - 37 feet

M. PADMAKARA KUMAR, Advocate
Flat No.2, 1st Floor, D.No.50-77-19/4, Sri Krishna Plaza, Seethammapeta, Visakhapatnam-16, **Mobile Nos. 90596 61155, 98484 29703**

దీపావళికి మూలం నరకాసుర వధ

నేడు నరక చతుర్దశి



సింహాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): **దీపావళి అంటే దీపాల వరుస అని, దేదీప్య మానమైన వెలుగులతో అత్యంత సంతోషంగా జరుపుకునే పండుగ అని ప్రతీతి. దీనికి కారణం. చెడుపై మంచి విజయం సాధించడమే. దుష్టుడి కష్టాలనే చీకట్లను పారద్రోలి వెలుగులు నింపిన పండుగ దీపావళి. దీపావళి జరుపుకోవడానికి పురాణాల ప్రకారం నరకాసుర సంహారమే కారణం.**

దుష్ట సంహారార్థం శ్రీమహావిష్ణువు దశావతారాలను ధరించాడు. వాటిలో మూడోదైన వరాహావతారంలో విష్ణువుకు అతని దేవేరి భూదేవికి జన్మించిన కుమారుడే నరకాసురుడు. స్వతహాగా శివభక్తుడైన నరకాసురుడు తన ఆరాధ్యదైవం భోళాశంకరుడి కరుణకై కఠోర తపస్సును ఆచరించాడు. మెచ్చిన శచీపతి పత్యక్షమై 'తల్లి చేతిలో మినహా మరణం లేదని' వరాన్నిచ్చాడు. ఈశ్వర ప్రసాదిత వర గర్వంతో అహంకార పూరితుడై దేవతలను, మానవులను, ముల్లోకాలను కష్టాలకు గురి చేయసాగాడు. దీంతో దేవతలు శ్రీమహావిష్ణువునకు మొరపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో నరకాసురుని అంతానికి నిశ్చయించుకుని శ్రీకృష్ణుని అవతారంలో ఉన్న విష్ణువు యుద్ధాన్ని ప్రకటించి సత్యభామా సమేతంగా కదనరంగానికి వెళ్తాడు. ఆ సమయంలో స్త్రీతో యుద్ధానికి వచ్చిన కృష్ణుని చూసి నరకుడు హేళన చేస్తాడు. కృష్ణుని వెంట కదనరంగానికి వెళ్లి సత్యభామ నరకునికి జన్మనిచ్చిన భూదేవి. యుద్ధం చేసే సందర్భంలో నరకుని శరముల ధాటికి శ్రీకృష్ణుడు కొంతసేపు స్పృహ కోల్పోతాడు. ఆ సమయంలో యుద్ధాన్ని కొనసాగించాలని, భర్త కృష్ణునికి అండగా నిలవాలనే తలంపుతో సత్యభామ విల్లు అందుకుంటుంది. ఈ క్రమంలో తల్లి భూదేవి(సత్యభామ) చేతిలో నరకాసురుడు హతమవుతాడు. తక్షణం సురులు సత్యభామపై పులవాన కురిపించగా, ఆ సమాచారం ప్రజలకు చేరడంతో నరకుని వధించి బాధల నుంచి విముక్తులను చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆనందోత్సాహాలతో పండుగ జరుపున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటినీ దీపాలతో అలంకరించుకుని తమ ఆనందాన్ని ప్రకటించడంతో పాటు నరకాసురుని చీకటితో కలిగిన బాధలనే చీకట్లు తొలగిపోయాయని సంతోషిస్తారు. శ్రీకృష్ణ సత్యభామలను ఆహ్వానించి సత్కరించారు. అప్పటి నుంచి ఏటా నరకాసుడ్ని వధించిన ఆశ్వయుజ బహుళపక్ష చతుర్దశిని నరకాసుర వధగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నరకుడి బొమ్మను తయారుచేసి దానిలో బాణసంచా ఉంచి కాల్చడం ద్వారా వేడుకలు నిర్వహిస్తారు.

రేపు సాయంత్రం 6 గంటల వరకే అప్పన్న దర్శనం

సింహాచలం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): దీపావళి పురస్కరించుకుని ఈనెల 31న సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే భక్తులకు అప్పన్నస్వామి దర్శనం లభిస్తుందని ఈఓ వేంద్ర త్రినాథరావు ప్రకటించారు.

ఇద్దరు ఆలయ ఉద్యోగులు సస్పెన్షన్

సింహాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవాలయ ప్రసాదాల విభాగం నుంచి జీడిపప్పు డబ్బాను అక్రమంగా తరలిస్తున్న ఆరోపణపై ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఈవో వేంద్ర త్రినాథరావు ఆదేశాలు జారీచేశారు. లడ్డూ తయారీకి వినియోగించాల్సిన 15 కిలోల జీడిపప్పు డబ్బాను పిండిమిల్లులో దాచిపెట్టారు. ఇది గమనించిన సిబ్బంది వారిని పట్టుకున్నారు. దీనిపై ఈఓ రికార్డులను తనిఖీ చేసి ఆరోపణలు రుజువు కావడంతో జూనియర్ అసిస్టెంట్ పట్నాల చిన్న సూర్యనారాయణ, పిండిమిల్లు ఆపరేటర్ కాశీ పైడిరాజులను సస్పెండ్ చేశారు.

మిద్దెపై తోట!

ఉద్యానవనాన్ని తీర్చిదిద్దిన ఝాన్సీ


ఝాన్సీ సాగుచేస్తున్న మిద్దెతోట

(మధురవాడ-ఆంధ్రజ్యోతి)

పట్టుదల, దానికి తగ్గ కృషి, చేసే పనిలో మమేకమైతే అద్భుతాలు సృష్టించవచ్చునని నిరూపించారు మధురవాడ స్వతంత్రనగర్ కాలనీకి చెందిన బంగారు ఝాన్సీ. మొక్కల పెంపకంపై అమితాసక్తి ఉన్నప్పటికీ అందుకు తగ్గ స్థలం లేకపోవడంతో మిద్దెపై మిరాకిల్ సృష్టించారు. సాధారణ కూరగాయలతో పాటు, ఈ ప్రాంతానికి అంతగా అనువుకాని మొక్కలను చక్కగా సాకి మంచి దిగుబడులు సాధిస్తున్నారు. వీటితో పాటు పండ్లు, పూల మొక్కలతో తన ఇంటిని నందనవనంగా మార్చేశారు.

పూర్తిగా సేంద్రియ పద్ధతిలో సేద్యం

» 50 రకాల పండ్లు, పూల మొక్కల సాగు

మొక్కల పెంపకానికి అవసరమైన స్థలం అందుబాటులో లేకపోవడంతో మిద్దె తోటపై అవగాహన పెంచుకున్న ఝాన్సీ తమ ఇంటి డాబాపై సుమారు 540 చదరపు అడుగుల స్థలాన్ని కూరగాయలు, పూలమొక్కలు, పండ్ల మొక్కలు పెంచడానికి వీలుగా మార్చేశారు. కుండీలలోనే మొక్కలను నాటి, అద్భుతాలు సృష్టించారు. భర్త బంగారు అశోక్ సహాయంతో పూర్తి సేంద్రియ పద్ధతిలో ముందు పూల మొక్కలతో మొదలైన ప్రస్థానం ప్రస్తుతం కూరగాయలు, పండ్ల మొక్కలతో పాటు అనేక అరుదైన రకాల మొక్కల పెంపకానికి చేరుకుంది.


పనస

50 రకాల మొక్కలు..

ఝాన్సీ తమ మిద్దె తోటలో సుమారు 50 రకాల మొక్కలు పెంచుతున్నారు. ఇందులో అరటి, సపోటా, పనస, డ్రాగన్‌ఫ్రూట్, బత్తాయి, అవకాడో, రామాఫలం, సీతాఫలం, మామిడి, హనుమ, చెర్రీ, మల్బరీ, కర్బూజా, సింగపూర్ నిమ్మ, వాక్కాయలు, బత్తాయి తదితర మొక్కలున్నాయి. వీటితో పాటు బంతి, చామంతి, గులాబీ, సంపెంగ, లిల్లీ, మల్లె, సన్నజాజి, విరజాజి తదితర పూలమొక్కలు, టమాటా, అరటి, సీమ పెండలం, బీర, బెండ, కాకర, వంకాయ, చిక్కుడుకాయలు, బరబాటి, మునగ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బెంగళూరు మిరప, నూల్‌కోల్, క్యారెట్ తదితర కూరగాయలు సాగు చేస్తున్నారు. అంతేకాదు మన వాతావరణానికి అంతగా సరిపడని యాపిల్, దాల్చినచెక్క, యాలకులు కూడా పండించి ఓహో అనిపించుకుంటున్నారు. ఝాన్సీ సాగు విధానాన్ని పరిశీలించిన ఎంతో మంది అధికారులు ప్రశంసలందించారు. అంతేకాదు 2022-23 సంవత్సరానికి ముప్పవరపు ట్రస్ట్ రైతునేస్తం అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకున్నారు.

పండించిన కూరగాయలతో ఝాన్సీ


ఎంతో తృప్తిగా ఉంది

చిన్నప్పటి నుంచీ మొక్కల పెంపకంపై ఆసక్తి. మిద్దె సాగుపై అవగాహన పెంచుకుని, సాగుకు సమాయత్తమయ్యాను. ఇక్కడ పండిన కూరగాయలు, పండ్లు, పూలు అందరికీ పంచుతుంటాను. వంటింటి వ్యర్థాలతో ఎరువు తయారుచేసుకుని మొక్కలకు వినియోగిస్తా. ఇంగువ, వేప ద్రావణాలు పిచికారీ చేసి తెగుళ్లు సోకకుండా కాపాడుతుంటా. - బంగారు ఝాన్సీ


నారింజ

కర్బూజా


19 నుంచి బాలోత్సవాలు: డీఈవో

ఆరిలోవ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లాలో బాలోత్సవాలను నవంబరు 19 నుంచి 21 వరకు నిర్వహించనున్నట్టు డీఈవో ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. సెయింట్ ఆంటోనీ ప్రైమరీ స్కూలులో విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పాల్గొనే వారి వివరాలను నవంబరు 9 లోగా బాలోత్సం కేంద్రంలో అందించాలన్నారు. పెందుర్తి, ఎన్ఏడీ కొత్త రోడ్డు వరకు ఉన్న స్కూళ్లలో బాలోత్సవాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

20,14,236

... 7వ పేజీ తరువాయి

10,20,523 మంది మహిళలు, 118 మంది ట్రాన్స్‌జండర్లున్నారు. ఈ ఏడాది జనవరి 22న విడుదల చేసిన తుది జాబితాతో (19,42,593) పోల్చితే 71,643 మంది పెరిగినట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని భీమిలి, గాజువాక, పెందుర్తి నియోజకవర్గాల్లో మూడు లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా భీమిలి నియోజకవర్గంలో 3,63,965 మంది ఓటర్లు ఉండగా, గాజువాక నియోజకవర్గంలో 3,34,104 మంది, పెందుర్తి నియోజకవర్గంలో 3,08,421 మంది ఉన్నారు. అతి తక్కువగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 2,13,636 మంది ఉన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో వేధింపులు, బెదిరింపులు

... 7వ పేజీ తరువాయి

గనుల శాఖను సొంతానికి వాడుకున్నారని ఆరోపించారు. క్వారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. డీఎంఎఫ్ (డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్) సెస్‌ను స్థానికంగా ప్రభావితమైన గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తామన్నారు. క్వారీల లీజుల కోసం పర్యావరణ అనుమతులు మంజూరుకు ఒక కమిటీని ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. లీజుల్లో అడ్డంకులు తొలగిస్తామని, వ్యాపారులు ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ క్వారీ యజమానులు నిజాయితీగా వ్యవహరించాలని, గత ప్రభుత్వంలో ఏర్పడిన ఇబ్బందులు కూటమి ప్రభుత్వం తొలగిస్తుందన్నారు. సమావేశంలో పెందుర్తి, విశాఖ దక్షిణ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ నేత దాడి రత్నాకర్ మాట్లాడారు. గనుల శాఖ ఏడీ జగన్నాథరావు స్వాగతం పలకగా, మంత్రికి పలువురు క్వారీ యజమానులు వినతిపత్రాలు అందజేశారు.

పోలీసుల దాష్టీకం

... 7వ పేజీ తరువాయి

వస్తూ...తమ ఇంటికి రాకపోవడమేమిటని అడిగితే త్వరలో ఆ ఇళ్లలో కూడా పని మానేస్తానని గంగ చెప్పింది. ఇదిలావుండగా తమ ఇంట్లో నల్లపూసలు కనిపించకపోవడంతో గంగపై అనుమానం వ్యక్తంచేస్తూ వైద్యురాలు ప్రియాంక ఎంవీపీ క్రైమ్ పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. గంగపై అనుమానం ఉందని చెప్పడంతో పోలీసులు ఆమెను స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారణ పేరుతో కొట్టారు. ఆ సమయంలో వైద్యురాలిని స్టేషన్‌కు రావాలని పోలీసులు చెప్పగా ఆమె తన తండ్రితో కలిసి స్టేషన్‌కు వెళ్లారు. ఆ సమయంలో గంగను ఎంత కొట్టినా నేరం అంగీకరించడం లేదని చెప్పడంతో సాంకేతిక ఆధారాలను బట్టి దర్యాప్తు చేయాలని వైద్యురాలు చెప్పారు. అప్పటికే గంగకు కాలు విరిగిపోవడంతో రెండు రోజుల కిందట ఆరిలోవలోని ఒక ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. గంగను డిశ్చార్జి చేసిన తర్వాత కుటుంబసభ్యులకు తన గోడు వెల్లబుచ్చుకోవడంతో తోటి పనిమనుషులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఆక్సిజన్ టవర్స్ ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఏదైనా అన్యాయం జరిగితే ఫిర్యాదు ఇవ్వాలని చెప్పడంతో బాధితురాలు సీపీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన సీపీ శంఖబ్రతబాగ్చి అసలు ఏం జరిగిందనే దానిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని క్రైమ్ డీసీపీ లతామాధురిని ఆదేశించారు. ఇదిలావుండగా ఈ ఘటనపై నల్లపూసలు పోగొట్టుకున్న డాక్టర్ ప్రియాంక సీపీ శంఖబ్రతబాగ్చిని కలిసి తమ వాదన వినిపించారు. తమ ఇంట్లో నల్లపూసలు దండపోయిందని ఫిర్యాదు ఇస్తే, అనుమానితురాలిగా చెప్పిన గంగను స్టేషన్‌కు తీసుకువెళ్లి కొట్టారని, దానిని తాను ఎస్ఐ ఎదుటే ఖండించానని వివరించారు. తమ బంగారాన్ని రికవరీ చేయడానికే గంగను కొట్టామని, ఆమె కాలు విరిగిపోయినందున పరిహారంగా ఆమెకు రూ.లక్ష ఇవ్వాలని ఎస్ఐ అడిగారని, తాము పరిహారం ఎందుకు ఇవ్వాలని, ఫిర్యాదు మాత్రమే ఇచ్చామని, వారిని కొట్టాల్సిందిగా తాము చెప్పలేదని చెప్పి స్టేషన్ నుంచి వెళ్లిపోయానని సీపీకి వివరించారు. అలాగే పోయిన బంగారం తమకు దొరికేసిందని అవాస్తవాన్ని ప్రచారం చేస్తున్నారని, ఇంతవరకూ తమకు నల్లపూసలు తాడు దొరకలేదు కాబట్టి, తగు విచారణ జరిపి న్యాయం చేయాలని సీపీని కోరినట్టు డాక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఉద్యోగమంటే దేశానికి సేవ చేయడమే

» కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

» 110 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

సిరిపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం అంటే దేశానికి సేవ చేయడమేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో మంగళవారం విశాఖ డివిజన్ తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ రోజ్‌గార్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సుమారు పది లక్షల మంది నిరుద్యోగ యువతను మిషన్‌మోడ్‌లో ప్రభుత్వ రంగాల్లోకి చేర్చుకోవడమే కేంద్రం ధ్యేయమన్నారు. దేశవ్యాప్తంగా మంగళవారం ఒక్కరోజే 51 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందాయని, విశాఖ పరిధిలో 110 మందికి ఈ పత్రాలను అందించడం ఆనందంగా ఉందన్నారు. మోదీ కృషితో ఆర్థిక ప్రగతిలో భారత్ ఐదో స్థానానికి చేరిందన్నారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ఉద్యోగులు సక్రమంగా పనిచేస్తే ఫిర్యాదులు తగ్గిపోతాయన్నారు. నగర మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ ప్రధాని మోదీ నిరుద్యోగులకు ఉపాధి ధ్యేయంగా రోజ్‌గార్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంజీ పెన్నం ఉపేంద్ర, సీనియర్ సూపరింటెండెంట్ గజేంద్రకుమార్, ప్రజాప్రతినిధులు, పోస్టాఫీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ ప్రసంగాన్ని తిలకించారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

హామీలు అమలు చేసేవరకు కాంగ్రెస్‌ను వెంటాడతాం

విశాఖపట్నం: తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలుచేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని మంత్రి బండి సంజయ్ అన్నారు. ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఇంటికి వెళ్లి పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ, తెలంగాణాలో బావ, బావమరుదులు పోటీ పడుతూ రేవంత్‌రెడ్డికి సహకరిస్తున్నారని ఆరోపించారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్ ఘటనను నీరుగార్చిందన్నారు. బూతులు తిట్టేటోడు నోటీసులు ఇస్తే విలువ ఏముంది?...అని ప్రశ్నించారు. నోటీసులకు బదులు ఇచ్చానని, తాను కూడా నోటీసులు ఇస్తానన్నారు. తెలంగాణాలో బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తామన్నారు. అనంతరం బీజేపీ కార్యాలయానికి వెళ్లి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు.

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

» మంత్రి కొల్లు రవీంద్ర

సింహాచలం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పరిపాలన సాగుతోందని ఎక్సైజ్, గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామిని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, పీవీజీఆర్ నాయుడు, ఎమ్మెల్సీ రామారావుతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. వారికి ఏఈఓ ఎన్.ఆనందకుమార్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కప్పస్తంభ ఆలింగనం చేసుకున్న వారి గోత్రనామాలతో అర్చకులు అంతరాలయంలో పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు శాలువతో సత్కరించి స్వామి వారి ఫొటో, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో అమలుచేస్తున్నామన్నారు. సూపర్‌సిక్స్‌లో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను దీపావళి కానుకగా ఇస్తామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, యువనేత నారా లోకేశ్‌తో కలిసి సీఎం ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తున్నారన్నారు.


కప్పస్తంభం వద్ద మంత్రి కొల్లు రవీంద్ర

మళ్లీ సాయిరెడ్డేనా?

... 7వ పేజీ తరువాయి

అప్పట్లో పార్టీలో ప్రచారం జరిగింది.

ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా సమర్థులైన స్థానిక నేతలు లేరా?

ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా సుబ్బారెడ్డిని తొలగించిన పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆ బాధ్యతలను తిరిగి గతంలో సమన్వయకర్తగా పనిచేస్తూ అనేక ఆరోపణలను మూటగట్టుకున్న విజయసాయిరెడ్డికి అప్పగించడాన్ని పార్టీలో కొందరు నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా పనిచేయడానికి స్థానిక నేతల్లో ఒక్కరు కూడా సమర్థులు కనిపించలేదా? అని ప్రశ్నిస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో పార్టీ ఘోరపరాజయం తర్వాత ఉత్తరాంధ్ర సమన్వయకర్తను మార్చడం ఖాయమని అందరూ భావించారు. గతానికి భిన్నంగా ఈసారి ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ నేతల్లో ఒకరికి సమన్వయకర్త బాధ్యతలు అప్పగిస్తారనుకున్నారు. పార్టీలో సీనియర్ నేతగా గుర్తింపుపొందిన బొత్స సత్యనారాయణ లేదంటే ధర్మాన ప్రసాదరావులలో ఒకరికి అవకాశం దక్కుతుందని ప్రచారం జరిగింది. బొత్సను స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం, మండలిలో విపక్ష నేత హోదా కల్పించడంతో ఆయనకే బాధ్యతలు అప్పగించడం ఖాయమని అనుకున్నారు. మరొకరికి అవకాశం ఇవ్వాలనుకుంటే ధర్మానను ఎంపిక చేస్తారని అంచనా వేశారు. కానీ విజయసాయిరెడ్డిని నియమించడంతో అవాక్కయ్యారు. పార్టీలో తమను తొక్కిపెట్టడంతోపాటు అనేక రకాలుగా వేధింపులకు గురిచేసిన వ్యక్తి ఆధ్వర్యంలో పనిచేయాల్సి రావడం వారికి మింగుడుపడడం లేదు. కాగా విజయసాయిరెడ్డిని నియమించడంపై మరో వర్గం నేతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. సుబ్బారెడ్డి సమన్వయకర్తగా ఉన్న సమయంలో నిస్తేజం ఆవహించిందని, ఆ ప్రభావం ఎన్నికల్లో కనిపించిందంటున్నారు.

ఏయూలో టీసీఎస్ ప్లేస్‌మెంట్ సెంటర్

... 7వ పేజీ తరువాయి

మంచి అవకాశాలు దక్కనున్నాయి. సెంటర్ ఏర్పాటుచేసిన తరువాత తొలి బ్యాచ్‌ను తీసు కునేందుకు టీసీఎస్ అధికారులు క్యాంపస్ సెలక్షన్స్ ప్రారంభించారు. ఇందులో భాగంగా నిర్వహించిన రాత పరీక్షలో 400 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. మొత్తం 400 మందిలో 75 మంది నింజాకు, మిగిలిన వారంతా డిజిటల్, ప్రైమ్ కేటగిరీలకు ఎంపికయ్యారు. టీసీఎస్ నింజాకు ఎంపికైన వారికి రూ.3.6 లక్షల నుంచి నాలుగు లక్షలు, డిజిటల్ అయితే రూ.ఆరు లక్షలు, ప్రైమ్‌లో రూ.9 లక్షలు వార్షిక వేతనంగా చెల్లిస్తోంది. అడ్మిషన్లు, కాలేజీ ర్యాంకు, ల్యాబ్ సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు, ఫ్యాకల్టీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని టీసీఎస్ ప్లేస్‌మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తుందని అధికారులు చెబుతున్నారు. సెంటర్ ఏర్పాటైన తరువాత ఏటా రెండు, మూడు సార్లు టీసీఎస్ సంస్థకు చెందిన ప్రతినిధుల ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. తాజాగా ఇంటర్వ్యూకు ఎంపికైన విద్యార్థుల్లో అన్ని బ్రాంచ్‌లకు చెందినవారు ఉన్నారని ఏయూ నార్త్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ చల్లా నరసింహ తెలిపారు.

కన్నుల పండువగా పద్మనాభుని పవిత్రోత్సవాలు

పద్మనాభం, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): స్థానిక అనంత పద్మనాభుని పవిత్రోత్సవాలు మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకం, అర్చనలు చేశారు. ఆలయ ప్రాకారం చుట్టూ ప్రదక్షిణ చేయించి, మూలవిరాట్టులతో పాటు ఉత్సవ విగ్రహాలకు పవిత్రాలను సమర్పించారు. సాయంత్రం నిత్యహోమం, దాతాది సామాన్య హోమం, హౌత్న ప్రశంసనం చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.